తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

WWW.VAARTHA.COM ఖమ్మం

epaper.vaartha.com : fb.com/vaartha

24-7-2024 బుధవారం సంపుటి: 30
సంచిక: 175 పేజీలు: 8+16 వెల: 6.50


## ఇది మధ్య తరగతికి భరోసా బడ్జెట్: ప్రధాని



"మధ్యతరగతి ప్రజలకు భరోసా ఇచ్చే బడ్జెట్. దళితులు, అణగారిన వర్గాలకు శక్తినిచ్చే బడ్జెట్. మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశాం. చిరు వ్యాపారులు, ఎంఎస్ఎంఈల అభివృద్ధికి కొత్త బాటలు వేశాం."

## ఇది కుర్సీ బచావో బడ్జెట్: రాహుల్



"నిర్మలా సీతారామన్ బడ్జెట్ కేవలం అధికార పీఠాన్ని కాపాడుకునేందుకు ప్రవేశపెట్టిన బడ్జెట్. బిజెపి తన మిత్ర పక్షాలను బుజ్జగించేందుకు బూటకపు హామీలు గుప్పించి, ఇతర రాష్ట్రాలకు మొండిచేయి చూపించింది."

# వికాసం.. సంక్షేమం

## ఉద్యోగ కల్పన, స్వయం ఉపాధికి పెద్దపీట వేసిన నిర్మలమ్మ కొత్త పద్దు




వికసిత భారత్ లక్ష్య సాధన కోసం 9 ప్రాధామ్యాలతో ఈ బడ్జెట్ సమర్పిస్తున్నా.. - నిర్మలా సీతారామన్

### 24-25 బడ్జెట్ మొత్తం రూ. 48.21 లక్షల కోట్లు

### రుణాలు మినహా మొత్తం రాబడి: రూ. 32.07 లక్షల కోట్లు

### ద్రవ్యలోటు: 4.9 శాతం. అప్పులు, పన్నేతర ఆదాయం: 16 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ,జులై 23:** మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధానిమోడీ ఆధ్వర్యంలోనిమోడీ సర్కారు వికసిత్‌భారత్ లక్ష్యంగానే కొత్త సంవత్సర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. మొత్తం 48.21 లక్షల కోట్ల రూపాయల అంచనాలతో రూపొందించిన బడ్జెట్‌లో మొత్తం ఆదాయ వనరులనుంచి రాబడులు32.07 లక్షలకోట్లుగా చూపించారు.అందులో పన్నుల రూపంలోనే 28.83 లక్షలకోట్లు వస్తుందని అంచనావేసిన కేంద్రం ఈఏడాది ద్రవ్యలోటు 4.9శాతంగా ఉంటుందని బడ్జెట్‌లోచూపించారు. ఇక అప్పులు పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షలకోట్లుగాఅంచనావేసారు. బడ్జెట్ అంచనాల్లో రెవెన్యూరాబడులు పన్నులరూపంలో నికరంగా కేంద్రానికి వచ్చేవి 25,83,499 కోట్లుకాగా పన్నేతర ఆదాయం 5,45,701 కోట్లుగా నికర రాబడులు తేల్చారు. ఇక మూలధన రాబడులు రూపంలో 16,91,312 కోట్లు రాగలవని అంచనా ఉంది. ఇక రుణాల >>2

**ధరలు తగ్గేవి**


కేన్సర్ మందులు


ఎక్స్‌రే యంత్రాలు


మొబైల్ ఫోన్లు


చేపలు

**ధరలు పెరిగేవి**


ప్లాటినం


రాగితుక్కు


సిగరెట్లు


వంటగది చిమ్నీలు

## తెలంగాణపై ఇంత కక్షా?



### ఇది వికసిత్ భారత్ బడ్జెట్ కాదు

### విభజన చట్టం మాక్కూడా వర్తిస్తుంది: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై23:** కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రస్తావన లేకపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ఏర్పాటును అవమానించిన ప్రధాని నరేంద్రమోడీ మొదటి నుంచి రాష్ట్రంపై వివక్ష చూపడంతో పాటు ఇప్పుడు ఏకంగా కక్ష కట్టారని మండి పడ్డారు. రాష్ట్ర మంత్రులతో కలిసి ఇప్పటికే 18సార్లు ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి,హోంశాఖమంత్రి,ఇతర కేంద్ర మంత్రులను,ప్రభుత్వ ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేసినా,రాష్ట్రానికి అన్యాయమే చేశారని విమర్శించారు. మంగళవారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు నిర్ణయం వల్లే మోదీ ప్రధాని అయ్యారని, 35శాతం ఓట్లు,8 ఎంపీ సీట్లు వచ్చిన ప్రజల పట్ల కృతజ్ఞత చూపించలేదని దుయ్యబట్టారు. రాష్ట్ర హక్కులపై బుధవారం అసెంబ్లీలో చర్చించి తీర్మానం చేస్తామని ముఖ్యమంత్రి >>2

## రైల్వేలకు రూ.2.62 లక్షలకోట్లు



**న్యూఢిల్లీ,జులై 23:** ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైల్వేశాఖకు రూ.2.62 లక్షలకోట్లు కేటాయించినట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈమొత్తంలో రైల్వేల్లో భద్రతా వ్యవస్థల మెరుగు, కవచ్ ఇన్‌స్టలేషన్‌కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. బడ్జెట్‌లో రైల్వేకు >>2

## కస్టమ్స్ తగ్గింపుతో దిగివచ్చిన బంగారం



**న్యూఢిల్లీ,జులై 23:** దేశీయంగా తయారీరంగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో బడ్జెట్‌లో కస్టమ్స్ సుంకాలను భారీగా కేంద్రం తగ్గించింది. కొన్నేళ్లుగా వజ్రాలు, ఆభరణాల వ్యాపారులు చేస్తున్న డిమాండ్ ఇపుడు నెరవేరింది. బంగారంపై ఉన్న బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని ఈసారి బడ్జెట్‌లో తగ్గించారు. >>2

మరిన్ని బడ్జెట్ వార్తలు 2, 5, 7 పేజీల్లో





E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP.

AUTHORISED DEALERS: HYDERABAD: ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456, (UPPAL) CALL: 9281105815. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (NARSINGI) CALL: 9848898488, (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199. TELANGANA STATE: SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMABAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Offer valid for select models/ variants and in select states only. Accessories and features shown may not be part of standard fitment and may vary from variant to variant. Images used are for illustration purpose only. Appearance of black shade on glass is due to lighting effect. Maruti Suzuki reserves the right to withdraw the offers at any point in time without any advance notice.



మంగళవారం బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు తనను కలుసుకున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్‌కు మిఠాయి తినిపిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# వికాసం.. సంక్షేమం

>> రికవరీపరంగా 28 వేల కోట్లు వస్తాయి. ఇతరత్రా రాబడుల రూపంలో 50 వేల కోట్లవరకూ సమకూరే అవకాశం ఉంది. ఇకరుణాలు, ఇతరత్రా అప్పుల రూపంలో వచ్చే రాబడులు 16,13,312 కోట్లవరకూ ఉంటుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారు. అయితే వాస్తవానికి కేటాయింపులు రెవెన్యూ రాబడులపరంగా 27,28,412 కోట్లు అనికేటాయింపులుచేసినా పెరిగాయి. పన్ను రాబడులు కూడా 23,26,524కోట్లనుంచి 25,83,499కి పెరిగాయి. పన్నేతర ఆదాయం పరంగా 4,01,888 కోట్లపరంగా ఉంటే 5,45,701 కోట్లుగా అంచనాపడ్డాయి. అంచనాలు, వాస్తవ కేటాయింపులు కూడా ఇంచుమించుగా దగ్గరగానే ఉండటంతో బడ్జెట్‌రూపకల్పన మొత్తం భవిష్యత్తు అంచనాలకు దగ్గరగా ఉండేటట్లు చూసారు. రాబడులు మొత్తం 48,40,512 కోట్లుగా మొత్తం వ్యయం కూడా 48,20,512 కోట్లుగా ఉంది. ఇక బడ్జెట్‌లో వడ్డీచెల్లింపులకుగాను గణనీయంగా కేటాయింపులు ఉన్నాయి. 11,62,940 కోట్లు కేటాయింపులు జరిగాయి. మూలధన సృష్టికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో 3,90,778 కోట్లవరకూ ఉంటుందని అంచనావేసారు. ఇక మూలధన ఖాతా కింద మొత్తం 11,11,111 కోట్లుగా వేసారు. ఈ మొత్తం మౌలిక వనరుల వ్యయంగాచూపించారు. ఇక మూలధన వ్యయం కింద 15,01,889 కోట్లుగా ఉంది. రెవెన్యూ లోటు 5,80,201 కోట్లుకాగా జిడిపిలో 1.8శాతంగా ఉంది. ఇక ఆర్థికలోటు మొత్తంగాచూస్తే గత ఏడాది కంటే గణనీయంగా తగ్గింది. గత ఏడాది బడ్జెట్‌లో ఆర్థికలోటు 5.8శాతంగా ఉంటుందని అంచనావేస్తే ఈసారి 4.9శాతానికి తీసుకురాగలమన్న ధీమా పాలకుల్లో కనిపించింది ఇక ప్రాథమిక లోటుపరంగాచూస్తే గత ఏడాది 6,79,346 కోట్లు కాగా ఈఏడాది 4,50,372 కోట్లు మాత్రమేనని తేల్చారు. ఇకస్థూల దేశీయోత్పత్తిపరంగాచూస్తే ఈ ఏడాది జిడిపి 3,26,36,912 కోట్లుగా అంచనావేసారు. ఈమొత్తం గత ఏడాది 2,95,35,667 కోట్లకంటే 10.5శాతం ఎక్కువగా ఉంది. కేటాయింపులపరంగా కూడా రక్షణరంగానికి అత్యధిక కేటాయింపులు జరిపారు. 4.565 లక్షలకోట్లుకాగా తర్వాత గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ 2,65,808 కోట్లు కేటాయింపులు జరిగాయి. రైతే రాజు అని చెపుతున్న మోడీ సర్కారు వ్యవసాయం అనుబంధ రంగాలకు 1.52 లక్షలకోట్లు, హోం ఇతరత్రా వ్యవహారాలకు 1.51 లక్షలకోట్లు, విద్యకు 1.26 లక్షలకోట్లు, ఐటి టెలికాం రంగాలకు 1.16లక్షలకోట్లు, కేటాయింపులు జరిపారు. తరచూ దేశాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారులనుంచి అధిగమించేందుకు ఆరోగ్యరంగం పరిపుష్టికి మొత్తం 89,287 కోట్లు కేటాయించగా ఇంధనరంగానికి 68,769 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఇకసంక్షేమంపరంగా పింఛన్లు ఇతరత్రా వాటికి సాంఘిక సంక్షేమ రంగానికి 56,501 కోట్లు, వాణిజ్యం పరిశ్రమల రంగానికి 47,779 కోట్లు కేటాయింపులు జరిపారు.

## వారం - వర్జ్యం

తేది : 24-07-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
తదియ ఉ.7.31, చవితి తె.4.40
శతభిషం సా.6.13,
వర్జ్యం : రా.12.06-1.34
దు.ఉ. 11.56-12.48
శుభసమయం : ఉ.6.45-7.15,
సా.6.00-7.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి. కొత్త మిత్రులు పరిచయమై సహాయసహకారాలు అందుకుంటారు.

**వృషభం :** పనులలో ఒత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**మిథునం:** చాకచక్యంతో పనులు సకాలంలో పూర్తి చేస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు సఫలీకృతమవుతాయి.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించు కొంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**సింహం:** పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయాలు పెరుగుతాయి. నూతన విద్యా ఉద్యోగవకాశాలు పొందుతారు.

**కన్య :** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**తుల :** వ్యక్తిగత సమస్యలు ఎదురై చికాకుపెట్టిన అధిగమిస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**ధనుస్సు:** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వివాహ, ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. నూతన ప్రయత్నాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** బంధువులతో ఎదురైన వివాదాలు పరిష్కరించుకొంటారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మీనం :** మానసిక ప్రశాంతత పొందుతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్

# రైల్వేలకు రూ.2.62 లక్షలకోట్లు

>> సంబంధించిన కేటాయింపులపై విలేకరులతోమాట్లాడారు. బడ్జెట్‌లోరైల్వేకు ఎప్పుడూ లేని విధంగా 2.62 లక్షలకోట్లు కేటాయించామని అన్నారు. ఇందుఏలో రూ.1.08 లక్షలకోట్లు రైల్వేల భద్రతకోసం వినియోగించనున్నట్లు తెలిపారు. పాత ట్రాక్‌ల స్థానే కొత్తవి ఏర్పాటుచేయడం, సిగ్నలింగ్ వ్యవస్థ మెరుగు, ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం, కవచ్ వ్యవస్థ ఇన్‌స్టలేషన్ ఇందులో ఉన్నాయన్నారు. అన్నింటికల్లా కవచ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఇటీవలే కవచ్ 4.0కు ఆమోదం లభించిందని సత్వరమే ఏర్పాటుచేస్తామన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న మోడీ సర్కారుకు యుపిఎ హయాంలోరైల్వేకుకేటాయింపులను ఈసందర్భంగా మంత్రి ప్రస్తావించారు. 2014లోరైల్వేలకు కేవలం 35 వేల కోట్లుమాత్రమే కేటాయించారని, ఇపుడు ఆమొత్తం 2.62 లక్షలకోట్లకు పెరిగిందన్నారు. 2014కుముందు గడచిన 60 ఏళ్లలో 20 వేలకిలోమీటర్ల రైల్వేమార్గం విద్యుదీకరించగా గడచిని పదేళ్లలోనే 40 వేల కిలోమీటర్లను పూర్తిచేసినట్లు చెప్పారు. 2014లో సగటున రోజుకు నాలుగు కిలోమీటర్లమేర ట్రాక్‌ల నిర్మాణం జరిగితే ఇపుడు సగటున రోజుకు 14.5 కిలోమీటర్లట్రాకులు నిర్మితమవుతున్నాయన్నారు. మధ్యతరగతిని దృష్టిలో పెట్టుకుని ఒక్కో రైలులో మూడింట రెండొంతులు సాధారణ కోచ్‌లు ఒక వంతు ఎసీ కోచ్‌లు ఉండేలాచూస్తున్నట్లు వైష్ణవ్ చెప్పారు. జనరల్‌కోచ్‌లకు ఉనన డిమాండ్ దృష్ట్యా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 2500 అదనపు జనరల్ కోచ్‌లను అందుబాటులోకితీసుకురానున్నామని మరో పదివేల సాధారణ కోచ్‌ల తయారీ చేపట్టనున్నామని చెప్పారు. ఈ రెండింటికీ బడ్జెట్‌లోకేటాయింపులు జరిపినట్లు తెలిపారు. యుపిఎ హయాంలో రైల్వే పరిధిలో 4.11 లక్షలకోట్ల ఉద్యోగాల కల్పన జరిగిందని ప్రధానిమ ఓడీ హయాంలో గడచిన పదేళ్లలోనే 20శాతం అధికంగా ఉద్యోగ కల్పన జరిగిందని రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్‌చెప్పారు.

# కస్టమ్స్ తగ్గింపుతో దిగివచ్చిన బంగారం

>> బంగారం, వెండి వస్తువులు కడ్డీలపై కస్టమ్స్ సుంకాన్ని ఆరుశాతానికి కుదించారు. దీనికి ఐదు శాతం వ్యవసాయ ఇన్‌ఫ్రా అండ్‌డెవలప్‌మెంట్‌సెస్ అదనంగా ఉంటుంది. దీనిపై పసిడిపై చెల్లించే మొత్తం పన్ను 11శాతం అవుతుంది. గతంలో కస్టమ్స్ సుంకం పదిశాతంగా ఉండేది. అగ్రిసెస్‌తో కలిపి 15 శాతం సుంకం చెల్లించాల్సి వచ్చేది. తాజా సవరణతో బంగారంపై చెల్లించేపన్ను 11శాతానికి తగ్గింది. అగ్రిసెస్‌లో ఎలాంటి మార్పురాలేదు. ఇక ప్లాటినమ్, పల్లాడియం, ఓస్మియుమ్, రుథేనియం,ఇరిడియం వంటి విలువైన ఖనిజాలపై 15.4శాతంనుంచి 6.4శాతానికి తగ్గించారు. ఈ నిర్ణయంతోభారత్‌నుంచి పసిడి ఆభరణాల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి. పసిడిపై బడ్జెట్ ఎఫెక్స్‌కూడా వెంటనే చూపించింది. మంగళవారంమ ధ్యాహ్నానికి ఎంసిఎక్స్‌లో పదిగ్రాముల బంగారంధర ఒకదశలో నాలుగువేలు తగ్గి 68,500కిచేరింది వెండి కూడా కిలో 2500 తగ్గి 84,275 రూపాయలవద్దట్రేడ్ అయింది. బడ్జెట్‌లో కస్టమ్స్ సుంకం తగ్గింపుతోబులియన్ మారెనకట్‌లోనూ బంగారం వెండిధరలు తగ్గుముఖంపట్టాయి. బడ్జెట్‌కు ముందు పదిగ్రాముల బంగారం 75,550 రూపాయలుగా ఉంటే బడ్జెట్ తర్వాత 71,060కి పడిపోయింది. అంటే నాలుగు వేల రూపాయలు పైగా క్షీణించింది. అటు వెండిసైతం కిలోకు రూ.91,500కి చేరింది. బడ్జెట్ తర్వాత 87500కిచేరింది.

# రూ.500లకే గ్యాస్ సిలిండర్

## రూ.1800 కోట్ల సివిల్‌సప్లయ్ బకాయిలు కేంద్రం నుంచి రాబట్టే యత్నం

### ఆరోగ్యశ్రీ, రేషన్‌కార్డులు వేరువేరుగా జారీ: ఉత్తమ్

**హైదరాబాద్, జులై 23,ప్రభాతవార్త:** గ్యాస్ సిలెండర్ వినియోగదారులు ఇక పూర్తిగా డబ్బులు చెల్లించకుండా రూ.500 చెల్లిస్తే సిలెండర్ ఇచ్చేలా పెట్రోలియం కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకొటుందని ఇప్పటికే పెట్రోలియం కంపెనీలకు ముందుగా తెలంగాణ ప్రభుత్వం డబ్బులుచెల్లించిందని సివిల్‌సప్లయ్‌శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం గ్యాస్ సిలెండర్ కోసం వినియోగదారుడు 855 రూపాయలు చెల్లిస్తే కేంద్రం ఇచ్చే 40రూపాయల సబ్సిడి రాష్ట్రం ఇచ్చే సబ్సిడీ కలిపి బ్యాంకు ఖాతాలో పడుతున్నాయి. ఇక ముందు కేవలం ఐదు వందలు చెల్లిస్తే సిలెండర్ పొందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సివిల్‌సప్లయ్‌శాఖకు గత పదేళ్ళుగా కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలను గత కెసిఆర్ ప్రభుత్వం శ్రద్ధతీసుకోలేదని, రూ.1800కోట్ల రరూపాయలు కేంద్ర పౌరసరఫరాశాఖ నుంచి వచ్చేవాటిని మేం వాటిని రాష్ట్రానికి తెచ్చుకోవడానికి అవసరమైన డ్యామెంటేషన్ సిద్ధం చేశామని నీటిపారుదల,సివిల్‌సప్లయ్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.రేషన్ కార్డుల జారీ కోసం శాసనసభ సమావేశాల్లోనే కేబినెట్ సబ్‌కమిటీ వేస్తామని తెలిపారు. ఆరోగ్యశ్రీకార్డు, రేషన్‌కార్డులు వేరువేరుగా జారీచేస్తామని ఆయన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 90లక్ష రేషన్‌కార్డులు ఉన్నాయని ఆయన తెలిపారు.

కేంద్రం నుంచి నిధులు తెచ్చుకోవడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని 99శాతం ఇళ్ళకు తాగునీటి కుళాయి కనెక్షన్ ఇచ్చి రక్షిత మంచినీటిని సరఫరాచేస్తున్నామని తెలిపారని దీనితో జలజీవన్‌మిషన్ నుంచి నిధులు రాలేదని వివరించారు. కెసిఆర్ హాయంలో విచిత్రమైన పరిస్థితి ఉండేది కేంద్రం నుంచి వచ్చే నిధులు తీసుకోలేదని అన్నారు. మేడిగడ్డ వద్ద మరమ్మతులు ఎన్‌డిఎస్‌ఏ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు సూచించామని తెలిపారు.మేడిగడ్డ కెసిఆర్ హాయంలోనే కూలిపోయిందని దానిపై విమర్శలు చేయడం బిఆర్ఎస్‌కు తగదని అన్నారు. దేశంలో కార్పొరేట్‌కంపెనీలకు 14లక్షలకోట్లు రుణాలు మాఫీ చేశారనిరైతులకు మాత్రం రుణమాఫి చేయలేదని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిప్యూటీ ముఖ్యమంత్రి 31కోట్ల రుణాలు మాఫీ చేయడం నిజంగా గొప్పఅంశమని అన్నారు. వారు ఏకకాలంలో 31వేల కోట్లు రుణమాఫీ రైతులకు చేస్తున్నారని అన్నారు, రైతుభరోసా ఇస్తామని అన్నారు.

# తెలంగాణపై ఇంత కక్షా?

>> రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 8 మంది కాంగ్రెస్ ఎంపీలు కేంద్రానికి నిరసన తెలుపుతారని స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి బుధవారం శాసనసభలో పూర్తి స్థాయి చర్చలు పెడతామన్నారు. ఎవరు ఎటువైపు ఉన్నారు. విలీనాల ప్రక్రియలో ఎవరు పాల్గొంటున్నారు. చీకటి ఒప్పందాలకు ఎవరు ప్రయత్నిస్తున్నారు?ఇవన్నీ కూడా శాసనసభలో చర్చల సందర్భంగా తెలుస్తుందన్నారు. ప్రశ్నోత్తరాల సమయం తర్వాత స్పీకర్ అనుమతితో ఈ చర్చపై ముందుకు వెళ్తామన్నారు. కేంద్ర బడ్జెట్ కేటాయింపుల తీరుపై నిరసనన తెలుపుతూ తీర్మానం ప్రవేశపెడతామన్నారు. కేంద్రాన్ని నిలదీసేందుకు ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్ సైతం కలిసి రావాలని సిఎం రేవంత్‌రెడ్డి కోరారు. కేవలం కుర్చీని కాపాడుకునే విధంగా బడ్జెట్ ఉందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. సబ్‌కా సాత్,సబ్‌కా వికాస్ అనేది బోగస్ నినాదంగా మార్చారని ధ్వజమెత్తారు. ఇది వికసిత్ భారత్ బడ్జెట్ కాదని,కుర్చీ బచావో బడ్జెట్ అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్‌లో బిహార్,ఏపీకి తప్ప ఇతర రాష్ట్రాల అభివృద్ధికి నిధులివ్వలేదని సిఎం విమర్శించారు. కేవలం క్విట్‌ప్రోకో అన్నట్లుగా కేంద్ర బడ్జెట్ ఉందని, మీరు మద్దతు ఇవ్వండి,. మేముదేశానికి దోచి మీ రెండు రాష్ట్రాలకే ఇస్తాం అన్నట్టుగా ఉందన్నారు. విభజన చట్టం కేవలం ఏపీకే తెలంగాణ కూడా వర్తిస్తుందని వెల్లడించారు. బిజెపికి ఓట్లు,సీట్లు మాత్రమే కావాలి తప్ప,రాష్ట్రానికి చేసేదేం లేదని మండిపడ్డారు. వికసిత భారత్‌లో తెలంగాణ భాగం కాదని ప్రధాని మోడీ అనుకుంటున్నారని సిఎం రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. ప్రధానిని మేం పెద్దన్నగా భావిస్తే, ఆయన మాత్రం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ అనే పదాన్ని కూడా ప్రస్తావన చేయలేదని, తెలంగాణ పదాన్ని పూర్తిగా నిషేధించారని తప్పుపట్టారు. 8 ఎంపీ సీట్లు ఇచ్చిన బిజెపి... తెలంగాణకు ఏమీ ఇవ్వలేదు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ సమాజానికి సమాధానం ఇవ్వాలి, మోడీ కేబినెట్ నుంచి తప్పుకోవాలి.మౌనంగా ఉండటం సరికాదన్నారు.తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణ, మూసీ అభివృద్ధికి నిధులివ్వాలని కోరితే పట్టించుకోలేదని విమర్శించారు. విద్యా,వైద్యం,నీటిపారుదల రంగాలకు ఎలాంటి సహకారం అందించలేదని దుయ్యబట్టారు. ఐటిఐఆర్ కారిడార్‌ను చేపట్టాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని మండిపడ్డారు.ఐఐఎం దేశం అంతటా ప్రతి రాష్ట్రంలో ఉందని, తెలంగాణకు ఎందుకు ఇవ్వరనాననరు. తెలంగాణకు ఐఐఎం ఇవ్వలేమని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కేకంగా తనకు లేఖ రాశారని, అలాంటప్పుడు కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారని మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందన్న సిఎం రేవంత్... ఇలాగే కొనసాగితే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్ర హక్కులను మోడీ వద్ద తాకట్టు పెట్టారంటూ ఘాటుగా స్పందించారు. కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర హక్కుల కోసం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలు నిరసన తెలుపుతారని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## ఆ రాష్ట్రంలో ఇళ్లు లేని

# 13 వేల మంది గిరిజనులు

### కేంద్రానికి నివేదిక సమర్పించిన కలెక్టర్లు

**హైదరాబాద్, జూలై 23, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇండ్లు లేని గిరిజనులు 13,151 మంది ఉన్నారు. ప్రధానంగా రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల్లో ఉన్న గిరిజనులకు ఇండ్లు లేవని ఆయా జిల్లాల కలెక్టర్లు కేంద్రనికి నివేదిక పంపించారు. తద్వారా ఒక్కో ఇంటి నిర్మాణానికి 2.39 లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించే అవకాశం ఉన్నట్లు గిరిజన సంక్షేమ శాఖ అధికారులు చెబుతున్నారు. దీనిపై గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఇటీవల కేంద్రం దృష్టికి కూడా తీసుకెళ్లారు. పిఎం జన్ మన్ పథకం కింద రాష్ట్రంలోని 13 వేల మంది గిరిజనులకు నిధులు వస్తే రాష్ట్ర ప్రభుత్వంపై కొంత వరకూ ఆర్థిక భారం తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# భద్రాచలం ఏజెన్సీలో గోదావరి తగ్గుముఖం

**భద్రాచలం, ప్రభాతవార్త :** గత రెండు రోజులుగా ఉరుకులు,పరుగులు పెట్టించిన గోదావరి మంగళవారం ఎట్టకేలకు శాంతించింది. భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి ప్రవహించిన విషయం



విధితమే. మంగళవారం ఉదయం 8 గంటలకు 51.60 అడుగుల వరకు చేరిన గోదావరి అనంతరం 11 గంటల వరకు నిలకడగా ఉండి తగ్గుముఖం పట్టింది. రాత్రి 7 గంటలకు 50.5 అడుగులకు చేరుకుంది. మూడవ ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి ప్రవహిస్తుందని భావించినప్పటికి తగ్గుముఖం పట్టడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రెండవ ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి ప్రవహించడంతో మంగళవారం భద్రాచలం - నెల్లిపాక మధ్య ప్రధాన రహదారి నీటమునగడంతో ఆంధ్ర, తెలంగాణ రాకపోకలు స్థంభించాయి. అదేవిధంగా దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామం ప్రధాన రహదారిపై వరద నీరు చేరుకోవడంతో భద్రాచలం - దుమ్ముగూడెం, చర్ల, తదితర మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సారపాక - నాగినేనిప్రోలు మధ్య ప్రధాన రహదారిపైకి వరదనీరు చేరుకోవడంతో భద్రాచలం - బూర్గంపహాడ్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులోకి కూడా భారీగా వరద నీరు చేరుకోవడంతో మంగళవారం కూడా ప్రాజెక్టులోని 25 గేట్లను పైకెత్తి 22,250 క్యూసెక్కుల వరద నీటిని దిగువ భాగానికి విడిచిపెట్టారు.

# రేపు రాష్ట్ర బడ్జెట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై23:** ఈనెల 25న తెలంగాణ బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కేంద్రం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని ఆ కేటాయింపులను పరిశీలించి రాష్ట్ర బడ్జెట్‌ను నిర్ణయించుకుంటామని ఆయన తెలిపారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు అసెంబ్లీ ప్రొసీడింగ్స్ తెలిసి కూడా తిమ్మినిబమ్మిని చేయాలని చూస్తున్నారని మండపడ్డారు. ప్రతిపక్షాలు ఇచ్చిన అంశాలపై స్పీకర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. జూలై 31 తేదీలోగా బడ్జెట్‌కు సంబంధించి అసెంబ్లీ ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం పొందాలని లేదంటే జీతాలు కూడా రాని పరిస్థితి మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం స్పీకర్‌ని కోరిందని తెలిపారు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ఆచరణతో ముందుకు పోతున్నామన్నారు. ఇదిలా ఉండగా, ఈనెల 31వ తేదీ వరకే అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. 23న ప్రారంభమైన సమావేశాలు 8 రోజుల పాటు సాగనున్నాయి. 25న రాష్ట్ర బడ్జెట్‌ను డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టనున్నారు. అనంతరం 26న అసెంబ్లీ సభకు సెలవు ఇవ్వనున్నారు. 27న బడ్జెట్‌పై చర్చ సాగుతోంది. 28న ఆదివారం సభకు సెలవు ఉండనుంది. 29న అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ ముగిస్తుంది. 30,31న పద్దులపై చర్చిస్తారు. 31న మధ్యాహ్నం తర్వాత ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టి సభను నిరవధిక వాయిదా వేస్తారు. శాసనమండలి సమావేశాలు 24న ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. 25న శాసనమండలిలో కూడా బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. 26న సభకు సెలవు ఉండనుంది. 27న సభ ప్రారంభమై బడ్జెట్‌పై చర్చ సాగుతోంది. 28,29,30 తేదీలలో కూడా మండలికి సెలవు ఉంటుంది.

## THE GOVERNMENT OF BODOLAND

Results of 23/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 204857
2nd Prize Rs.7000/- 62574
3rd Prize Rs.3500/-
01566 09154 16180 26140 26584
27984 28119 52511 62375 91947
4th Prize Rs.200/-
0643 1605 3466 4878 5259
6376 8023 8426 8606 8890
5th Prize Rs.100/-
0488 0567 1580 1648 3170
4892 6060 7296 7353 9554
6th Prize Rs.50/-
0094 1784 3632 5697 7713 8916
0113 1810 3677 6112 7736 8968
0195 2051 3818 6156 7846 9146
0202 2208 3829 6276 7940 9212
0441 2288 3945 6409 8116 9263
0472 2319 4353 6431 8169 9335
0499 2320 4361 6447 8196 9428
0717 2347 4448 6588 8286 9557
0906 2397 4876 6670 8381 9608
0962 2755 4981 6718 8472 9685
1164 2858 5092 6857 8512 9748
1190 2881 5347 6888 8589 9764
1352 2939 5378 6997 8657 9827
1626 3161 5405 7096 8731 9949
1696 3415 5642 7132 8789 9977
1706 3500 5651 7187 8796
1708 3562 5666 7628 8910

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 057001
2nd Prize Rs.7000/- 30955
3rd Prize Rs.3500/-
05751 19108 20712 23001 29909
31971 47904 60483 65204 73629
4th Prize Rs.200/-
0095 0273 1732 2138 3040
3881 5011 5653 6090 8242
5th Prize Rs.100/-
0218 0767 3304 3921 4569
4834 5382 7115 8532 9581
6th Prize Rs.50/-
0008 1699 3628 5300 7159 8653
0027 1730 3661 5310 7259 8720
0042 1860 3756 5380 7307 8773
0152 1917 3849 5494 7347 8821
0188 2010 4027 5763 7380 8846
0341 2039 4106 5895 7439 8881
0384 2066 4138 6043 7599 8945
0421 2067 4196 6046 7616 8974
0542 2134 4367 6083 7824 9131
0558 2237 4372 6133 8146 9264
0634 2522 4404 6216 8176 9335
0774 2632 4645 6620 8317 9599
0830 2713 4665 6795 8343 9850
0963 3046 4939 6807 8425 9892
1598 3233 4960 6869 8463 9916
1624 3419 5077 7068 8471
1633 3497 5089 7146 8596

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 863328
2nd Prize Rs.7000/- 15271
3rd Prize Rs.3500/-
14334 24451 32475 33503 41805
56930 72421 76705 91912 97604
4th Prize Rs.200/-
0504 0881 1548 2464 4916
5594 7209 7315 8361 9965
5th Prize Rs.100/-
0405 0785 1187 1196 2198
3835 3900 4528 5992 8476
6th Prize Rs.50/-
0063 1785 2923 4777 6573 7825
0436 1836 2959 4851 6672 7896
0567 1907 3022 5301 6711 8046
0580 1938 3031 5664 6772 8049
0927 2030 3275 5719 6786 8281
0941 2057 3628 5752 6787 8303
0996 2069 3642 5821 6906 8364
1012 2083 3665 5861 7007 8649
1016 2110 3675 6065 7259 8811
1050 2173 3898 6096 7313 9250
1074 2195 3975 6121 7389 9259
1153 2442 4060 6137 7404 9276
1174 2538 4302 6223 7602 9290
1280 2623 4509 6282 7648 9588
1410 2674 4584 6439 7721 9593
1582 2709 4653 6451 7741
1625 2875 4742 6524 7819

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 675513
2nd Prize Rs.7000/- 25272
3rd Prize Rs.3500/-
11889 14955 20151 26173 36252
44331 46732 56434 69146 78414
4th Prize Rs.200/-
0260 2805 4508 4618 5634
6627 6737 6787 7180 8632
5th Prize Rs.100/-
0110 0510 0577 4655 5117
5161 6943 7632 7712 9454
6th Prize Rs.50/-
0041 1193 2911 4895 6624 8461
0042 1217 3129 4915 6701 8490
0211 1417 3208 5148 6944 8614
0216 1437 3379 5312 7011 8631
0296 1445 3403 5447 7303 8792
0363 1455 3453 5743 7360 8901
0396 1465 3694 5813 7491 9334
0488 1946 3969 5821 7499 9387
0517 1958 4112 5862 7585 9399
0647 2026 4241 5922 7596 9664
0649 2039 4269 5966 7646 9668
0666 2093 4304 5971 7866 9823
0737 2344 4313 5987 7926 9835
0848 2523 4449 6128 8086 9867
0937 2649 4473 6158 8164 9881
0940 2712 4648 6398 8299
1167 2910 4687 6405 8443

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 831549
2nd Prize Rs.7000/- 86608
3rd Prize Rs.3500/-
18267 29180 29977 42842 53612
64419 75270 75643 97257 97948
4th Prize Rs.200/-
0327 4093 4370 4490 5224
7555 8231 8960 9326 9440
5th Prize Rs.100/-
0559 2178 2292 2565 3224
5352 5562 7697 9008 9050
6th Prize Rs.50/-
0004 2165 3779 5622 6927 8400
0257 2307 4025 5692 6937 8438
0407 2348 4061 5852 7175 8477
0477 2697 4119 5869 7232 8527
0541 2712 4168 6068 7272 8563
0832 2806 4231 6071 7278 8603
1216 3162 4361 6214 7300 8836
1245 3165 4379 6272 7418 8902
1319 3257 4430 6290 7434 8974
1451 3303 4556 6420 7435 9081
1616 3390 4576 6427 7450 9212
1715 3425 4710 6429 7460 9285
1820 3541 4742 6536 7497 9344
1883 3644 4975 6598 7804 9381
1927 3728 5198 6704 7979 9677
2024 3738 5363 6710 8277
2091 3770 5442 6712 8368

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 139917
2nd Prize Rs.7000/- 74722
3rd Prize Rs.3500/-
17572 28512 39254 41249 41473
52156 63527 85239 96458 96990
4th Prize Rs.200/-
1116 3377 4627 5070 5867
6938 7315 8461 8807 9826
5th Prize Rs.100/-
0641 1131 2624 3571 3586
5278 5907 6460 9296 9340
6th Prize Rs.50/-
0201 1824 3120 5251 7163 8862
0237 1851 3160 5253 7201 8947
0252 2506 3265 5304 7348 8994
0443 2519 3334 5415 7428 9057
0468 2526 3472 5470 7446 9129
0482 2536 3608 5544 7544 9282
0606 2595 3638 5760 7558 9320
0655 2636 3858 6001 7637 9339
0697 2656 3883 6259 7756 9368
0776 2678 4411 6262 7821 9640
0968 2705 4546 6413 7837 9664
1001 2772 4638 6437 7874 9736
1038 2827 4839 6553 8052 9901
1370 2922 4870 6687 8156 9951
1379 2948 4938 6774 8177 9989
1395 3087 4982 6996 8192
1480 3109 5076 7162 8679

## THE GOVERNMENT OF BODOLAND

Results of 23/07/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 398899
2nd Prize Rs.7000/- 65912
3rd Prize Rs.3500/-
01467 03273 10246 15983 16441
46963 52967 61517 87411 92486
4th Prize Rs.200/-
0660 0893 4543 4760 6394
6843 6861 7247 8407 9286
5th Prize Rs.100/-
0245 0450 0836 1703 3358
5244 5694 7090 7111 8832
6th Prize Rs.50/-
0111 1726 2933 4618 7312 8721
0426 1790 3009 5132 7373 8773
0703 1835 3040 5194 7413 8849
0743 1851 3077 5541 7537 8874
0883 1884 3120 5693 7551 8939
0886 1959 3136 5700 7573 8963
0906 2068 3201 5891 7587 9057
1043 2099 3256 5936 7599 9212
1065 2154 3374 6000 7646 9218
1130 2162 3462 6017 7710 9382
1180 2165 3613 6023 7845 9460
1215 2292 3634 6074 7864 9535
1376 2422 3645 6540 8144 9580
1409 2466 3751 6659 8551 9866
1436 2540 3923 6793 8587 9997
1531 2633 4142 7282 8627
1701 2642 4578 7292 8639

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 361947
2nd Prize Rs.7000/- 62405
3rd Prize Rs.3500/-
00401 21996 27003 28973 34077
66925 70204 70821 75125 97432
4th Prize Rs.200/-
0727 0871 2571 3390 4183
4414 4577 4853 5054 5134
5th Prize Rs.100/-
0119 0300 1469 3126 4766
5442 5685 7382 7581 8059
6th Prize Rs.50/-
0014 1197 3581 4733 7120 8793
0122 1557 3583 4858 7128 8832
0135 1607 3664 4877 7156 8866
0175 1638 3812 4956 7260 9007
0213 1653 3858 5187 7316 9038
0221 1753 3900 5248 7394 9070
0243 1858 3925 5392 7529 9157
0399 1891 4085 5541 7638 9222
0421 1985 4106 5611 7997 9412
0596 2068 4256 5654 8046 9849
0607 2374 4315 5780 8194 9869
0735 2460 4344 5811 8202 9917
0744 2773 4391 6190 8356 9941
0762 3167 4451 6197 8414 9945
0809 3481 4473 6340 8568 9959
1035 3502 4488 6512 8675
1179 3580 4530 7078 8742

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 172129
2nd Prize Rs.7000/- 84733
3rd Prize Rs.3500/-
00306 25058 39489 39528 49513
55496 63398 73479 85509 87809
4th Prize Rs.200/-
0499 0931 1205 3024 3262
3594 5908 6586 6928 7898
5th Prize Rs.100/-
0525 0685 1607 4379 6195
8233 8459 8647 8770 9104
6th Prize Rs.50/-
0017 1861 3869 6272 7533 8784
0082 1915 3912 6497 7557 8899
0088 1941 3983 6635 7677 8957
0157 2056 4088 6757 7695 9077
0199 2120 4124 6859 7760 9275
0372 2179 4558 6865 7966 9296
0445 2617 4649 6934 8011 9536
0486 2753 4743 6935 8128 9545
0752 2829 5166 6957 8143 9554
0831 2927 5226 7160 8247 9558
0851 3245 5291 7312 8367 9606
0908 3321 5659 7329 8368 9680
0987 3401 5765 7372 8410 9762
0999 3694 6093 7416 8531 9793
1206 3777 6106 7424 8737 9939
1321 3815 6149 7426 8751
1511 3824 6161 7493 8767

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 556415
2nd Prize Rs.7000/- 45411
3rd Prize Rs.3500/-
04026 14414 25617 50730 56128
69515 70131 72878 75133 88095
4th Prize Rs.200/-
0059 0186 0253 0401 0703
4099 4792 4872 7431 9280
5th Prize Rs.100/-
0395 1533 1887 2080 3250
3825 5180 5183 6921 9007
6th Prize Rs.50/-
0021 1132 2610 4064 5640 8179
0112 1145 2617 4125 5775 8268
0120 1240 2716 4128 5785 8342
0125 1400 2733 4142 5842 8346
0165 1410 2929 4180 5995 8432
0179 1575 2950 4264 6203 8668
0214 1592 2973 4321 6259 8802
0247 1776 3100 4361 6516 8940
0306 1842 3187 4367 6857 9235
0345 1866 3486 4537 6904 9261
0471 1989 3497 4770 7091 9416
0557 2137 3528 4829 7268 9471
0706 2165 3585 4906 7376 9499
0733 2210 3669 5161 7470 9584
0983 2351 3708 5173 7479 9590
1006 2566 3756 5363 7483
1113 2600 4061 5588 8127

## THE GOVERNMENT OF BODOLAND

Results of 23/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:23/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 854468
2nd Prize Rs.1000000/- 947849
3rd Prize Rs.7000/- 02749
4th Prize Rs.3500/-
24345 24809 34155 42781 46149
48285 56688 58357 63708 85798
5th Prize Rs.200/-
1268 3911 4528 4572 6139
6451 6627 7571 8016 9432
6th Prize Rs.100/-
0572 1281 1928 1981 2982
3777 4016 6274 6284 8080
7th Prize Rs.50/-
065 151 258 352 445
516 606 787 838 972
8st Prize Rs.100000/- 854468
9st Prize Rs. 50000/- 54468
10st Prize Rs. 30000/- 4468
11st Prize Rs. 1000/- 468
12st Prize Rs. 100/- 68
13st Prize Rs. 10/- 8

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 375745
2nd Prize Rs.1000000/- 146624
3rd Prize Rs.7000/- 01317
4th Prize Rs.3500/-
00662 05702 08822 11565 22471
22582 30021 68167 72549 88002
5th Prize Rs.200/-
0107 0730 0745 0834 3334
3854 4308 6197 7121 8639
6th Prize Rs.100/-
0729 0909 1790 2415 5340
5489 6285 8750 9543 9824
7th Prize Rs.50/-
090 179 247 364 485
563 644 728 816 925
8st Prize Rs.100000/- 375745
9st Prize Rs. 50000/- 75745
10st Prize Rs. 30000/- 5745
11st Prize Rs. 1000/- 745
12st Prize Rs. 100/- 45
13st Prize Rs. 10/- 5

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

## రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేసిన బిజెపి

## ఎపి, తెలంగాణ విభజన హామీలు నెరవేర్చాలి

## నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చేత మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తెలంగాణను విస్మరించిందని నీటి పారుదల శాఖ పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ కుమార్‌రెడ్డి నిందించారు. బిజెపి బడ్జెట్ ప్రజల కోసం కాదు రాజకీయ ప్రేరేపితమైందని ఉత్తమ్ కుమార్‌రెడ్డి దుయ్యబట్టారు. బిజెపి మిత్రపక్షాలు, జెడ యు, టిడిపిలను ప్రసన్నం చేసుకొనేందుకే బడ్జెట్‌ను రూపొందించారని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బీహార్‌కు రూ.41వేల కోట్లు ఆర్థిక సాయం అందించగా ఆంధ్ర ప్రదేశ్‌కు రూ.15వేల కోట్లు పోలవరం ప్రాజెక్టు పూర్తికి నిధులు సహా ఇతర నిధులు కేటాయించారని కెప్టెన్ వివరించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ముఖ్యంగా తెలంగాణను పూర్తిగా నిర్లక్ష్యంచేశారని ఆయన అన్నారు. 2014లో తెలంగాణ ఏర్పాడిన తరువాత ఇది 11వ బడ్జెట్ కానీ కొత్త రాష్ట్రాం కేంద్రం నిర్లక్ష్యం చేసిందని అని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. 2014 తరువాత మొదటిసారి ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం పేరుతో ప్రత్యేక అధ్యాయాన్ని పొందుపరిచారు అందులో 58పేజీలు,14692 పదాలున్న తన మొత్తం ప్రసంగంలో మంత్రి తెలంగాణ అనే పదంను ప్రస్తావించలేదని అన్నారు. ఆర్థిక మంత్రి నిర్మాల సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం గురించి మాట్లాడినప్పుడు తెలంగాణ ప్రస్తావనను పూర్తిగా దాటవేయడాన్ని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఖండించారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం నిధులు కేటాయించడం మేం వ్యతిరేకించడంలేదు తెలంగాణ పట్ల



చూపుతున్న వివక్షను మాత్రమే మేం వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గత ఏడు నెలలుగా అన్ని శాఖలకు నిధులు ఇవ్వాలని కోరుతూ పలు దరఖాస్తులు సమర్పించామని గుర్తుచేశారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని హామి ఇచ్చిన బిజెపి ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డికి నిధులు ఇస్తామని అనలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గజేంద్రషెకావత్ ఇచ్చిన హామి మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఆశించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామిలను నెరవేర్చేందుకు బిజెపి ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తోందని ఏపి పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామిలను బిజెపి ప్రభుత్వం నిలబెట్టుకుంటున్నదని ఆశతో తెలంగాణ ప్రజలు పదేళ్ళుగా ఎదురు చూస్తున్నారని అన్నారు. కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో స్టీల్‌ఫ్యాక్టరీ, గిరిజనయూనివర్సిటీహైస్పీడ్ రైలు కనెక్టవిటి మరియు చట్టంలోని చేసిన ఇతర వాగ్దానాలు అమలు చేయాలని అన్నారు. రాయలసీమ, ప్రకాశం ఉత్తరకోస్తా ఆంధ్రాలోని వెనుకబడిన ప్రాంతాలుగా ఎంపిక చేసి గ్రాంట్లు మంజూరు చేశారని అయితేతెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాల ప్రస్తావన దాటవేవారని ఉత్తమ్ అన్నారు. ఆంధ్రప్రదేవ్ పునర్వ్యవస్థీకరణచట్టంలోని హామిలను నెరవేరుస్తామని ఆర్థిక మంత్రి చేసిన ప్రకటన స్వాగతిస్తామని ఉత్తమ్ కుమర్‌రెడ్డి అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌తో సహా ఎనిమిది మంది బిజెపి ఎంపిలు కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తగిన వాటాను పొందడంలో విఫలమైనారని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రానికివనరులు సంక్షేమ పథకాల్లో వాటా దక్కకుండా చేసిన కేంద్ర బడ్జెట్ తెలంగాణకు తీవ్ర నిరశా కలిగింది అన్నారు.

## స్మితాసబర్వాల్ వ్యాఖ్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా

### ఐఏఎస్ అధికారిపై మంత్రి సీతక్క ఆగ్రహం

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** ఐఏఎస్ అధికారి స్మితాసబర్వాల్ ట్విటర్‌పై మంత్రి సీతక్క స్పందించారు. దివ్యాంగుల రిజర్వేషన్‌లపై అధికారి చేసిన వ్యాఖ్యలు తగవని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్తానని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సిఎల్‌పి కార్యాలయంలో మంత్రి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఆమెకు ఫ్యూడల్ భావజాలం ఉందని, తన మానసిక ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. ఒక అధికారి ఫిజికల్ ఫిట్‌నెస్ గురించి స్మితసబర్వాల్ స్పందించడం తప్పని, క్షేత్రస్థాయిలో పర్యటన చేసే ఉద్యోగాలకు ఆఫీసులో చేసే ఉద్యోగానికి తేడా తెలుసుకుని మాట్లాడాలని హితవులు పలికారు. ఫిజికల్ ఫిట్‌నెస్ అనేది దేవుడు ఇచ్చేదని అన్నారు. అంగవైకల్యంతో ఎంతోమంది గొప్ప స్థానాలకు వెళ్లారన్నారు. ఇలాంటి వైకల్యం గురించి ఆలోచించే వారికే మానసిక వైకల్యం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల శాఖ

కార్యనిర్వాహక ఇంజనీరు వారి కార్యాలయం, ఇరిగేషన్ విభాగము నెం.4, అంగడిపేట, పి.ఏ.పల్లి (మండలం), నల్గొండ జిల్లా. షార్ట్ టెండర్ నోటీస్ నెం.: 1. ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీస్ నెంబర్ 01EE/2024-25, తేది: 22.07.2024. 2. ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీస్ నెంబర్ 02EE/2024-25, తేది: 22.07.2024. పనిపేరు: 1. నల్గొండ జిల్లా గుడిపల్లి గ్రామంలోని పలుగుచెరువు ఎఫ్‌టిఎల్ సరిహద్దు వెంబడి సరిహద్దు రాళ్లను బిగించడంతో పాటు పూర్తి చెరువు మట్టం గుర్తించడం. 2. నల్గొండ జిల్లా గుడిపల్లి మండలం, ఘన్‌పూర్ గ్రామంలోని అక్కబావిచెరువు యొక్క ఎఫ్‌టిఎల్ సరిహద్దు వెంబడి సరిహద్దు రాళ్లను బిగించడంతో పాటు పూర్తి చెరువు మట్టం గుర్తించడం. పని అంచనా విలువ : 1.రూ.2.30 లక్షలు. 2. రూ.2.50 లక్షలు. పని పూర్తి చేయు కాలము : 1. 01 నెల. 2. 01 నెల. టెండర్ స్వీకరించు చివరి తేది & సమయం : 27.07.2024 సా.5.00గం. వరకు. గమనిక: మిగతా వివరాలకు www.tender.telangana.gov.in వెబ్‌సైట్ నందు చూడగలరు.

సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, ఇరిగేషన్ విభాగము నెం.4, అంగడిపేట.

DIPR.No.2018-PP/CL/Advt/1/2024-25 తేది: 23.07.2024

## ఫోన్ ట్యాపింగ్‌పై హైకోర్టులో విచారణ వాయిదా

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:**రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్‌పై హైకోర్టులో జరిగిన విచారణ మరోసారి వాయిదా పడింది. ఫోన్ ట్యాపింగ్‌కు స ంబంధించిన అంశంపై మంగళవారం నాడు హైకోర్టులో విచారణ జరగగా ఈ కేసులో పోలీసులు దాఖలు చేసిన అఫిడవిట్‌లో తప్పులు వున్నాయని న్యాయమూర్తి పే ర్కొన్నారు. ఈ అఫిడవిట్‌ను సిటీ పోలీసు విభాగం తరపున కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి దాఖలు చేశారు. అయితే పూర్తి వివరాలలో కూడిన అఫిడవిట్‌ను మూడు వారాల్లో దాఖలు చేయాలని హోం శాఖ ముఖ్య కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. అనంతరం ఈ కేసు విచారణను ఆగస్టు 20వ తేదీకి వాయిదా పడింది.




ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌కు ఫిర్యాదు చేస్తున్న దివ్యాంగులు

## స్మితాసబర్వాల్‌పై ఉస్మానియా వర్సిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**హైదరాబాద్ (తార్నాక), జులై 23, ప్రభాతవార్త:** సివల్స్‌లో దివ్యాంగుల కోటాపై ఎఏఎస్ స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు చర్చనియాంశంగా మారాయి. ఆమె వాఖ్యలు వికలాంగులను అగౌరవపరిచేలా ఉన్నాయంటూ తెలంగాణ వికలాంగుల హక్కుల సమితి (టివిహెచ్ఎస్) ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దివ్యాంగుల మనో భావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని దివ్యాంగులు ఐఏఎస్‌కు పనికిరారని వారికి శారీరకంగా పనిచేయలేరని, ఫీల్డ్ విజిట్ చేయలేరని చేసిన కామెంట్స్ ఆమె అహంకారానికి నిదర్శనమన్నారు. దివ్యావంగుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన స్మితా సబర్వాల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. అంతకు ముందు ఓ.యూలో స్మితా సబర్వాల్ చిత్రపటాలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టీవిహెచ్ రాష్ట్ర అధ్యక్షులు బాణాల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి దుర్గం వెంకన్న, దివ్యాంగ రీసర్చ్‌స్కాలర్స్ సుమన్, ఆంజనేయ గౌడ్, పాండు రంగ, నరేష్, స్వామి నాయక్, నాగరాజు, జహంగీర్, సైదులు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

### మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శ

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త :** కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తి నిరాశాజనకంగా ఉందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. ఎప్పటిలాగే తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపులో మొండి చేయి చూపారని పేర్కొన్నారు. విభజన హామీలు, హక్కుగా రావాల్సిన నిధుల గురించి ప్రస్తావించలేదనీ, బడ్జెట్‌లో తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమంపై ఎలాంటి భరోసా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీయే భాగస్వాములైన ఏపీ, బీహార్‌తో పాటు అస్సాంకు ప్రాధాన్యం కనిపించిందనీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదనీ, ఐటీఐఆర్‌ను అసలు పట్టించుకోలేదన్నారు. పాలమూరు ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇచ్చి నిధులు కేటాయిస్తారని ఆశించిన ఆశలన్నీ అడియాశలయ్యాయని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందనీ, ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం నిధులు కేటాయించి అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని భావించామనీ, కానీ, తెలంగాణ ప్రజలను కేంద్రం మోసం చేస్తుందని ఊహించలేదని పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి

### ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నిరాశ

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ తెలంగాణకి మెండిచేయి చూపించిందని నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి విమర్శించారు. కేంద్ర బడ్జెట్ ఉద్యోగులను, ఉపాధ్యాయులను నిరాశపరిచిందన్నారు. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ల బడ్జెట్ తప్ప, పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపే బడ్జెట్ కాదని అర్థమవు తుందన్నారు. ఆదాయపన్ను స్లాబ్‌లలో పెద్దమార్పులు లేవన్నారు. నేషనల్ పెన్షన్ స్కీమ్‌ను యధావిధిగా కొనసాగిస్తామని కేంద్రం పేర్కొందన్నారు. ఈ రెండు అంశాలలోనే ఉద్యోగులు, ఉపాధ్యాయులు వెసులుబాటు ఉండాలని కోరుకుంటున్నారు. ఐదు లక్షల ఆదాయానికి పన్ను నుండి మినహాయిం కావాలని కోరుకుంటున్నారని అన్నారు. కానీ మూడు లక్షల దగ్గరనే ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలని ఉద్యోగ, ఉపాధ్యా యులు కోరుకుంటున్నప్పటికీ.. వాటిలో ఎలాంటి మార్పు లేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు వేగంగా పెరుగుతున్న క్రమంలో అందుకు అనుగుణంగా ఆదాయపు పన్ను స్లాబ్‌లో కూడా మార్పులు చేయా లన్నారు. పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతా రామన్‌తోపాటు ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ బడ్జెట్ మధ్య తరగతి వారికి చేయూతనిస్తుందన్నారని.. కానీ బడ్జెట్‌లో మధ్య తరగతికి వెసులుబాటు కల్పించే ప్రతిపాదనలేమీ కనిపించలేదన్నారు. బడ్జెట్ కేవలం మాటల గారడీగానే ఉందన్నారు. విద్యారంగానికి, శిక్షణా, ఉపాధి రంగానికి కలిపి రూ. 1.48 లక్షల కోట్లు కేటాయించారని.. ఇది మొత్తం బడ్జెట్‌లో 3 శాతం మాత్రమేనన్నారు. కేవలం విద్యారంగానికే చూస్తే 2.5 శాతం లోపే ఉంటుందన్నారు. బడ్జెట్ ప్రసంగంలో ప్రాథమిక విద్య నుంచి యూనివర్సిటీ విద్య వరకు ఒక్కమాట కూడా బడ్జెట్‌లో లేదన్నారు.

## ఉత్పత్తి రంగానికి ప్రాధాన్యత లేని కేంద్ర బడ్జెట్: సిపిఎం

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు ఉపయోగపడే విధంగా లేదని వామపక్షాలు విమర్శించాయి. కేవలం కార్పొరేట్ రంగాలకి ఉప యోగపడేలాగా బడ్జెట్ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో ఉత్పత్తి రంగానికి ప్రాధా న్యత లేదని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. బడ్జెట్‌లో రాష్ట్ర విభజన హామీల ఊసే లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తి రంగాల ప్రాధాన్యతను తగ్గించడంతోపాటు నిరు ద్యోగ సమస్య పరిష్కారానికి ఎలాంటి ప్రాధాన్యతా ఇవ్వలేదన్నారు. దిగుమతలపై ఆధార పడే విధంగా దేశాన్ని మార్చే దిశగా ఉన్నదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన హామీల ఊసే ప్రస్తావన లేని బడ్జెట్ అన్నారు. ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌కి అదనంగా రూ. 4 లక్షల కోట్లు పెంచి రూ. 48.20 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదిం చారని అన్నారు. నిత్యవసరాల ధరలు విపరీతంగా పెరిగాయని.. వాటి గురించి బడ్జెట్‌లో మాట్లాడలేదన్నారు.

**కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకి తీరని లోటు: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణకి తీరని అన్యాయం చేసిందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా దేశమొత్తం ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోకుండా, పక్షపాత ధోరణితో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల విభేదాలు పెంచేలా బడ్జెట్ కేటా యింపులు చేయడం అన్యాయమన్నారు. ఏపీ విభజన చట్టం ప్రకారం ఎపి రాజధాని నిర్మా ణానికి రూ. 15వేల కోట్లు కేటాయించడం, ఏపీ ఇండస్ట్రీయల్ కారిడార్ మంజూరు చేయడం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా రాయలసీమలో, ఉత్తరాంధ్ర ప్రాం తాలకి బడ్జెట్‌లో నిధులు కేటాయించారని గుర్తు చేశారు.

# నీట్‌ను రద్దు చేయలేం..

## ప్రశ్నపత్రం లీక్ అయిన మాట నిజమే: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జులై 23:** నీట్ ప్రశ్నాపత్రం లీక్ అయిన మాట వాస్తవమేనని సుప్రీంకోర్టు పేర్కొన్నది. నీట్ అంశంపై విచారణ ముగియడంతో సిజెఐ ధర్మాసనం మంగళవారం తీర్పు వెలువరించింది. నీట్ మళ్లీ నిర్వహించాలన్న డిమాండ్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. జార్ఖండ్‌లోని హజారీబాగ్, బీహార్‌లోని పాట్నా కేంద్రాల్లో నీట్ యుజి ప్రశ్నాపత్రం లీక్ అయిందన్న మాట వాస్తవం. ఈ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తుచేస్తోంది. అందు బాటులో ఉన్న సమాచారం ప్రకారం సుమారు 155 మంది లబ్దిపొందారని సుప్రీం ధర్మాసనం వెల్లడిం చింది. ఈ విద్యార్థులపైనే చర్యలు తీసుకోవాలని, పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని చెప్పేందుకు సరైన కీలక ఆధారాలు లేనేలేవని, వ్యవస్థ మొత్తం నిర్వీర్యమైందని నిర్ధారణకు రావడంప్రస్తుతదశలో కష్టమని సుప్రీం న్యాయమూర్తులు పేర్కొన్నారు.



మళ్లీ పరీక్షలు నిర్వహిస్తే 24 లక్షలమంది ఇబ్బందులపాలవుతారని, వారిలో అనేకమంది వందల కిలోమీటర్ల దూరంప్రయాణంచేసి పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారని సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. చీఫ్‌జస్టిస్‌తోపాటే జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతోకూడిన ధర్మాసనం విచారణజరిపి తుది తీర్పు మంగళవారం వెలువరించడం గమనార్హం. నీట్ విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది మాథ్యూస్ నెడుంపరపై ఆగ్రహం వ్యక్తంచేసారు. మీరు కోర్టు నుంచి బయటకు వెళ్లిపోవాలి. లేదంటే సెక్యూరిటీని పిలవాల్సి వస్తుందంటూ మండిపడ్డారు. ఇలా సుప్రీం చీఫ్‌జస్టిస్ ఆగ్రహానికి న్యాయవాది వ్యవహార శైలే కారణం అని గుసగుసలు బయలు దేరాయి. కోర్టు హాలులో ఉన్న న్యాయ వాదులందరికంటే నేనే సీని యర్ అని బెంచ్ జడ్జిలు వేసిన ప్రశ్నలకు నేను సమా ధానం చెప్తాను. కోర్టులో నేనే అమికస్ అని మాట్లా డారు. అయితే సిజె వెంటనే జోక్యం చేసుకుని నేను ఎవరినీ అమికస్‌గా నియ మించలేదని అన్నారు. మీరు నాకు రెస్పెక్ట్ ఇవ్వకపోతే ఇక్కడినుంచి వెళ్లిపోతానంటూ సిజెఐ మాటలకు నెడుంపర అడ్డుతగిలారు. మీరు కోర్టు గ్యాలరీలో మాట్లాడకూడదు.
నేను వెళుతున్నాను. నేను వెళుతున్నా అంటూ నెడుంపర అక్కడినుంచి వెళు తుండగా ఇక్కడ ఉండటానికి వీల్లేదు. వెళ్లిపోవచ్చు. 24 యేళ్లుగా న్యాయవ్యవస్థను చూస్తున్నానని, ఈ కోర్టులో న్యాయ వాదులు విధి విధానాలను నిర్దేశించడాన్ని నేను అనుమతించలేదనని అన్నారు.

## స్విగ్గీ డెలివరీబాయ్ ముసుగులో డ్రగ్స్ సరఫరా

### సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్టు

### 15 గ్రా. ఎండిఎంఎ, 22.5 కిలోల గంజాయి, 491 గ్రా. హాష్‌ఆయిల్ స్వాధీనం

### నిందితుడి వద్ద డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న 45 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ డిసిపి వినీత్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 23, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ చదివే రోజుల్లోనే గంజాయికి బానిసగా మారాడు... కోవిడ్ సమయంలో తన మకాం నగరానికి మార్చాడు... గంజాయి, డ్రగ్స్ సేవించడం నుంచి వాటిని విక్రయించే స్థాయికి వచ్చాడు... డ్రగ్స్ రవాణా కోసం స్విగ్గి డెలివరీ బాయ్ అవతారం ఎత్తాడు. ఇది ఓ డ్రగ్స్ నిందితుడి స్టోరీ. గత మూడు, నాలుగేళ్లుగా నగరంలో డ్రగ్స్ విక్రయిస్తున్న నిందితుడిని టిజినాబ్, మాదాపూర్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి 12లక్షల విలువైన ఎండిఎంఎ, గంజాయి, హాస్ ఆయుల్‌ను స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను మంగళవారం సైబరాబాద్ కమీషనరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాదాపూర్ డిసిపి వినీల్ వెల్లడించారు.. రాజమండ్రికి చెందిన షేక్ బిలాల్(28) ఇంటర్మీడియట్ చదివే సమయంలో గంజాయికి అలవాటుపడ్డాడు. సులభంగా డబ్బు సంపాదించడం కోసం గంజాయి, డ్రగ్స్ విక్రయించాలని పథకం వేశాడు. కోవిడ్ సమయంలో నగరానికి మకాం మార్చిన బిలాల్ మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇజ్జత్‌నగర్‌లో ఓ ఇళ్లు అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నాడు. రాజమండ్రికి చెందిన భానుతేజ వద్ద డ్రగ్స్, గంజాయి, హాష్ ఆయిల్‌ను కొనుగోలు చేసి నగరంలో విక్రయించసాగాడు. ఎవ్వరికి అనుమానం రాకుండా గంజాయి విక్రయించేందుకు స్విగ్గిలో డెలివరీ బాయ్‌గా చేరాడు. డెలివరీ బాయ్ ముసుగులో డ్రగ్స్‌ను రవాణా చేస్తూ కస్టమర్లకు విక్రయిస్తున్నాడు. 2022లో గంజాయి విక్రయిస్తు జూబ్లిహిల్స్ పోలీసులకు పట్టుబడిన బిలాల్ జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత తిరిగి అదే కొనసాగించాడు. నగరంలోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థలలో పనిచేస్తున్న 40నుండి 50 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు క్రమం తప్పకుండా డ్రగ్స్, గంజాయి విక్రయిస్తున్నాడు. బిలాల్ వద్ద కొనుగోలు చేసిన ఉద్యోగులు వారి సన్నిహితులను సైతం బిలాల్‌కు పరిచయం చేయడంతో కస్టమర్లు భారీగా పెరిగిపోయారు. బిలాల్ డ్రగ్స్ సరఫరాపై సమాచారం అందుకున్న టిజినాబ్, మాదాపూర్ పోలీసులు మంగళవారం అతను నివాసం ఉంటున్న ఇంటిపై దాడి చేశారు. ఈ దాడిలో 15 గ్రాముల ఎండిఎంఎ, 22.5కిలోల గంజాయి, 491 గ్రాముల హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా విచారణలో బిలాల్ వద్ద 40నుంచి 50మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు డ్రగ్స్, గంజాయిని తరచూ కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, టెలిగ్రాం వంటి సోషల్ మీ డియా యాప్‌ల ద్వారా వీరు సంభాషించుకునే వారని పోలీసులు తెలిపారు. బిలాల్ వద్ద కొనుగోలు చేసిన కస్టమర్ల సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుందని పోలీ సులు అనుమానిస్తున్నారు. డ్రగ్స్, గంజాయి కొను గోలు చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల వివరాలు సేకరిస్తు నట్లు డిసిపి వినీత్ తెలిపారు. సాఫ్ట్‌వేర్ సంస్థలు తమ ఉద్యో గులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించాలని, డ్రగ్స్‌కు బాని సలైన వారికి రిహాబిలిటేషన్ కోసం సాఫ్ట్‌వేర్ సంస్థలు సెలవులు ఇవ్వాలని డిసిపి సూచించారు.

తెలంగాణ ప్రభుత్వము
నాగర్‌కర్నూల్ జిల్లా గజిట్
ఎక్‌స్ట్రాఆర్డినరి
పబ్లిష్‌డ్ అథారిటీ

ఙ2/723/2023
గెజిట్ నెం.26/2024 నాగర్‌కర్నూల్ .... రోజు తేది:26.06.2024

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం -VII
(Declaration) రూఢీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని పెనిమిళ్ల గ్రామము వద్ద ప్యాకేజి నెం. 30 ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అచ్చంపేట బ్రాంచి కెనాల్ యొక్క డిస్ట్రిబ్యూటరి డి14బిజ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.22.11 గుంటలు / సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అచ్చంపేట బ్రాంచి కెనాల్ యొక్క డిస్ట్రిబ్యూటరి డి14బిజ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి. నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కావున ఎ॥లు 22.11 గుం॥ భూమి ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అచ్చంపేట బ్రాంచి కెనాల్ యొక్క డిస్ట్రిబ్యూటరి డి14బిజ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామం: పెనిమిళ్ల మండలం: ఉప్పునుంతల జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర స ం. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీకరణ మెట్ట/ అరు తడి/ తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 345/1 | పట్టా | మెట్ట | 0.13 | పి.బాలిములు తండ్రి శాయన్న (0.13) లింగమయ్య తండ్రి భారయ్య | 344 | 338 | 343 | 346 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 343 | పట్టా | మెట్ట | 2.04 | పి. తిరుపతయ్య తండ్రి బారయ్య (0.25) పి.సాయిలు తండ్రి బారయ్య (0.25) పి. యల్లయ్య తండ్రి శాయన్న (0.34) ఎల్లయ్య తండ్రి సాయన్న [illegible] | 351 | 359 | 341 | 344 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 342 | పట్టా | మెట్ట | 0.17 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 353 | పట్టా | మెట్ట | 0.25 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | [illegible] | పట్టా | మెట్ట | 0.03 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 6 | 300 | పట్టా | మెట్ట | 3.01 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | [illegible] | పట్టా | మెట్ట | 0.03 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 8 | 175 | పట్టా | మెట్ట | 1.22 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 179 | పట్టా | మెట్ట | 1.08 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | 181 | పట్టా | మెట్ట | 1.24 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 11 | 183 | పట్టా | మెట్ట | 2.05 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | 2 |
| 12 | 85/1 | పట్టా | మెట్ట | 5.28 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 13 | 186 | పట్టా | మెట్ట | 0.39 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 14 | 188 | పట్టా | మెట్ట | 1.16 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| 15 | 189 | పట్టా | మెట్ట | 1.03 | [illegible] మహబూబ్ షా తండ్రి బాలేషా రాఘవేందర్ గౌడు తండ్రి జంగయ్య గౌడు యం.డి.దస్తగిరి తండ్రి వలి కె.మధు తండ్రి జాత్య | [illegible] | [illegible] | [illegible] | [illegible] | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తము | 22.11 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ మిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియ నందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్

సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్

సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO.No.139/LA/PP/Advt/Pub/2024-25

వార్త


స్వార్థచింతన లేనప్పుడే ఘనకార్యాలు సాధించగలం, అప్పుడే మన ప్రభావం ఇతరులపై పడుతుంది.

-ఖలీల్ బిల్లింగ్

# వికసిత్ భారత్ పద్దు!

మూడోసారి అధికారపగ్గాలు చేపట్టిన మోడీసర్కారు ఈసారి బడ్జెట్ కూర్పులో అనూహ్యమైన జాగ్రత్తలు తీసుకుంది. వికసిత్ భారత్ లక్ష్యం ఒకవైపు, తూర్పు రాష్ట్రాల అభివృద్ధికి మరోవైపు ప్రాధాన్యతలిస్తూనే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈసారి తొమ్మిది అంశాల ప్రాతిపదికన బడ్జెట్ రూపకల్పన చేసినట్లు స్పష్టంఅవుతోంది. పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలికరంగం,పరిశోధన, ఆవిష్కరణలు, తయారీ సేవలు,నైపుణ్యాభివృద్ధి, ఉపాధికల్పన,సామాజికన్యాయం వంటి అంశాలే ప్రామాణికంగా తీసుకుని బడ్జెట్‌ను రూపొందించారు. పన్నులపరంగా కూడా అటు కార్పొరేట్ రంగానికి, విదేశీ పెట్టుబడులకు కూడా కొంత పన్ను రాయితీలు కల్పించారు. గతంలో 40శాతం ఉన్న పన్నును ఈసారి వారికోసమే అన్నట్లుగా ఐదుశాతంతగ్గించారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం పెంచారు. ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించే దిశగా బడ్జెట్‌లో కేటాయింపులున్నాయి. అలాగే కూరగాయల ఉత్పత్తి, ఉద్యానవనశాఖలకు సైతం ఇతోధిక ప్రోత్సాహకాలు కల్పించి రైతేరాజ్యం అన్నస్ఫూర్తిని తీసుకువచ్చే ప్రయత్నం చేసారు. 109 రకాల కొత్త వంగడాలను సాగుకు తెచ్చారు. 32వరకూ ఉద్యానవన పంటలకు ప్రాధాన్యం ఇచ్చారు. సహకార వ్యవస్థలో స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు నిర్ణయించారు. ఆర్థికవృద్ధి, లోటు భర్తీ వంటి అంశాలను పరిగణనలోనికి తీసుకుంటూనే బడ్జెట్‌లో కూడా సంకీర్ణ ధర్మం పాటించారు. అమరావతి కొత్త రాజధాని నిర్మాణానికి 15 వేలకోట్ల నిధులు సమకూర్చడంతోపాటు అంత ర్జాతీయ సంస్థలనుంచి ఆర్థికసాయం అందేవిధంగా కృషి చేస్తామని తొలిసారిగా బడ్జెట్‌లో ప్రకటించారు. అదేవిధంగా మరో మిత్రుడు అయిన బీహార్‌కుసైతం 26 వేల కోట్లతో మౌలికవనరుల అభివృద్ధిచేయనున్నట్లు ప్రకటించారంటే సంకీర్ణ ధర్మాన్ని మోడీసర్కారు తు.చా తప్పకుండా పాటించినట్లు చెప్పుకోవాలి. అయితే మరో కొత్తరాష్ట్రం తెలంగాణను విస్మరించిందనే చెప్పాలి.ఎలాంటి కేటాయింపులు ప్రత్యేకించి కనిపించలేదు. సహజంగానే సరిహద్దుల్లో పొంచి ఉన్న ముప్పును ఎదుర్కొనేందుకుగాను రక్షణ రంగాన్ని మరింత సుసంపన్నం చేయాల్సిన అవసరం ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అందుకే మోడీ సర్కారు తన హయాంలో రక్షణ రంగ కేటాయింపులను భారీగానే పెంచింది. ఇక తర్వాత ప్రాధాన్యం విద్యారంగానికే ఉంది. తదనంతరం మౌలికవనరుల పెంపుకోసం బడ్జెట్‌లో ఇతోధిక కేటాయింపులు కూడా జరిగాయి. ఇక అన్నింటికంటే పన్నుల విధానంపైనే అందరూ ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసారు. వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితి మూడు లక్షలకు పెంచడం గమనార్హం. అయితే 3 నుంచి 6 లక్షలవరకూ శ్లాబును ఇప్పుడు ఏడులక్షలకు పెంచారు. కేవలం శ్లాబుల్లోనే మార్పులు జరిగాయి. పది లక్షల వార్షికాదాయం ఉంటే పదిశాతంపన్ను ఉంటున్నది. ఆపైవారికి 30శాతం పన్ను యథాతథంగా కొనసాగించారు. బడ్జెట్‌రూపకల్పనలో ఈసారి పారిశ్రామికరంగానికి ఇతోధిక సాయం అందుతోంది. ఎంఎస్‌ఎంఇ రంగానికి ప్రోత్సాహకాల్లోప్రాధాన్యతను పెంచింది. ఉపాధి కల్పన, నైపుణ్యసామర్థ్యం పెంపు, మధ్యతరగతి, వేతన జీవులకు ఊరటనిచ్చే అంశాలతో ఆర్థిక మంత్రి చేసిన బడ్జెట్‌కూర్పు కొంత ఊరటనిచ్చేదిగానే ఉంది. విద్యార్థులకు భరోసా ఇచ్చేవిధంగా 7.5 లక్షలవరకూ రుణాలు ఉన్నత విద్యకు పదిలక్షలవరకూ రుణాలు వంటివి యువతను కట్టిపడేసేవిగా ఉన్నాయి. నారీశక్తికి ఎంతోప్రాధాన్యం లభించింది. మూడులక్షలకోట్ల రూపాయలను మహిళలు,బాలికలకోసం కేటాయించారు. అన్నింటికంటే కొత్తగా ఈసారి ప్రధాన మంత్రి జన్‌జాతీయ ఉన్నత్‌గ్రామ్ అభియాన్ పథకం ప్రవేశపెట్టారు. ఐదుకోట్ల గిరిజన ప్రజానీకానికిమేలుజరిగే విధంగా 63వేల గ్రామాల్లో సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచే పథకంతోపాటు మారుమూల ఈశాన్య ప్రాంతాలకు సైతం ఈసారి ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకును విస్తరించే లక్ష్యం విధించడం గమనార్హం. ఇక కేటాయింపులపరంగా చూస్తే అందరూ ఊహించినట్లుగానే రక్షణరంగానికి 4,54,773 కోట్లు సింహభాగం కేటాయించారు. ఆ తర్వాత గ్రామీణాభివృద్ధికి 2,65,808 కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు 1,51,851 కోట్లు, హోంశాఖకు 1,50,983 కోట్లు కేటాయింపులు జరపడం గమనార్హం. యుపిఎ హయాంలో వచ్చిన ఎంఎన్‌రేగా పథకానికి కేటాయింపులు కూడాపెంచారు. గ్రామీణ వ్యవసాయ కూలీలకు భరోసానిచ్చేందుకుగాను వచ్చిన ఈపథకానికి ఈసారి 86వేల కోట్లు కేటాయింపులు జరిపారు. విద్యారంగానికి 1,25,638 కోట్లు,ఐటి టెలికాంరంగాలకు 1,16,342 కోట్లు,ఆరోగ్యరంగానికి 89,287 కోట్లు, ఇంధనరంగానికి 68,769 కోట్లు కేటాయింపులున్నాయి. మరీ ముఖ్యంగా చెప్పుకోవాలంటే ఇప్పుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న కేన్సర్‌మహమ్మారిని సమూలంగా అరికట్టే లక్ష్యం కనిపిస్తోంది. ఇందుకోసం మూడు ప్రాణాధార కేన్సర్ మందులకు కస్టమ్స్ సుంకంనుంచి మినహాయింపులు లభించాయి. అందుబాటు ధరల్లోనే మందులు లభించేవిధంగా జనౌషధి కేంద్రాలద్వారానే పంపిణీకి కూడా శ్రీకారం చుడుతోంది.ప్రత్యేకించి మౌలిక వనరుల రంగానికి జిడిపిలో 3.4శాతం కేటాయింపులుజరిపారు. 11లక్షల 11 వేల 111 రూపాయలు కేటాయింపులు చేయడం విశేషం. రాష్ట్రాల ఆర్థిక పరిపుష్టికోసం ఈసారి 1.5 లక్షల కోట్ల రూపాయలను దీర్ఘకాలిక వడ్డీరహిత రుణాలను కల్పించేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు జరిపారు. వికసిత్‌భారత్ లక్ష్యందిశగానే ఈ బడ్జెట్ కూర్పులు జరిగాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

శ్రమ శరీరాన్ని దృఢపరిచినట్లే, కష్టాలు మనసును దృఢపరుస్తాయి.



సోక్రటీస్

ఆకలి రుచి ఎరుగనట్లే, మనకు అత్యవసరమైన దాంట్లో తప్పులు కనిపించవు.



ఆస్కార్‌వైల్డ్

# అక్రమాల విద్యావ్యవస్థకు సరైన చట్టం!

**ఒక దేశాన్ని సర్వనాశనం చేయాలంటే మిస్సైల్స్ కానీ ఆటంబాంబులు కానీ అవసరం లేదు. నాసిరకం విద్య,విద్యార్థులను పరీక్షల్లో కాపీ కొట్టడం లాంటి విధానాన్ని ప్రోత్సహిస్తే చాలు. భవిష్యత్తులో ఆ దేశం దానంతట అదే నాశనమైపోతుంది. అలా చదివిన డాక్టర్స్ చేతిలో రోగులు చనిపోతారు. అలా చదివిన ఇంజనీర్స్ చేతిలో కట్టడాలు కూలిపోతాయి. అలా చదివిన ఆర్థికవేత్తల చేతిలో ద్రవ్యం నష్టపోతుంది. అలా చదివిన సంఘసంస్కర్తల చేతిలో మానవత్వం మంట కలిసిపోతుంది. అలా చదివిన న్యాయమూర్తుల చేతిలో న్యాయం అన్యాయంగా మారిపోతుంది. ఏ దేశంలో విద్య నాశనం అవుతుందో ఆ దేశం పతనావస్థకు చేరుకుంటుంది. విద్య విజ్ఞానం కోసమే కానీ వ్యాపారం కోసం కాదు.**

**డాక్టర్ బోరుగడ్డ సుబ్బయ్య**

దేశంలో విద్యారంగం చాలా ప్రధానమైనది. ఎందుకంటే ఏ రంగానికైనా నైపుణ్యం కలిగిన విలువలతో కూడిన మానవ వనరులను అందించేది విద్యారంగం మాత్రమే.అకాడమిక్ అంటే విద్యా సంబంధమైనది అని అర్థం. ప్రాథమిక విద్య మొదలు కళాశాల ఉన్నత విద్య యూనివర్సిటీ వరకు గల విద్యావ్యవస్థకు అకాడమిక్ అని అంటారు.అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్ అంటే ఈవిద్యావ్యవస్థను ప్రాథమిక స్థాయి నుండి యూనివర్సిటీ వరకు నడిపే యంత్రాంగం. భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్యను సమానంగా, ఉచితంగా కచ్చితంగా అందించాలని చెబుతూఉన్నది.విద్యారంగంలో ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రవేశించిన తరువాత పోటీ తత్వంతోపాటుగా విద్య పూర్తిగా కార్పొరేటీకరణ జరిగింది. ఎప్పుడైతే విద్య వ్యాపారీకరణ జరిగినదో లాభాలకోసం వీరుచేసే అక్రమాలకు అంతు లేకుండా పోయింది. ఉదాహరణకు అడ్మిషన్లు పెంచుకోవడానికి ప్రైవేట్ విద్యాసంస్థలు ర్యాంకులు సాధించినట్లు చెప్పుకుంటూ విడుదల చేసే వార్త ప్రకటనలను న్యూస్ పేపర్, టెలివిజన్ ఛానల్‌లో గమనిస్తే అర్థమవుతుంది. ఏ ప్రైవేట్ విద్యాసంస్థలు అక్రమాలు చేయాలన్నా ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఉన్న అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్స్ ప్రమేయం, సహకారం అవసరమవుతుంది. కనుక ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో ఉన్న అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్స్, ఎంట్రపెన్యూర్స్ భాగస్వామ్యంగా అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి. వీరి ఫలితంగా దేశ భవిష్యత్తును నిర్మించే విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా అవుతున్నాయి. దేశంలో సుమారుగా 23,33,297 మంది ఇంటర్మీడియేట్ చివరి సంవత్సరం చదువుతున్న, పూర్తయిన విద్యార్థులు భారతదేశాన్ని ఆరోగ్య భద్రత కలిగిన దేశంగా చేయాలన్న సంకల్పంతో నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్ రాస్తే పేపర్ లీక్ అయినది అని అహర్నిశలు శ్రమించి పరీక్షలు రాసిన విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారు.యూనివర్సిటీగ్రాంట్స్ కమిషన్ నేషనల్ ఎలిజిబిలిటీ పరీక్ష దేశవ్యాప్తంగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్, జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అడ్మిషన్, అర్హత కోసం జూన్‌లో 11,21,225 మంది పరీక్ష రాస్తే రాసిన రోజే ఆ పరీక్ష రద్దయినది. తదుపరి నీట్ పిజీ పరీక్ష కూడా వాయిదా పడింది. ఈ పరీక్షలన్నీ 2017లో స్థాపించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా నిర్వహిస్తున్నారు. ఈ ప్రశ్నపత్రాల లీకులకు బాధ్యత వహించవలసిన నేషనల్ టెస్టింట్ ఏజెన్సీ ఛైర్మన్‌ను లీకుల వ్యవహారాలపై హైపవర్ కమిటీ ఛైర్మన్‌గా నియమించడం కొసమెరుపు.ఇది ఎన్నో ఆలోచనలకు దారి తీస్తుంది. ఇండియా టుడే ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ ప్రకారం 2019నుండి భారతదేశంలోని 19 రాష్ట్రాలలో కనీసం 64 ప్రధాన పరీక్ష ప్రశ్నాపత్రాలు అయినట్లు నిర్ధారించారు. వీటి వల్ల 1.7 కోట్ల మంది విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. రకరకాల విద్యార్హతలు కలిగిన నకిలీ ధృవీకరణ పత్రాల స్కాం నిత్యం వెలుగులోనికి వస్తూనే ఉంటాయి. తెలంగాణలో 2014 నుండి ఇప్పటి వరకు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన 15 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయినవి. ఆంధ్రప్రదేశ్‌లో 2022లో 10వ తరగతి పరీక్షాపత్రాలు లీక్ అయినప్పటికీ కాంపిటేటివ్ ప్రశ్నప్రతాలు మాత్రం లీక్ కాలేదు. దానికి ప్రధాన కారణం 2014తర్వాత ఉద్యో నియామకాల ప్రకటనలు లేకపోవడం ప్రభుత్వ సంస్థల్లో కూడా పొరుగు



సేవలు, కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు జరుపుకుంటూ ఉద్యోగులను ఆధునిక బానిసలుగా మార్చి శ్రమదోపిడీ చేసే కొత్త అవినీతి వ్యవస్థను పాటిస్తున్నారు. ఈ పేపర్ లీకుల వెనుక వందల కోట్ల కుంభకోణాలు దాగి ఉన్నవి. వీటిని సంపద కలిగిన కుటుంబాల పిల్లల కోసం చేస్తున్నట్లు ఉన్నది. ప్రస్తుతం చిన్నారుల పాఠ్యపుస్తకాలలో సైన్స్‌కు వ్యతిరేకంగా నిరూపణ కానీ మత గ్రంథాలను పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టడం కూడా అతిపెద్ద అవినీతిగా భావించవచ్చు. దీనిలో కూడా అకాడమిక్ పరిశోధకులు, అడ్మినిస్ట్రేటర్స్ పాత్ర ఉంటుంది. ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ, బిజినెస్ స్టాండర్డ్ ప్రచురించిన గణాంకాల ప్రకారం దేశంలో నల్లధనాన్ని ఉత్పత్తి చేస్తున్న వాటిలో ఎలక్షన్ ఫండింగ్, ఫార్మాసిటికల్ రంగం, రియల్ ఎస్టేట్ సరసన విద్యారంగం కూడా చేరింది అంటే విద్యావ్యవస్థలో అవినీతిని మనం అంచనా వేయవచ్చు. ప్రస్తుతం రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్స్ రాజకీయ పలుకుబడులతో ప్రవేశించి ప్రభుత్వ అండదండలతో ఇష్టారాజ్యంగా చట్ట వ్యతిరేకంగా నియామకాలు, భవన నిర్మాణాలు, రూల్స్‌కి వ్యతిరేకంగా వారి వర్గం వారికి మేలు జరిగే విధంగా పనులు చేస్తూ అంతులేనిఅదుపులేని అవినీతిచేసి కోట్లుగడిస్తున్నారు. ప్రభుత్వాలు మారిన తర్వాత వీరి పదవులు కూడా పోతున్నాయి.కానీపదవిలో ఉండగా సంపాదించిన అక్రమ సంపాదనతో రాజకీయ రంగ ప్రవేశంచేసి విద్యావ్యవస్థలో తాము చేసిన అవినీతిని తమకున్న రాజకీయ అధికారంతో మాఫీ చేసుకుంటున్నారు. విద్యారంగంలో మరీ ముఖ్యంగా విశ్వవిద్యాలయంలో అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్స్‌గా ఉండి ఎన్నో అవినీతి కార్యక్రమాలు చేసినప్పటికీ ఏ అధికారిని కూడా శిక్షించిన దాఖలాలు లేవు.అందుకే వీరి చట్టవ్యతిరేక కార్యక్రమాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. అదేవిధంగా పారిశ్రామికవేత్తలు, శ్రామికుల శ్రమదోపిడీ చేసి సంపాదించిన మిగులు లాభాలతో రాజకీయాలలో ప్రవేశించి, అవినీతిని ప్రశ్నించకుండా కప్పిపుచ్చుకుంటున్నారు. ప్రస్తుతం మన సమాజంలో ఒక వ్యక్తి అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్స్ లేదా ఎంట్రపెన్యూర్, రాజకీయ నాయకుడు, పారిశ్రామికవేత్తగా మూడు పాత్రలలో ఒక్కటే చెలామణి అవుతూ ఈ తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతిని శుద్ధి చేసుకుంటున్నారు. ఒక దేశాన్ని సర్వనాశనం చేయాలంటే మిస్సైల్స్ కానీ ఆటంబాంబులు కానీ అవసరం లేదు.నాసిరకం విద్య,విద్యార్థులను పరీక్షల్లో కాపీ కొట్టడం లాంటి విధానాన్ని ప్రోత్సహిస్తే చాలు. భవిష్యత్తులో ఆ దేశం దానంతట అదే నాశనమైపోతుంది. అలా చదివిన డాక్టర్స్ చేతిలో రోగులు చనిపోతారు.అలా చదివిన ఇంజనీర్స్ చేతిలో కట్టడాలు కూలిపోతాయి. అలా చదివిన ఆర్థికవేత్తల చేతిలో ద్రవ్యం నష్టపోతుంది. అలా చదివిన సంఘసంస్కర్తల చేతిలోమానవత్వం మంట కలిసిపోతుంది. అలా చదివిన న్యాయమూర్తుల చేతిలో న్యాయం అన్యాయంగా మారిపోతుంది. ఏ దేశంలో విద్య నాశనం అవుతుందో ఆ దేశం పతనావస్థకు చేరుకుంటుంది.విద్య విజ్ఞానం కోసమే కానీ వ్యాపారం కోసం కాదు. అదే విధంగా విద్యావ్యవస్థలో చాలా మంది అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్స్, ఎడ్యుకేషనల్ ఎంటర్ప్యూర్స్ నిజాయితీగా పనిచేసేవారు కూడా ఉన్నారు. ప్రస్తుతం చట్టప్రకారం పని చేయడం కూడా చాలా కఠినమైనటువంటి ప్రక్రియగా ఉన్నది. ఎందుకంటే ఒకపక్క రాజకీయ ఒత్తిడిలు మరొకపక్క అవినీతిపరమైనటువంటి విధానాలు వీటి నుండి నిజాయితీగా పనిచేసే విద్యావేత్తలను అడ్మినిస్ట్రేటర్స్‌ను ఎంటర్ప్రెన్యూర్స్‌ను రక్షించుకోవాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాల మీద సమాజం మీద ఉన్నది. ఎందుకంటే వీరు సమాజహితం కోసం పనిచేసే మేధావులు. భవిష్యత్తు తరాల కోసం వీరికి రక్షణ కల్పించడం మన బాధ్యత. కావున అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్, ఎంటర్ప్యూర్స్ (రెగ్యులేషన్, ప్రొహిబిషన్) చట్టం తక్షణమే తీసుకువచ్చి పతనమవుతున్న విద్యావ్యవస్థను కాపాడటానికి, అవినీతి, అక్రమాలు, చట్ట వ్యతిరేకత, రాజ్యాంగ వ్యతిరేక కార్యక్రమాలు చేసేవారిని చట్ట ప్రకారం శిక్షించాలి. చట్టప్రకారం బాధ్యతగా పనిచేస్తున్న వారికి రక్షణ కల్పించి విద్యావ్యవస్థ ప్రమాణాలు, నైతిక విలువలు పెరిగే విధంగా పెంపొందించి అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే విధంగా విద్యావ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలి. ●

# తెలుగు నేల మీద కునారిల్లుతున్న తెలుగు పాలన

**ఒబ్బిని సన్యాసిరావు**

ఈ ప్రపంచం అన్ని రంగాల్లో సర్వ అనార్థలతో కునారిల్లుతుంది. మనిషి అస్తిత్వ వాస్తవాలపై కనీస ఇంగితం కూడా చూపించకుండా, అన్ని విధాలా ప్రజల జీవన మనుగడని దెబ్బతీసే విధానాలే సర్వే సర్వత్రా వ్యాపార ప్రపంచంగా మారిన వ్యవస్థలో రాజకీయంగా అమలు చేయబడుతున్నాయి. ఈ కోవకి చెందిన అంశమే మన మాతృభాష తెలుగు దీనావస్థ. ఇప్పటికే యునెస్కో భాషల గుండె చప్పుళ్ళు పసిగట్టి ప్రకటించిన అల్పాయువు కలిగిన భాషల పట్టికలో తెలుగు కూడా చేరిపోయింది. 'మనదేశంలో కూడా మన తెలుగు స్థానం రెండు నుంచి నాలుగికి దిగజారిపోయింది. మాతృభాషలు జ్ఞానాన్ని ప్రోది చేసి బతకడం నేర్పిస్తాయి. తెలుగు ఉపాధ్యాయులు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస గురువులు. ఇలా ఎన్నో భాషా సంస్కృతులకి సంబంధించిన విజ్ఞుల నిర్వచనాలు గాలిలో కలిపేస్తున్నారు. తెలుగుభాష ఎన్నికల అంశంగా కూడా మారిన విషయం మనందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన పార్టీలు మనసా, వాచా, కర్మణా, తెలుగుని పాలనా భాషగా, బోధనా భాషగా అమలు చేయాలి. ప్రభుత్వాలదే పైచేయి అవ్వాలి గాని, కార్పొరేట్‌లది పైచేయి అవకూడదు. ప్రభుత్వ పాఠశాలలు కాని, ప్రైవేట్ పాఠశాలలు గాని ప్రభుత్వ ఆధీనంలోనే చట్టాలకు లోబడేఉండాలి. బాలల విద్యా హక్కు చట్టాల ప్రకారం మాతృభాషల్లోనే బోధన జరిగేటట్టు చూడాలి. విద్యావ్యవస్థ మొత్తం వ్యాపారమైపోయింది. చదువు మెరుగైన జీవితాలకి చుక్కాని అంటూనే దాన్ని పోషించడంలో చులకన చూపిస్తున్నారు.సరిపడా వసతులు కల్పించబడవు. తగినంత మంది ఉపాధ్యాయులు ఉండరు. చదువు కూడా సహజసంపదల కన్నా అధికప్రాముఖ్యం గల సహజ సంపద.ఒపక్క ప్రాంతీయ భాషల్లో ఉన్నత చదువుల బోధనకి శ్రీకారం జరుగుతున్నా మన తెలుగు నేల మీదమాత్రం దాని నామ రూపాలు లేకుండా, ఉనికికే ప్రమాదం వచ్చేటట్టు కార్యకలాపాలు సాగుతున్నాయి. తెల్లవారిన దగ్గర్నుంచి పరస్పర ఆర్థిక నేరాల అవినీతి ఆరోపణలు, దూషణలతోనే కాలం గడుస్తుంది.ఇటు చూస్తే విశ్వవిద్యాలయాల స్థాయిలోనూ తెలుగు భాష పట్టింపూ ఏ మాత్రం జరగడం లేదు. అలాగే సాహితీరంగంలో కూడా ఆదిశగా ఆలోచనలే జరగడంలేదు. తెలుగు ప్రజలుతెలుగు పాలన కోరుకుంటున్నారు. ప్రపంచీకరణ మూలంగా అన్నీవ్యవస్థలు అసత్యాలతో నిండిపోయి అక్రమార్జనే ప్రథమార్థంగా భావిస్తున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్టి చెందాలన్నా, దేశసమగ్రత కాపాడాలన్నా,సమైక్యత పెంపొందాలన్నా, అభివృద్ధిసాధించబడాలన్నా ప్రజల భాషలలోనే పరిపాలన సాగాలి.సచివాలయం మొదలు, సమితి కార్యాలయం వరకు అన్నీ స్థాయిలలో ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో తక్షణం తెలుగు ఏకైకఅధికార భాషగా పరిగణించబడి తెలుగుభాషలోనే రాష్ట్రప్రభుత్వ పాలన సాగాలి. దిగువ న్యాయస్థానాలు మొదలు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వరకు అన్నీ స్థాయిల్లో తెలుగు భాషలోనే కార్యకలాపాలు జరగాలి. ప్రాథమిక పాఠశాలలు మొదలు, విశ్వవిద్యాలయాల వరకు అన్నీ స్థాయిలలో తెలుగుభాషే బోధనా భాషగాగుర్తించబడాలి.ఇంకా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలి. ●

# ప్రజావాక్కు



### జగన్ రహస్య అజెండా!

రెండువేల పదహారవ సంవత్సరంలో విశాఖలో రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తల సదస్సు నిర్వహిస్తున్న సందర్భంలో కాపులకు రిజర్వేషన్ కావాలన్న ఆందోళన ముసుగులో తునిలోవిధ్వంసం సృష్టించి రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలను తగులబెట్టి రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవన్న దుష్ప్రచారం చేశారు. వై.ఎస్.జగన్.మరల అధికారం కోల్పోవడంతో పాతవికృత విన్యాసాలకు తెరతీశారు.అధికారంలో కొనసాగిన అయిదు సంవత్సరాల్లో రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు. పరిశ్రమలు లేవు. యువతకు ఉపాధి లేదు. ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోగా రౌడీలను,అసాంఘిక శక్తులను చేరదీసి అరాచక పాలనకొనసాగించారు. ఈనేపథ్యంలో వినుకొండలో ఇద్దరు నేరగాళ్ల మధ్య తలెత్తిన వివాదం హత్యకు దారి తీస్తే, దీన్ని సాకుగా చూపి రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవన్న దుష్ప్రచారానికి దిగజారారు. ప్రజలు బుద్ధి చెప్పినా ఆయన ఎంజెడా మారలేదు. ప్రజలు ఇటువంటి ఉన్మాదుల వికృత చేష్టలను గట్టిగా ప్రతిఘటించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అందరికి న్యాయం చేయాలి

కేంద్రప్రభుత్వం త్వరలో పూర్తిస్థాయి బడ్జెట్‌ని ప్రవేశపెట్టింది. ఉద్యోగుల జీతభత్యాలు, సర్వీస్ నియమాలు ఎంతో కాలంగా వాయిదా వేస్తున్నా ఎన్నోపెండింగ్ సమస్యలు ముందున్నాయి. పిల్లలనిరుద్యోగంతో, ఆర్థికఒత్తిడితో ఉద్యోగులు సతమతమవుతున్నారు.కుమార్తెలవివాహాలు చేయలేకపోతున్నారు. వీటికితోడు వైద్యంకోసం ఖర్చు విపరీతంగా పెరిగింది. రాయితీ ఉన్నా దాన్ని పూర్తిగా పొందలేకపోతున్నారు. పింఛనుదార్ల పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. ఇప్పటికీ వారిపై నిరుద్యోగులు భారం ఉంది.అందరికి న్యాయం జరగాలి.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

### రాయితీలపై విత్తనాల సరఫరా చేయాలి

రాష్ట్రంలో ప్రతిపంటకి సోకుతున్న గులాబిపురుగు విజృంభించి పంట దిగుబడి బాగా పడిపోతున్నది.ఈ చీద నివారణకు మందు మార్కెట్లో దొరికేవి పనిచేయక కొత్త నష్టం వస్తోంది.ఇది కేంద్ర వ్యవసాయ పరిశోధన సంస్థలు కృషి వల్ల సాధ్యం కావొచ్చు.రాయితీపై పత్తి విత్తనాలను అందచేస్తే చాలా మెరుగవుతుంది.

-కె.రామకృష్ణ సూర్యాపేట జిల్లా

### రైళ్లలో రాయితీలు పునరుద్ధరించాలి

కరోనా కలంలో సీనియర్ సిటిజన్లకు రైళ్లలో మగవాళ్లకు నలభై శాతం, ఆడవారికి ఎనభైశాతం ఇచ్చిన రాయితీలు తీసివేయడం జరిగింది. కరోనా పోయిన తర్వాత తిరిగి ఇవ్వటం జరుగుతుందని కేంద్రప్రభుత్వం వాగ్దానం చేసింది. కానీ ఇంతవరకు అడిగినా ఆ ఊసేఎత్తటం లేదు. ఛార్జీలు ఎక్కువగా ఉన్నందున చాలా మంది బీదాబిక్కి, మధ్యతరగతి వృద్ధులు దూరప్రాంతాల వారు ప్రయాణాలు అర్జెంటయినా మానుకోవాల్సి వస్తోంది. దయచేసి ఈ 2024 బడ్జెట్ రూపకల్పనలోనైనా రైళ్లలో గతంలో ఇచ్చిన రాయితీలు పునరుద్ధరించాలి.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

### పేదలకు ఇళ్ల పంపిణీ ఎప్పుడు?

చింతకుంట, ఆరెపల్లి, కమానపూర్, బహుపేట, ఎలగందుల డబుల్ బ్రెడూం ఇండ్ల తాళాలు వేసినవి పగులగొట్టి వేరే వాళ్ల అక్రమంగా ప్రవేశించారు.కొన్నిఇండ్ల కిటికీలను దొంగిలించారు. ఈ ఇండ్లు పేదవారికి ఎప్పుడు కేటాయిస్తారని బీద ప్రజలు కళ్లల్లో ఒత్తులు వేసుకొని తమకు ఇండ్లు కేటాయించాలని ఎదురుచూస్తున్నారు. ఇండ్లునిర్మించి ఐదేళ్ల అవుతున్నా లబ్ధిదారులకు ఎందుకు ఇవ్వడం లేదని అనోటా, ఈనోటా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచినా ఇప్పటివరకు ఇండ్ల పంపిణీ చేయడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు.తెలంగాణరాష్ట్రంలో ఏర్పడిననూతన కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ ఇండ్లు కేటాయించాలని ప్రజలకు ఇండ్ల ప్రవేశం కల్పించాలని కోరుతున్నారు.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్‌జిల్లా

### నాడు వాదులాటలు నేడు కొట్లాటలు

గత చట్టసభలో నాటి నాయకులు సమస్యలపై పరస్పరం వాదులాడుకునే వారు. అధికార పక్షంపై ప్రతిపక్షం మాటల యుద్ధం చేసేది.ప్రతిపక్షానికి అధికారపక్షం అంతే రీతిన సమాధానం ఇచ్చేది. ఇది ఒకప్పటి మాట. మరి నేడు అధికార, ప్రతిపక్ష సభ్యులు మాటలు మానేసి, కొట్లాటకు కాలుదువ్వుతున్న పరిస్థితులు దాపురించాయి. ఇక దూషణలైతే మామూలే. నేటి రాజకీయ నాయకుల వ్యవహారశైలి చూసి పార్టీల కార్యకర్తలేగాదు, ప్రజలు కూడా విస్తుపోతున్నారు. ఇప్పటి మన నేతలు నాటి నాయకుల ప్రవర్తనా శైలిని ఆదర్శంగా తీసుకుంటే రాజకీయాల్లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.

-పి.తులసీమోహన్ తాతినేని, గుంటూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..**


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అమెరికాలోనూ భారత సంతతికే అగ్రతాంబూలం!



రావులపాటి సీతారాంరావు

అమెరికా అధ్యక్ష ఎన్నిక నుంచి ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ వైదొలగక తప్పనిపరిస్థితి ఏర్పడింది. 81 సంవత్సరాల వయసులో ఉన్న ఆయన ఆరోగ్య పరిస్థితి అయోమయంగా ఉండడంతో డెమాక్రటిక్ పార్టీ వారే బైడెన్ తప్పుకోవాలని బాహాటంగా కోరటం అందరికీ తెలిసిందే. అధ్యక్ష ఎన్నికల నుంచి తప్పుకోవాలంటే, నేను అనారోగ్యం బారిన పడటమో, రైలు ఢీకొని చనిపోవటమో జరగాలి అంటూ నిన్నమొన్నటి వరకూ భీష్మించుకున్న బైడెన్ ఒక్కసారిగా మనసు మార్చుకోక తప్పలేదు. ఆదివారం నాడు తాను పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. డెమాక్రాట్ సీనియర్ల ఒత్తిడిని గౌరవిస్తున్నానని కూడా ఆ ప్రకటనలో తెలిపారు. జాతినుద్దేశించి ఈవారం చివరన ప్రసంగించనున్నట్లు కూడా అమెరికన్ ప్రజలనుద్దేశించి తెల్పారు. డొనాల్డ్ ట్రంప్ పూర్వం అధ్యక్షుడు రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థితో జరుగుతున్న డిబేట్లలో బైడెన్ పేలవమైన పోటీ ఇవ్వటమే కాకుండా పొంతనలేని విధంగా మాటలతోపాటుచేతలు కూడా ప్రదర్శించడంతో బలవంతుడైన అభ్యర్థిగా పరిగణింపబడ్డ బైడెన్ ఒక్కసారిగా బలహీనుడిగా మారిపోవటమే కాకుండా ట్రంప్ మీద జరిగిన హత్యాప్రయత్నం తర్వాత ఏ మాత్రం పోటీ ఇవ్వలేని అశక్తుడైన అభ్యర్థిగా ప్రజలూ,అతని పార్టీ వారూ పరిగణించసాగారు. అందుకే ఆయనకు 'బై బైడెన్'అని అనాల్సి వచ్చింది. బైడెన్ తనప్రకటనలో మాత్రం జనవరి 2025 వరకు అంటే తన పదవి ముగిసేంతవరకూ అధ్యక్ష పదవిలోనే కొనసాగుతానని స్పష్టపరిచారు. బైడెన్ తన ఎక్స్ ఖాతాలో ఇచ్చిన ప్రకటనను బైడెన్ ఇచ్చిన ప్రకటనగానే వైట్‌హౌస్ ధృవీకరించింది.అధ్యక్షుని ఎన్నికలు దగ్గర పడుతున్నవేళ ఈ విధంగా అధ్యక్ష అభ్యర్థి ఎన్నికల నుంచి తప్పుకోవటం జరగలేదు. ఒకేఒక సంఘటన ఈ సందర్భంగా చాలామందికి స్ఫూరిస్తున్నది. వియత్నాం యుద్ధం జరుగుతున్నప్పుడు అప్పటి ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్ 1968 మార్చిలో తాను మరొకసారి ఎన్నికలలో పోటీచేయనని ప్రకటించారు. అదొక్కటే ఈ విధమైన అనుభవాన్ని అమెరికన్ ప్రజలకు గుర్తుకు తెచ్చే అరుదైన సంఘటన. 52 యేళ్ల బైడెన్ రాజకీయ జీవితానికి ఈ విధంగా ముగింపు రావటం ఆశ్చర్యకరమైన విషయంగా చరిత్రలో ఈవిధంగా మిగిలిపోతుంది. జూన్ 27న ట్రంప్‌తో జరిగిన డిబేట్‌లో బైడెన్ ఘోరంగా తడబడ్డారు. ఆసక్తిగా అందరూ గమనిస్తున్న ఆ చర్చలో ట్రంప్‌దే పైచేయి అయింది. ఆ తరువాత జరిగిన డిబేట్లలో బైడెన్ తడబాట్లు ఎక్కువయ్యాయి. తప్పులు డిబేట్లలో దొర్లటం పెచ్చుమీరాయి.ట్రంప్ ఎన్ని అసందర్భ వాదనలు వినిపించినా బైడెన్ తిప్పికొట్టలేకపోయారు. మానసికంగా స్థిరత్వం లోపిస్తున్నదని, నరాల సమస్యతో బాధపడుతున్నారని సొంత పార్టీ వారే విమర్శలు మొదలుపెట్టారు. బైడెన్ పరిస్థితి డిబేట్లలో అగమ్యగోచరంగా మారింది. ఒక సమావేశంలో ట్రంప్‌ను ఉపాధ్యక్షుడని అన్నారు. బ్యాలెట్ ఫైట్ బదులుగా బాటిల్ ఫైట్ అని మరో డిబేట్‌లోఅందరూ నవ్వే విధంగా తడబడ్డారు. ఈ తడబాట్లతో తప్పుల తడకలతో ఆయన అధ్యక్ష రేసులో ఉంటే ఓటమిఖాయం అనిడెమాక్రటిక్ పార్టీ నేతలు డీలాపడ్డారు. అటు తర్వాత బైడెన్ రేసు నుంచి తప్పుకోవాలని ఒత్తిడి పెంచసాగారు.



పూర్వాధ్యక్షుడు ఒబామా ఈ ఒత్తిడి తేవడంతో డెమాక్రాట్ సెనేట్ మెజార్టీ లీడర్ చక్షు మోర్, హౌస్ లీడర్ హకీమ్ డొఫ్రీస్ గట్టిగా ముందడుగు వేశారు. ఒకరు కాదు ఇద్దరు కాదు 30 మంది కాంగ్రెసు సభ్యులు అదే అభిప్రాయాన్ని పదేపదేపార్టీ కార్యకర్తల ముందు ప్రజల ముందు పంచుకోసాగారు. విస్తృతంగా బైడెన్ తప్పుకోక తప్పదు అనే అభిప్రాయం ఎల్లెడెలా బహిర్గతమైంది. దీంతో బైడెన్ తలొగ్గక తప్పలేదు. బైడెన్ రేస్‌నుంచి తప్పుకుంటూ భారతీయులకు ఒక తీయనికబురు అంత తడబాటులోనూ అమెరికన్ ప్రజలతో పాటు అందించారు. అధ్యక్ష పదవికి అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ అభ్యర్థిత్వానికి మద్దతిస్తానని చెప్పారు.అయితే అది ఆయన అభిప్రాయం మాత్రమే. అభ్యర్థిగా ఎవరు ఉండాలనేది పార్టీ డెమాక్రట్లందరూ కలిసి తీసుకోవాల్సిన నిర్ణయం. ఆమె అభ్యర్థిత్వాన్ని అంత తేలికగా పార్టీలోని వారు ఒప్పుకోకపోవచ్చు. ఇప్పటికే కొందరు డెమాక్రాట్‌లు బహిరం గంగానే వ్యతిరేకిస్తున్నారు. బైడెన్‌ను వ్యతిరేకించడం కమలా హారిస్‌ను ఒప్పుకోవడానికి కాదన్నట్లుగా ప్రకటనలు ఇస్తున్నారు.ఎవరు అభ్యర్థిగా ఉండాలన్నది అమెరికాలో పార్టీలు, ప్రిమరీలు, కాకస్‌లు తేలుస్తాయి.బ్యాలెట్ ద్వారా జరిపే ఓటింగ్‌ను ప్రైమరీలు,కాకస్ చర్చల ద్వారా జరిపే ఓటింగ్‌ను నిర్ణయిస్తాయి. డెమాక్రటిక్ సభ్యులలో అధిక మద్దతు ఎవరికి ఉందో ప్రైమరీలు కాకస్‌ల ద్వారా తేలిపోతుంది. తర్వాత పార్టీ జరిపే జాతీయస్థాయిలో అత్యధికులు ఒప్పుకున్నఅభ్యర్థి పేరు ప్రకటించబడుతుంది. ఆగస్టు 19న జాతీయ సదస్సు జరుగుతుంది. ఇదివరకటి నిర్ణయం ఇప్పుడు మార్చుకోవాల్సిన అవసరం డెమాక్రటిక్ పార్టీకి వచ్చింది. అందువల్ల సమయం తక్కువగా ఉండే పరిస్థితి ఏర్పడటంతో అన్ని రాష్ట్రాలలో ప్రైమరీలు నిర్వహించడం సాధ్యంకాదు. కొన్ని రాష్ట్రాలలో ఇప్పటికే ఈసందర్భంగా చర్చలు జరుపుతున్నట్లుగా డెమాక్రాట్లు చెబుతున్నారు. మిషిగన్ గవర్నర్ గ్రెచెన్ విట్మర్, క్యాలిఫోర్నియా గవర్నర్ గవిన్‌న్యూసమ్ అభ్యర్థిత్వ పోటీలో ఉన్నారని చెప్పుకుంటున్నారు. ఉపాధ్యక్షురాలిగా, మంచి పేరు తెచ్చుకున్న కమలాహారిస్‌ను పక్కనపెట్టిమరొక అభ్యర్థిని రేసులో ఉంచుతారా అన్న అనుమానం కూడా ఉంది. చాలా మంది డెమాక్రట్ల మద్దతు ఆమెకే ఉందన్న అభిప్రాయం కూడా వినపడుతున్నది. కమలాహారిస్ రేసులో ముందున్నది అని ఎక్కువ మంది అనుకుంటున్నారన్న వార్త కూడా అమెరికా నుంచి బయటకు పొక్కింది. మిషెల్ ఒబామా పేరు కూడా వినపడుతుండటంతో కమలాహారిస్‌కు అభ్యర్థిత్వం దక్కుతుందా అన్న సందేహం కూడా కొందరిలో పొడచూపుతున్నది. అంతిమంగా ఎవరు ఎంపిక కాబోతున్నారో ఆగస్టు 19న జరిగే జాతీయ సదస్సులో బహిర్గతమవుతుంది. అమెరికాలో భారతీయ మూలాలు కలిగిన మహిళ అధ్యక్ష పదవికి పోటీలోఉంటేబ్రిటిష్ మాజీ ప్రధాని రిషీసునాక్ ఎంపికతో పోల్చదగ్గ చారిత్రక అంశంగా మిగిలిపోతుంది. నిజంగానే కమలాహారిస్ ఎన్నికలలో విజయం పొందుతే,భారతీయులకు అంతకంటే గొప్పవరం ఈ దశాబ్దకాలంలో మరొకటి ఉండదేమో. ఏదిఏమైతేనేం అత్యంత బలమైన దేశంగా పేరు పొందిన యు.యస్.ఏకు కూడా అనుకోని కష్టాలు ఈ విధంగా రావటం ఎవరూ ఊహించని విషయం. దేశాల చరిత్రలలో సంభవించే విషయాలు విభ్రమం కలిపే విధంగా కొన్నిసార్లు జరుగుతాయి. కొన్ని దశాబ్దాలకిందట అమెరికాలో భారతీయ మూలాలుకలిగినమహిళ అధ్యక్ష స్థానానికి పోటీపడే అవకాశం వస్తుందని ఎవరైనా ఉంటే నవ్వుల పాలయ్యే పరిస్థితి వారికి ఉండేది. భారత సంతతి అన్నిరంగాలలో అంతర్జాతీయ స్థాయిలో దూసుకొనిపోవడం ఒక ఎత్తయితే రాజకీయంగా కూడా తమ విలక్షణ స్థానాన్ని నిరూపించుకొనే దశకు చేరిందను కోవడం ఇతర దేశవాసులందుకోలేని మరొకఎత్తుగా చెప్పుకోక తప్పదు. ●



మంగళవారం పార్లమెంటు వెలుపల ఆర్థిక శాఖ అధికారులతో కలిసి బడ్జెట్‌ను చూపుతున్న మంత్రి నిర్మలా సీతారామన్

# రికార్డులు సృష్టించిన సీతారామన్

## వరుసగా ఏడుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి

**న్యూఢిల్లీ, జులై 23:** సార్వత్రిక ఎన్నికల తర్వాత మోడీ సర్కార్ తొలి బడ్జెటత్‌ను మంగళవారం ప్రవేశపెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25కు సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో చదివి వినిపించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 8 నెలల కాలానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నిర్మలమ్మ పలు రికార్డులను బ్రేక్ చేశారు. వరుసగా ఏడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. ఆరుసార్లు లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపట్టిన మాజీ ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయ్ రికార్డును బ్రేక్ చేశారు.

ఇక చరిత్రలో సుదీర్ఘమైన బడ్జెట్ ప్రసంగాలు చేసిన మంత్రుల జాబితాలో ప్రముఖంగా నిలిచిన నిర్మలమ్మ.. ఈసారి తక్కువ సమయం లోనే తన ప్రసంగాన్ని ముగించారు. కేవలం 85 నిమిషాలు మాత్రమే బడ్జెట్‌ను చదివి వినిపించారు. ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించిన నిర్మలమ్మ గం. 12.25లకు ప్రసంగాన్ని ముగించారు.

ఇప్పటివరకూ నిర్మలమ్మ బడ్జెట్ ప్రసంగాల్లో అతి తక్కువ బడ్జెట్ ప్రసంగంగా నిలిచింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ యేడాది ఫిబ్రవరిలో కేంద్రం మధ్యంతర బడ్జెట్ ప్రవేశపట్టిన విషయం తెలిసిందే. ఆ సమయంలో నిర్మలమ్మ కేవలం 56 నిమిషాలు మాత్రమే ప్రసంగించారు. నిర్మలమ్మ బడ్జెట్ ప్రసంగాల్లో కల్లా ఇదే అతి చిన్నది. ఆ తర్వాత మంగళవారం ప్రసంగమే.

ఇక ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రిగా, అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలమ్మకు రికార్డు ఉంది. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో 2020లో చేసిన బడ్జెట్ ప్రసంగం అత్యంత సుదీర్ఘమైనది.

అప్పుడు ఆమె ఏకంగా 2 గంటల 40 నిమిషాల పాటు సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసి రికార్డు సృష్టించారు. బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటి వరకూ సుదీర్ఘ ప్రసం గంగా కొనసాగుతోంది. ఆ బడ్జెట్‌లోని కీలక ప్రకటనల్లో కొత్త ఆదాయపు పన్ను శ్లాబులు, ఎల్‌ఐసిఐపిఒ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, ఉద్యోగాలపై ఆమె సుదీర్ఘ ప్రసంగం చేశారు.

బడ్జెట్ తొలిసారి ప్రవేశట్టిన 2019లో ఆమె ప్రసంగం 2 గంటల 17 నిమిషాల పాటు సాగింది. ఇది రెండో అతిపెద్ద బడ్జెట్ ప్రసంగం. ఆ యేడాది కేంద్ర బడ్జెట్‌ను తొలిసారిగా పూర్తి స్థాయిలో నిర్మలమ్మ ప్రవేశపెట్టారు. ఇక గతేడాది 87 నిమిషాల బడ్జెట్ ప్రసంగం చేశారు. గతేడాదితో పోలిస్తే తాజా బడ్జెట్ ప్రసంగం రెండు నిమిషాలు తక్కువ.

**ఏడోసారి బడ్జెట్.. రికార్డు బ్రేక్ చేసిన నిర్మలమ్మ**

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మాలా సీతారామన్ రికార్డు సృష్టించారు. వరుసగా ఏడవసారి బడ్జెట్‌ను సమర్పించి.. రికార్డు నెలకొల్పారు. ఇప్పటివరకు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఆరు వార్షిక బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన రికార్డు నమోదైంది. 1959-64 మధ్య ఐదు పూర్తిస్థాయి బడ్జెట్లు, ఒక తాత్కాలిక బడ్జెట్‌ను మొరార్జీ దేశాయ్ ప్రవేశపెట్టారు.

కాగా, మోడీ తొలి విడత మంత్రివర్గంలో (2014) పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రిగా నిర్మాలా సీతారామన్ బాధ్యతలు చేపట్టారు. 2017లో కీలకమైన రక్షణ శాఖ బాధ్యతలు ఆమెకు అప్పగించారు. ఆ తర్వాత 2019లో రెండోసారి ప్రధాని మోడీ ఎన్నికైన తర్వాత ఏర్పాటైన కేంద్రంమంత్రివర్గంలోనూ చోటు దక్కించుకున్న నిర్మాలా సీతారామన్‌కు అత్యంత కీలకమైన ఆర్థిక శాఖను మోడీ అప్పగించారు. నాటి నుంచి దేశీయ ఆర్థిక రంగంలో మలి విడత ఆర్థిక సంస్కరణలను పరుగులెత్తించారు. కేంద్ర మంత్రివర్గంలో మూడోసారి వరుసగా చోటు దక్కించుకున్న ఏకైక మహిళా నాయకురాలిగా నిర్మలా సీతారామన్ రికార్డు నెలకొల్పారు.



## నిర్మలమ్మ 'బడ్జెట్' శారీస్.. చీరెచీరెకో ప్రత్యేకత!

**న్యూఢిల్లీ, జులై 23:**ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటాయింపులపై నే కాదు. ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ధరించే చీరెలపైనే అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంటుంది. దేశసంస్కృతి సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా, హుందాతనాన్ని ద్విగుణీకృతం చేసేలా ఆమె ఎంచుకునే చీరెలంటే ఎంతో మంది మహిళలకు ఆసక్తి. ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ఎక్కువగా చేనేత చీరెలకే ప్రాధాన్యమిస్తోన్న నిర్మలమ్మఏటా బడ్జెట్ రోజున ఎంచుకునే చీరెలకు ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. తాజాగా బడ్జెట్ వేళ అలాంటి ఓ ప్రత్యేకమైన చీరలోనే దర్శనమిచ్చారు. ఈ సారి చీరెలపై తనకున్న మక్కువను చాటుకున్నారు.

2019లో తొలిసారి ఆర్థికమంత్రిగా పగ్గాలు చేపట్టాక ప్రవేశ పెట్టి తొలిబడ్జెట్ కోసం ఏ ఏచీరెనైతే ఎంచుకున్నారో ఈ సారి కూడా అదే రకం శారీని ఎంచుకున్నారు.అదే 'మంగళగిరి' చేనేత చీరె. అయితే అప్పుడు గోల్డెన్ కడ్డీ బోర్డర్‌తో రూపొందిన గులాబీ రంగు చీరెను ఎంచుకున్న నిర్మలమ్మ.. ఈ సారి మెజెంటా బోర్డర్‌తో కూడి క్రీమ్ కలర్ శారీలో మెరిసారు. ఈ చీరపై గోల్డెన్ జరీతో రూపొందిన గళ్లు/చెక్స్ ఆకట్టుకుంటాయి. అలాగే బోర్డర్‌పై గోల్డెన్ జరీతో డిజైన్ చేసిన టెంపుల్ మోటిఫ్స్ చీరకు హుందాతనాన్ని, ట్రెడిషన్‌ని జోడించారు. ఈ చీరెను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంగళగిరి కళాకారులు రూపొందించారు.

# మూలధన వ్యయం రూ.11.11 లక్షల కోట్లు

## ప్రైవేటు పెట్టుబడులకు ప్రోత్సాహం



**న్యూఢిల్లీ, జులై 23:** మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం మరోసారి పెద్దపీట వేసింది. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో మాదిరిగానే 2024,25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లోనూ రూ.11.11 లక్షల కోట్లు మూలధన వ్యయాలకు కేటాయించింది. అలాగే, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రైవేటు పెట్టుబడులు ప్రోత్సహించేందుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ప్రభుత్వం ముందు ఇతర ప్రాధాన్యతలు ఉన్నా రాబోయే అయిదేళ్లలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేయాలని కేంద్రం నిర్ణయించిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఇందులో భాగంగా రూ.11,11,111కోట్లు మూలధన వ్యయా నికి వెచ్చిస్తున్నట్లు ప్రకటించారు. ఇది జిడిపిలో 3.4 శాతంతో సమానమని పేర్కొన్నారు. రాష్ట్రాలు తమ అభివృద్ధి ప్రణాళికలకు లోబడి మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించేలా కేంద్రంతరఫున ప్రోత్సాహం అందిస్తా మన్నారు. ఇందులో భాగంగా రూ.1.5 లక్షల కోట్లు వడ్డీ రహిత దీర్ఘకాలిక రుణ సదుపాయానాన్ని రాష్ట్రాలకు అందివ్వనున్నట్లు చెప్పారు. అలాగే, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించేందుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను ఏర్పాటు చేస్తామని, అందుకు అనుగుణంగా విధానాలు, నిబంధనలు రూపకల్పన చేస్తామని నిర్మలా సీతారామన్ చెప్పారు. పిఎం గ్రామ్ సడక్ యోజన నాలుగో దశకు తీసుకొస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు.


గ్రామీణ ప్రాంత రహదారులు, అస్సాం వరద నివారణ, సంబంధిత ప్రాజెక్టులకు దీనికింద సాయం అందిస్తామని తెలిపారు. మౌలిక సదుపాయాల మెరుగుకు వెచ్చించే మొత్తం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై కొన్ని రెట్ల ప్రభావం ఉంటుందని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు క్షీణించిన నేపథ్యంలో గడిచిన రెండేళ్లలో ఈ రంగంపై పెట్టుబడులను 30 శాతం కేంద్రం పెంచింది. ముఖ్యంగా కొవిడ్ తర్వాత దీనిపై దృష్టి సారించింది. 2020,21 ఆర్థిక సంవత్సరంలో రూ.4.39 లక్షల కోట్లుగా ఉన్న మూలధన వ్యయాన్ని ఆమరుసటి ఏడాదికి రూ.5.54లక్షల కోట్లకు కేంద్రం పెంచింది. 2022- 23లోమరో 35శాతంపెంచి 7.5 లక్షల కోట్లు చేర్చింది. ఆ తర్వాతి ఏడాది 37.4 శాతం పెంచి ఈ మొత్తాన్ని పెంచి రూ.10 లక్షల కోట్లు ప్రత్యేకించింది. తాజా బడ్జెట్‌లో ఆ మొత్తాన్ని రూ.11.11 లక్షల కోట్లకు పెంచడం గమనార్హం.

# మూడు ప్రాణాధార కేన్సర్ ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీ తొలగింపు

**న్యూఢిల్లీ, జులై 23:** ఆరోగ్య రంగానికి కేంద్ర బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యంఇచ్చారు. గతం కంటే ఈసారి బడ్జెట్ కేటాయింపులు పెంచారు. మంగళవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేంద్ర ఆరోగ్యశాఖకు రూ. 90,958.63 కోట్ల నిధులు కేటాయించారు. గత యేడాదితో పోల్చితే ఇది 12.96 శాతం అధికం.

**కేన్సర్ రోగులకు ఊరట..**

కేన్సర్‌చికిత్సలోఉపయోగించే కీలకమైన మూడు ఔషధాలపై పూర్తిగా కస్టమ్ డ్యూటీని ఎత్తివేశారు. వీటిపై కస్టమ్ డ్యూటీని 10 శాతం నుంచి సున్నాకు తగ్గించారు. 'కేన్సర్ రోగులకు ఉపశమనాన్ని అందించడానికి మూడు ఔషధాలకు కస్టమ్స్ సుంకాల నుంచి పూర్తిగా మినహాయింపులు ఇస్తున్నారు. మెడికల్ ఎక్స్-రే యంత్రాల్లో



వినియోగించే ఎక్స్‌రే ట్యూబ్లు, ఫ్లాట్ ప్యానల్ డిటెక్టర్లపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీలో మార్పులను ప్రతిపాదిస్తున్నాను' అని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు.

ఆయూష్ మంత్రిత్వ శాఖకు బడ్జెట్‌ను రూ. 3000 కోట్ల నుంచి 3,712 కోట్లకు పెంచారు. ఆరోగ్యశాఖకు కేటాయించిన మొత్తం బడ్జెట్‌లో.. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు రూ. 87, 656.90 కోట్లు, ఆరోగ్య పరిశోధన శాఖకు రూ. 3,301.73 కోట్లు ప్రతిపాదించారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు గతంలో కంటే ఈసారి బడ్జెట్ కేటాయింపులుపెరిగాయి.గతంలో 31,550.87 కోట్లు కేటాయిస్తే ఈసారి రూ. 36,000 కోట్లకు దాన్ని పెంచారు. ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన పథకానికి రూ. 7,300 కోట్లు కేటాయించారు. నేషనల్ టెలీ మెంటర్ హెల్త్ కార్యక్రమానికి రూ. 65 కోట్ల నుంచి రూ. 90 కోట్లకు బడ్జెట్‌ను పెంచారు. నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్‌ను రూ. 200 కోట్లు కేటాయించారు. స్వయం ప్రతిపత్తి గల ఆరోగ్య సంస్థల బడ్జెట్‌ను రూ. 17,250.90 కోట్ల నుంచి 18,013.62 కోట్లకు పెంచారు. ఇందులో భాగంగా ఢిల్లీలోని ఎయిమ్స్‌కు రూ. 4,523 కోట్లు కేటాయించారు.



# కేంద్ర బడ్జెట్ 2024-25

# భద్రతకే పెద్దపీట



**న్యూఢిల్లీ,జులై 23:** బడ్జెట్‌లో ఏరంగానికి ఎంత కేటాయింపులు జరుపుతారోనని విభిన్న రంగా లకు చెందిన ప్రజానీకం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. అలాగే కార్పొరేట్, పారిశ్రామిక రంగం, చిన్నతరహా పరిశ్రమలనుంచి వేతన జీవులవరకూ తమకు లభించే ఉపశమనాలపై ఎంతో ఉత్కంఠగా బడ్జెట్ ముఖ్యాంశాలను పరిశోధిస్తారు. ఇపుడు కేంద్రబడ్జెట్ మొత్తం 48.21 లక్షలకోట్లు ఉన్నప్పటికీ వాటిలో కీల కంగా దేశభద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అత్యధిక కేటాయింపులు జరిపారు. 4,54,773 కోట్లు గ్రామీణాభివృద్ధికి 2,65,808 కోట్లు, వ్యవ సాయం అనుబంధరంగాలకు 1,51,851, హోం శాఖకు 1.50,983 కోట్లు, విద్యారంగానికి 1,25,638 కోట్లు, ఐటి టెలికాం రంగాలకు 1,16,342 కోట్లు, ఆరోగ్యరంగానికి 89,287 కోట్లు,ఇంధనరంగానికి 68,769 కోట్లు సాంఘికసంక్షేమానికి 56,501 కోట్లు కేటాయిం పులు జరిపారు. వీటితోపాటే అన్నిరంగాల సమతుల్యతను పాటిస్తూ వివిధ కేటాయింపు లను కూడా ఆర్థిక మంత్రి

## మౌలికవనరుల రంగాలకు వ్యయం అధికమే!

నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ప్రసంగంలో చదివి వినిపించారు. ఇక వాణిజ్యం పారిశ్రామిక రంగానికి 57,559 కోట్లు కేటాయింపులు జరిపారు.

గత ఏడాది బడ్జెట్‌కంటే కీలకంగా ఉన్న పథకాలకు కేటాయింపులు పెరిగాయి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 60వేల 3కోట్లనుంచి 86 వేలకోట్లు కేటాయించారు. పరిశోధన అభివృద్ధిరంగానికి 840 కోట్లనుంచి 1200 కోట్లకు పెంచారు. ఇకఅణు ఇంధన ప్రాజెక్టులకు గత బడ్జెట్‌లో 442 కోట్లు కేటాయిస్తే ఈసారి ఏకంగా 2,228 కోట్లు కేటాయించారు. ఇక ఫార్మారంగానికి కూడా ఈసారి ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలను పెంచారు. గతబడ్జెట్‌లో 1200 కోట్లు ఉన్న ఈ మొత్తం 2143 కోట్లకు పెరిగింది. సెమికండక్టర్ల రంగాని కిగాను మూడు వేలకోట్లనుంచి 6903 కోట్లు కేటాయింపులుజరిపారు. బ్యాటరీలు, మొబైల్ ఫ్లోలో విరివిగా వినియోగించే ఈ ఖనిజవనరుల పరిశ్రమకు భారత్‌లో డిమాండ్‌పెరగడంతో ఈసారి భారత్‌నుంచే ఉత్పత్తిని పెంచేందుకు నిర్ణయించారు. ఇందుకోసం రాయితీలుకూడా పెంచారు.

ఇక పిఎం సూర్యఘర్ బిజిలి విముక్తి యోజన పథకానికి ప్రోత్సాహకాలు సోలార్ పవర్ గ్రిడ్‌కోసం కేటాయింపులు 10 వేల కోట్లకు పెరిగాయి. ఇక ఎల్పీజీ సబ్సిడీ 180 కోట్లుగా గతంలో ఉంటే ఈసారి ఏకంగా నాలుగురెట్లు పెరిగింది. 1500 కోట్లు నేరుగా లబ్ది బదిలీకి కేటాయింపులు జరపడం విశేషం. అలాగే ఐడియా పథకానికి ఎల్వోసీని కూడా పెంచారు. గత ఏడాది బడ్జెట్‌లో 1300 కోట్లు అంచనావేస్తే ఈ సారి ఏకంగా 3849 కోట్లు అంచనాలు వేసారు.

# భవిష్యత్తు బడ్జెట్లకు ఇది రహదారి

## వచ్చే ఐదేళ్లలో రూ. 2 లక్షల కోట్లతో 4.1 కోట్ల మందికి ప్రయోజనం చేకూర్చే పథకాలు

### వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాల సీతారామన్

**న్యూఢిల్లీ, జులై 23:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ఏడోసారి 2024 కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తు బడ్జెట్‌లకు ఇది మార్గనిర్దేశనం చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా మోడీ 3.0 ప్రభుత్వ 9 ప్రాధామ్యాలను ఆమె హైలెట్ చేశారు. ఈ తొమ్మిదింటిలో వ్యవసాయంలో ఉత్పాదకత, స్థితి స్థాపకత, ఉపాధి, నైపుణ్యం, మెరుగైన మానవ వనరులు, సామాజిక న్యాయం, తయారీ-సేవలు, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తర్వాతి తరం సంస్కరణలు ఉన్నాయి. భవిష్యత్ బడ్జెట్‌లు కూడా ఈ బడ్జెట్‌లోని ప్రాధామ్యాలపై ఆధారపడి ఉంటాయని నిర్మల తెలిపారు.

పైన పేర్కొన్న తొమ్మిదింటిలో ఉపాధి, నైపుణ్యం, ఎంఎస్ఎంఇ (మైక్రో, స్మాల్, మీడియం, ఎంటర్‌ప్రైజెస్) మధ్యతరగతి అనే నాలుగు ప్రాథమిక రంగాలపై ఈ బడ్జెట్ దృష్టి సారిస్తుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో రూ. 2 లక్షల కోట్లతో 4.1 కోట్ల మంది యువతకు ప్రయోజనం చేకూర్చే పథకాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని చెప్పారు.

అలాగే విద్య, ఉపాధి, నైపుణ్యం కోసం రూ. 1.48 లక్షల కోట్లు కేటాయించనున్నట్లు ఆర్థికమంత్రి తెలిపారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధి, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా జాతీయ సహకర రంగాన్ని రూపొందించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయిస్తారు. రాష్ట్రాల భాగస్వామ్యంతో వ్యవసాయంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అమలును సులభతరం చేస్తారు. అలాగే, ఐదు రాష్ట్రాల్లో జన్‌సమర్థ్ ఆధారిత కిసాన్ క్రెడిట్ కార్డులు ప్రారంభిస్తారు. రైతులకు సాయం చేసేందుకు 10 వేల అవసరాల ఆధారిత బయో ఇన్‌పుట్ వనరుల కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వందకుపైగా అధిక దిగుబడినిచ్చే, వాతావరణాన్ని తట్టుకోగల 32 రకాల వ్యవసాయ, ఉద్యానవన పంటల వంగడాలు విడుదల చేస్తారు.



# తయారీ రంగానికి ప్రాధాన్యం




**న్యూఢిల్లీ,జులై 23:** కేంద్ర ప్రభుత్వంప్రవేశపెట్టిన కొత్త బడ్జెట్‌లో తయారీ రంగానికి కూడా ప్రాధాన్యం ఇచ్చారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలతో పిఎల్‌ఐ స్కీంను మరింతగా విస్తరింపచేసారు. దీనివల్ల ఉద్యోగ కల్పన పెరుగుతుందని, తద్వారాయువతలో నిరుద్యోగం తగ్గుతుందని చెపుతున్నారు. చిన్న తరహా పరిశ్రమలకు మేలుచేయడంతోపాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను మరింతగా ప్రోత్సహించేందుకుగాను ఇప్పటివరకూ 10

## ముద్ర రుణాలు రూ. 20 లక్షలకు పెంపు

లక్షలకే పరిమితంచేసిన ముద్రా రుణాలను ఇకపై 20 లక్షలవరకూ మంజూరుచేసేవిధంగా పరిమితిని పెంచారు. దీనివల్ల భారత్‌ను గ్లోబల్ ఉత్పత్తి హబ్‌గా మార్చేందుకు వీలుకలుగుతుందని అంచనా. అలాగే రాష్ట్రాలకు అధికారాలు కూడా బదలాయించారు. ప్రత్యేకించి రిజిస్ట్రేషన్ స్టాంపు డ్యూటీలు పెంచుకునేందుకు అధికారాలు పెంచారు. పన్ను సమస్యలకు సంబం ధించిన అప్పీళ్ల ద్రవ్యపరిమితులనుకూడా పెంచారు. పన్ను ట్రిబ్యునళ్లు, హైకోర్టులు,సుప్రీంకోర్టుల్లో ప్రత్యక్షపన్నులు, ఎక్సైజ్,సర్వీస్ ట్యాక్స్‌కు సంబంధించిన అప్పీళ్లను దాఖలుచేయడానికి ద్రవ్య పరిమితులు వరుసగా రూ.60లక్షలు,రూ.రెండుకోట్లు, రూ.ఐదుకోట్లుగానిర్ణయించారు. ఇక ప్రధాన మంత్రిపర్యవేక్షణలో ఉండే కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐకు గత ఏడాది కంటే కొంతమేరనిధులు తగ్గాయి. గత బడ్జెట్‌లో 968 కోట్లరూపాయలు కేటాయిస్తే ఈసారి 951కోట్లరూపాయలు మాత్రమే కేటాయింపులు జరిపారు.

# గ్రామీణ భూములకు భూ - ఆధార్

## పట్టణ భూములకు డిజిటేషన్!




**న్యూఢిల్లీ, జులై 23:** గ్రామీణ ప్రాంతాల్లోని భూములకు 'భూఆధార్' కేటాయించాలని, పట్టణ భూ రికార్డులను డిజిటేషన్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈమేరకు బడ్జెట్ 2024-25 ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. భూసంస్కరణలు తీసుకొచ్చేందుకు రాష్ట్రాలతో కలిసి కేంద్రం పని చేస్తుందన్నారు. రానున్న మూడేళ్లలో వీటిని పూర్తి చేసేందుకు వీలుగా అవసమరమైన ఆర్థిక సాయాన్ని కేంద్రం అందిస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో, భూ పరిపాలన, ప్రణాళిక, నిర్వహణ, పట్టణ ప్రాంతాల్లో అర్బన్ ప్లానింగ్, ఉప చట్టాల రూపకల్పన బాధ్యతలను ఈ మూడేళ్లలో రాష్ట్రాలు నెరవేర్చాల్సి ఉంటుందని నిర్మలాసీతారామన్ స్పష్టంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సి చర్యల గురించి ప్రస్తావిస్తూ.. అన్ని భూములు యూనిక్ ల్యాండ్ పార్సెల్ ఐడెంటిఫికేషన్ నంబర్ లేదా భూ ఆధార్ నెంబర్ కేటాయించడం. భూ మ్యాప్‌లను డిజిటేషన్ చేయడం ప్రస్తుతం యపమానులకు అనుణంగా మ్యాప్‌లను సబ్ డివిజన్లుగా విభజించడం, భూరికార్డుల రూపొందించి సంబంధిత రైతులను వాటికి అనుసంధానించడం పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇలా చేయడంవల్ల లబ్దిదారులకు నేరుగా ప్రభుత్వ పథకాలు అందించేందుకు వీలుంటుందని, వ్యవసాయ సేవలను మెరుగుపరుచుకొనే వెసులుబాటు కలుగుతుందని నిర్మలసీతారామన్ వెల్లడించారు.

ఇక పట్టణ ప్రాంతాల్లోని భూముల విషయానికొస్తే.. జీఐఎస్ మ్యాపింగ్ ఆధా రంగా భూములను డిజటైజ్ చేయడం, రికార్డుల నిర్వహణ, అప్‌డేషన్, ట్యాక్స్ అడ్మినిస్ట్రేషన్ కోసం ప్రత్యేక ఐటీ ఆధారిత వ్యవస్థను అభివృద్ధి చేయడం తదితర కార్యకలాపాలు పూర్తి చేయాల్సి ఉంటుంది. దీంతో పట్టన స్థానికసంస్థలు బలోపేతమవుతాయని సీతారామన్ పేర్కొన్నారు. ఆర్థిక అభివృద్ధికి, ఉపాధిఅవకాశాలలు మెరుగు పరిచేందుకు ప్రత్యేక ఫ్రేమ్ వర్క్ రూపొందించబోతున్నట్లు ఆర్థికమంత్రి వివరించారు. ఉత్పాదకతను మెరుగుపరచడంతో పాటు దానికి నుణుగంగా మార్కెట్లు, ఉత్దాక రంగాలు మరింత సమర్ధవంతంగా మారేందకు వీలుకల్పించేలా సంస్కరణలు రూపొందంచనున్నట్లు తెలిపారు.

# లాస్య నందిత, సాయన్న ఆశయాల సాకారం ప్రభుత్వ బాధ్యత

## ఇలాంటి తీర్మానం ప్రవేశపెట్టాల్సి వచ్చినందుకు చింతిస్తున్నా

### అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ జులై 23, ప్రభాతవార్త:** కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత, సాయన్న ఆశయాలను సాకారం చేస్తామని వారు నియోజకవర్గ అభివృద్ధికి చేయాలనుకొన్న పనులను మా ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం శాసనసభ ప్రారంభం కాగానే కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. లాస్య నందిత తండ్రి సాయన్న కూడా నాకు అత్యంత సన్ని హితులు, ఆప్తులు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. చాలా సంవత్సరాలు ఎమ్మెల్యేలుగా ప్రజాక్షేత్రంలో పనిచేశాం అని రేవంత్ గుర్తు చేసుకు న్నారు. సాయన్న కంటోన్మెంట్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని ఆయన అన్నారు. నేను ఎంపిగా, ఆయన ఎమ్మెల్యేగా ఎన్నో సమావేశాలలో కంటోన్మెంట్ ఎలివేటర్ కోసం అదేవిధంగా జిహెచ్ ఎంసిలో విలీనం చేయడం కోసం పోరాటం చేశామని కానీ వారి స్వప్నం సాకారమవుతున్న వేళ సాయన్న కానీ, ఆయన కూతురు నందిత కూడా లేకపోవడం బాధకరమని అన్నారు. సాయన్న మృదుస్వభావి రాజకీయాలకు అతీతంగా అందరితో కలిసి ఉండేవారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఆయన మరణించడంతో తండ్రి వార సత్వాన్ని బాధ్యతలను నెరవేర్చేందుకు ఆయన కుమార్తె లాస్య నందిత ప్రజా జీవితంలోకి వచ్చారు. లాస్య బతికి ఉన్నా సంతోషించేవాడిని, లాస్యనందిత ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కంటోన్మెంట్ ప్రజలు, మహిళల తరఫున చిత్తశుద్ధితో పోరాడుతారని భావించానని ముఖ్యమంత్రి ఆవేదనతో అన్నారు. కానీ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఆమె మరణిం చారు. తలకు తీవ్ర గాయమై చనిపోయారని వైద్యులు తెలిపారు. ప్రజలతో సత్సంబంధాలు ఉన్న కుటుంబం సాయన్నది. సాయన్న, లాస్య నందిత ప్రజల్లో చిరకాలం ఉండేలా వారు చేయాలనుకున్న పనులు ఈ ప్రభుత్వం పూర్తి చేస్తుందని అన్నారు. లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెండడంపై పట్ల ఆ కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం తెలుపుతున్నా అని ఆయన అన్నారు.

**లాస్యనందిత భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందనుకున్నా : కెటిఆర్**

కంటోన్మెంట్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని ఆశించాం కానీ ఆమె ఎమ్మెల్యే అయిన కొద్దిరోజులకే యువ శాసనసభ్యురాలు అనుకోని పరిస్థితిలో మరణించడం బాధకరమని కెటిఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. ఐదుసార్లు గెలుపొందిన సీనియర్ ఎమ్మెల్యే సాయన్న మృధుస్వభావి ఆయన అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్నారు. కెసిఆర్ నాయకత్వంలో సాయన్న కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి చేశారు. సాయన్న, ముఠా గోపాల్ చిరకాల మిత్రులు వారి మధ్య దశాబ్దకాలంగా స్నేహం ఉంది. 2015లో జిహెచ్ఎంసి ఎన్నికలు వచ్చినప్పుడు కవాడిగూడ నుంచి లాస్య నందితను కార్పొరేటర్‌గా చూడాలని ఉందని కెసిఆర్‌ను సాయన్న కోరారు. కెసిఆర్ కాదనకుండా ఆమెకు అవకాశం ఇచ్చారు. లాస్య నందిత కూడా గెలుపొందారని కెటిఆర్ గుర్తు చేశారు. సాయన్న కుటుంబంపై విధి పగబట్టిందేమో యేడాదిలో తండ్రి సాయన్న ఆమె వారసత్వం చేపట్టేందుకు ప్రజాక్షేత్రంలోకి వచ్చిన నందిత చనిపోయారు. ఆ కుటుంబంలో తీరని విషాదం నెలకొంది. సాయన్న ఆరోగ్యం బాగాలేనప్పుడు ఇద్దరు కుమార్తెలు నందిత, లాస్య నివేదిత ఆయనతో ఎల్లవేళలలో ఉండేవారు. ఇద్దరు అమ్మాయిలు కుడి ఎడమ భుజాలుగా సాయన్నకు ఉండేవారు. ఇదే శాసనసభలో కెసిఆర్ సిఎంగా సాయన్న సంతాప తీర్మానం ప్రవేశపెట్టడమే కాకుండా ఆ కుటుంబానికి అండగా వుంటామని చెప్పారు. 2023 ఎన్నికలలో లాస్య నందితకు టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నాం. నందిత తన తండ్రి ఆశీస్సులతో మంచి మెజార్టీతో గెలిచింది. నల్లగొండలో మా పార్టీ సమావేశానికి వెళుతుంటే జరిగిన ప్రమాదంలో ఆమె కారు ప్రమాదంలో ధ్వంసమైంది స్వల్పగాయాలతో బయటపడింది. తరువాత లిఫ్ట్ ప్రమాదంలో ఆమె చిక్కుకుంది. తరువాత కొద్దిరోజులకు ఔటర్ రింగ్‌రోడ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందారు. ఇది చూస్తే విధి వారిపై పగబట్టిందేమో అని అనిపించకమానదు అని ఆవేదన చెందారు. లాస్యనందిత మరణిస్తే తిరిగి వారి సోదరి నివేదితకు ఉప ఎన్నికలలో అవకాశం ఇచ్చాం దురదృష్టవశాత్తు ఆమె ఓటమి పాలైంది, మంచి విద్యార్హతలు కలిగిన లాస్య నందిత ఈ సభలో అడుగు పెట్టిందని సంతోషించాం. భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుంనది ఆశించాం ఆమెకు సంతాపంగా మాటాడాల్సి వస్తుందని ఎవరు కూడా ఊహించలేదు. సాయన్న కుటుంబానికి అండగా ఉంటాం, ఆ కుటంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాం అని కెటిఆర్ పేర్కొన్నారు.

శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ శ్రీధర్‌బాబు మాట్లడుతూ లాస్య సందిత మృతి కంటోన్మెంట్ ప్రజానీకానికి, యువతకు తీరనిలోటన్నారు. అనారోగ్యంతో సాయన్న ఉన్నప్పుడు ఆయన కూతుళ్లు ఎంతాగానో సహకరించి ఆయన నిరంతం ప్రజాసేవలో ఉండేలా సహకారం అందించారని ఆయన అన్నారు. అందుకే సాయన్న మరణం తరువాత పెద్ద మెజార్టీతో లాస్యను గెలిపించారు అని గుర్తుచేశారు.

బిజెపి శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే విద్యావంతురాలైన లాస్యనందిత ఎమ్మెల్యేగా ఎన్నికై ఆమె మృతిచెందారని ఆవేదన చెందారు. కలుపుగోలుగా అందరితో కలిసిపోయేదని ఆమె మృతి నాకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగిస్తున్నదని అన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సాయన్న పేరు నిబెడుతుందని భావించామని అయితే చిన్న వయస్సులో ఆమె ప్రమాదవశాత్తు మృతిచెండం బాధాకరమని అన్నారు.

సిపిఐ ఎమ్మెల్యే కూసమనేని సాంబశివరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో యువ ప్రజాప్రతినిధిని కోల్పోవడం బాధకరం అని అన్నారు. ఓఆర్ఆర్‌లో ప్రమాదాల నివారణకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కఠినమైన ఆంక్షలు విధించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల్లో మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి కుమారుడు మృతి చెందిన విషయం కూడా ఆయన గుర్తుచేశారు. యువకుల విలువైన జీవితాలు రోడ్డు ప్రమాదంలో ముగిసిపోకుండా పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలని కోరారు. లాస్య కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండు నెలల 20రోజలకు మృతి చెందారు అని గుర్తుచేసుకున్నారు. ప్రజాసేవకు అంకితమైన కుటుంబం వారిది అని ఆయన అన్నారు. జననమరణాలు సర్వసాధారణం కానీ తండ్రి ఆ వెనువెంటనే కూతురు చనిపోవడంతో వారి కుటుంబంను ఓదార్చలేని పరిస్థితి ఇప్పటికి ఉందని ఆయన అన్నారు.

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే ఎమ్మెల్యే అయినా పెద్దలపట్ల వినయ విధేయతగా ఉండేదని ఆయన అన్నారు. రామగుండం ఎమ్మెల్యే ఠాగూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ లాస్యనందిత తన ఇద్దరు సోదరిమణులతో కలిసి షేఖ్‌పేటలో పెట్రోల్‌బంక్ నిర్వహించేది ఆమె కార్పొరేటర్‌గా కూడా సఫలమైంది అదే విధంగా ఎమ్మెల్యేగా రాణిస్తుందని భావించాను కానీ ఆమె మరణం తీరని లోటు. మాకు కుటుంబపరంగా ఎంతో దగ్గరి వ్యక్తులు అని ఆయన బాల్యస్మృతులు గుర్తుచేసుకున్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ లాస్య నందిత చుకుకైనదని అని అన్నారు. సాయన్న కూడా 1994లో సిండికేట్ బ్యాంకు ఉద్యోగిగా రాజకీయ ప్రస్థానం మొదలైందని ఆయన గుర్తు చేసుకున్నారు.

కంటోన్మెంట్ నుంచి ఎన్నికైన గణేష్ మాట్లాడుతూ సాయన్న నాయకత్వంలోనే మేము రాజకీయంగా ఎదిగామని అన్నారు. లాస్య మరణం కంటోన్మెంట్ ప్రజలకు తీరనిలోటు అని అన్నారు. పాయల్‌శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గం తనపేరు ముందు పేరుగా మార్చుకొనే విధంగా పనిచేశారని అన్నారు. ఎమ్మెల్యే వివేకానందగౌడ్ మాట్లాడుతూ లాస్యనందిత తండ్రికి అండగా ప్రజలకు సేవ చేశారని అన్నారు.

## అంబర్‌పేట్ ఫ్లైఓవర్ నిర్మాణం నేపథ్యంలో

# గోల్నాక పరిసరాల్లో నేటినుంచి ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** అంబర్‌పేట్ ఫ్లైఓవర్ నిర్మాణం పనులు రెండో దశకు చేరిన నేపథ్యంలో బుధవారం నుంచి గోల్నాక పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఫ్లైఓవర్ నిర్మాణం పనులు పూర్తయ్యే వరకు ఈ అంక్షలు అమల్లో ఉంటాయి. ఆంక్షల వివరాలు ఇలా ఉన్నాయి. 1. అంబర్‌పేట్ 6 నంబర్ జంక్షన్ నుంచి గోల్నాకవైపు వచ్చే వాహనాలను జిందాతిలిస్మాత్ మార్గం గుండా మళ్లిస్తారు. 2. గోల్నాక నుంచి 6 నంబర్ జంక్షన్ వెళ్లే సాధారణ ట్రాఫిక్ ఎప్పటిలాగే వెళ్లేందుకు అనుమతిస్తారు. 3. ఎన్‌సిసి గేట్ నుంచి 6 నంబర్ జంక్షన్‌వైపు వచ్చే ఆర్టీసీ బస్సులను తిలక్ నగర్ క్రాస్ రోడ్‌నుంచి ఫీవర్ ఆసుపత్రి వైపు మళ్లిస్తారు.

# ఫార్మా కంపెనీ పేరిట అమాయకులకు రూ.4.5 కోట్ల టోకరా

## సైబరాబాద్ ఇఒడబ్ల్యుకు చిక్కిన కేటుగాడు

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** ఫార్మా కంపెనీ ఏర్పాటు చేసి లాభాలతో పాటు కంపెనీ షేర్లు పది శాతం ఇస్తానని నమ్మింది అమాయకులను నాలుగున్నర కోట్ల రూపాయలకు పైగా టోకరా వేసిన కేటుగాడిని సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం (ఈఓడబ్ల్యు) అరెస్టు చేసింది. దీనికి సంబంధించిన వివ రాలను ఈఓడబ్ల్యు డిసిపి కె.ప్రసాద్ మంగళవారం మీడియాకు వెల్లడిం చారు. నగరంలోని బోరబండ రాణాప్రతాప్ నగర్‌కు చెందిన రెండ్ల అజయ్ కుమార్ మెడికల్ డిస్ట్రిబ్యూటర్. ఫార్మా రంగంలో కొంతమేర అనుభవం వుండడంతో మెడికల్ షాప్‌ల నిర్వాహకులు, వారి బంధువులు, సన్నిహితుల నుంచి నాలుగు కోట్ల రూపాయలను ఫార్మా కంపెనీ పేరిట డిపాజిట్లు సేకరించాడు. తాను స్థాపించబోయే కంపెనీలో పెట్టుబడులు పెట్టిన వారికి లాభాలలో వాటా ఇవ్వడంతో పాటు పది శాతం కంపెనీ షేర్లు ఇస్తానని నమ్మించాడు. ఇలా 40 మంది వ్యక్తుల నుంచి నాలుగున్నర కోట్ల రూపాయలకుపైగా వసూలు చేశాడు. దాదాపు ఏడాదిన్నర దాటినా కంపెనీ ఏర్పాటు చేయకపోగా నిధులు ఇచ్చిన వారికి డబ్బులు కూడా తిరిగి ఇవ్వలేదు. బాధితులు గచ్చిబౌలిలోని సైబరాబాద్ ఈఓడబ్ల్యును మార్చి నెలలో ఆశ్రయించారు. అయితే అప్పటికే అజయ్‌కుమార్ పారిపోగా బాధితుల ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన ఈఓడబ్ల్యు అధికారులు నిందితుడిని మంగళవారం అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఇతనిపై తెలంగాణ డిపాజిటర్ల రక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి, అతను కాజేసిన సొమ్మును తిరిగి రప్పించేందుకు చర్యలు తీసుకోసాగారు. ఈ కేసును ఎసిపి మురళీకృష్ణ నేతృత్వంలోని పోలీసు బృందం విచారిస్తోంది.

# స్మితాసబర్వాల్ దివ్యాంగులపై చేసిన వ్యాఖ్యలు తీవ్రతరం

## బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** సీనియర్ ఐఎఎస్ అధికారి స్మిత సబర్వాల్ దివ్యాంగుల పట్ల చేసిన సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు తీవ్రమైనవని బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపి డా.లక్ష్మణ్ మండిపడ్డారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ వ్యాఖ్యలు దివ్యాంగుల మనోభావాలను, వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేవి, ఇవి సభ్య సమాజానికి మంచివి కాదన్నారు. సభ్య సమాజంలో గౌరవ ప్రదంగా ఉండాలని ప్రధాని మోడి పార్లమెంటులో 2016లో వికలాంగుల అనే పదాన్ని తీసేసి దివ్యాంగులు అనే గౌరవ ప్రదంగా దేశ ప్రజలు గౌరవించాలని చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. వారిలో దివ్యాంగులు అనే పదం వారి మనోబలాన్ని పెంచిందన్నారు. దివ్యాంగులు భారత సమాజంలో అభివృద్ధిలో వారి పాత్ర ప్రముఖమైందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో కూడా దివ్యాంగులు తమ ప్రతిభను మేదస్సును ఉపయోగించి ఎన్నో దేశ ప్రయోజనకరమైనటు వంటి సంబంధాల్లో భాగం పంచుకున్నారన్నారు. దివ్యాంగుల పట్ల స్మిత సబర్వాల్ చేస్తున్న ట్వీట్ పట్ల సభ్య సమాజం ఆందోళనలో ఉన్నది, వెంటనే ఉపసంహరించుకుని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్యదర్శి ఈ విషయంపై స్పందించి ప్రభుత్వ పరంగా, ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న వారిపైన తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు.

# శ్రీశైలంలోకి 63 టిఎంసిల నీరు

## శ్రీపాద ఎల్లంపల్లిలోకి 12 టిఎంసిల నీరు రాక

**హైదరాబాద్, జులై 23,ప్రభాతవార్త :** తెలుగురాష్ట్రాలలో కృష్ణాగోదావరి నదులపై ఉన్న ప్రాజెక్టులకు జలకళ వస్తున్నది. కృష్ణానది పై ఉన్న శ్రీశైలం ప్రాజెక్టులోకి 63టిఎంసిల నీరు వచ్చిచేరింది. నాగార్జునసాగర్ డ్యామ్‌కు ఇంకా వరదనీరు ఎగువ నుంచిరాలేదు. జూరాలలో నుంచి ఒకలక్షా 51వేల క్యూసెక్కుల వరద నీరుశ్రీశైలం జలాశయంలోకి ప్రవహిస్తున్నది. ఆలమట్టిలో లక్షా 50వేల నీటి వరద బయటకు వదిలారు. తుంగభద్రలో నీటి మట్టం 93.46టిఎంసిలు చేరుకొంది ఉజ్జనిలో సగం వరకు డ్యామ్ నిండింది అక్కడ 117.24టిఎంసిలు గరిష్ట నీటి మట్టంకుగాను 52.54టిఎంసిలకు నీటిమట్టం వచ్చిచేరింది. ఇకగోదావరి నదిపై ఉన్న ప్రాజెక్టులకు కూడా ఎగువన నీరు వచ్చి చేరుతున్నది. శ్రీపాద ఎల్లంపలిల్లో ఈ నైరుతి రుతుపవనాలు మొదలైనతరువాత మంగళవారం నీటి వరద ఓ మోస్తారు వచ్చిచేరింది. ఫలితంగా రిజర్వాయర్‌లో 12.13టిఎంపిలు నీరు చేరుకొంది. గరిష్ట నీటినిలువు సామర్థ్యం 20టిఎంసిలు ఉంది. ఇక శ్రీరాంసాగర్‌లో 23.31టిఎంసిలు నీరు వచ్చి చేరింది. ఇంకా ఈప్రాజెక్టులో 57టిఎంసిల నీరు నిండాల్సి ఉంది. సింగూరులో 13టిఎంసిలు, నిజామ్‌సాగర్‌లో 3టిఎంసిలు, కడెంలో 5టిఎంసిలు నీరు వచ్చిచేరింది. భద్రాచలం వద్ద 12లక్షలక్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తున్నది.

# కాంట్రాక్ట్ సిబ్బందికి రూ.30 లక్షల ప్రమాద బీమా

## సింగరేణి కాలరీస్ సిఎండి బలరాం

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు సిబ్బందికి 30 లక్షల రూపాయల వరకూ ప్రమాద బీమా కల్పింపచేయనున్నట్లు ఆ సంస్థ సిఎండి ఎన్ బలరామ్ తెలిపారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో మంగళవారం సాయంత్రం సమీక్ష నిర్వహించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించేందుకు వీలుగా ఈ ఉచిత ప్రమాదా బీమా సదుపాయాన్ని వర్తింప చేస్తున్నామన్నారు. హెచ్‌డీఎఫ్‌సీలో శాలరీ ఖాతా కలిగి ఉన్న ప్రతీ కాంట్రాక్ట్ ఉద్యోగికి ఇది అమలవుతుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఏరియా జిఎంలు సంబంధిత కాంట్రాక్టరు ద్వారా ఉద్యోగులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఇప్పటికే సింగరేణి ఉద్యోగుల కోసం ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంకుల ద్వారా కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని ప్రారంభించామని చెప్పారు. అలాగే కాంట్రాక్టు కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాద బీమా విషయమై హెచ్‌డీఎఫ్‌సీతో ఒప్పందం చేసుకున్నట్లు వివరించారు. అదేవిధంగా ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా 50 లక్షల రూపాయల వరకూ ప్రమాదా బీమా సదుపాయానిన కాంట్రాక్టు ఉద్యోగులకు వర్తింప చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇదే సమయంలో కార్మిక చట్టాల ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పిఎస్, సీఎంపీఎఫ్, పించన్ కోసం జీతంలో కొంత రికవరీ చేసి కాంట్రాక్టర్ల ద్వారా అంతే మొత్తాన్ని కలిపి వారి ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరక్టర్లు డి సత్యనారాయణరావు, ఎన్‌వికె శ్రీనివాస్, జి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ముఠాకు బ్యాంకు ఖాతాల నేరం.. ముగ్గురి అరెస్టు

## డిజిటల్ సైబర్ నేరం

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో మరోసారి అంతర్జాతీయ నేర లింకును ఛేధించింది. ఈ కేసులో డిజిటల్ సైబర్ నేరానికి సంబంధించి దుబాయ్ కేంద్రంగా కొనసాగుతున్న అంతర్జాతీయ సైబర్ నేరగాళ్ల ముఠాకు హైదరాబాద్ నుంచి నగదు బదిలీకి బ్యాంకు ఖాతాలు సమకూర్చిన ముగ్గురు నేరగాళ్లను అరెస్టు చేసింది. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ సెక్యూరిటీ బ్యూరో అదనపు డిజి శిఖా గోయల్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. దుబాయ్ కేంద్రంగా కొనసాగుతున్న సైబర్ నేరాలకు అక్కడ స్థావరం ఏర్పాటు చేసుకున్న హైదరాబాద్ వాసి గులాం ముస్తఫా డాన్‌గా వున్నాడు. అతని సోదరుడు పాతబస్తీలోని చార్మినార్‌కు చెందిన సయ్యద్ గులాం అస్కారి (42)తో పాటు మరికొందరు హైదరాబాద్ కేంద్రంగా సైబర్ నేరాలలో బాధితులు పోగొట్టుకున్న డబ్బులను తమకు తెలిసిన వారి నుంచి బ్యాంకు ఖాతాలను సేకరిస్తూ నగదును డ్రా చేసుకునేందుకు వాడుకుంటుంటారు. ఇం దుకుగానూ బ్యాంకు ఖాతాలు సమకూర్చిన వారికి కొంత కమీషన్ ఇస్తుంటారు. అనంతరం ఈ నగదును దుబాయ్‌కు అనేక మార్గాలలో పంపుతుంటారు. ఈ గోల్‌మాల్ లో పలువురు నిందితులు వున్నారు.

గత నెల 29వ తేదీన హైదరాబాద్‌లో 75 ఏళ్ల ఓ వృద్ధుడిని మనీలాండరింగ్ కేసులో డిజిటల్ అరెస్టు చేస్తున్నట్లు ఫోన్‌లో బెదిరి ంచి పలు దఫాలలో దుబాయ్ కేంద్రంగా పనిచేస్తున్న అంతర్జాతీయ సైబర్ క్రైం ముఠా ఐదు కోట్ల 40 లక్షల రూపాయలను కాజేసింది. కాగా బాధితుడి నుంచి కాజేసిన నగదును దుబాయ్‌కు అమెరికా డాలర్లుగా మార్చి క్రిప్టో కరెన్సీ ద్వారా పంపడంలో సయ్యద్ గులాం అస్కారితో పాటు అతని సన్నిహితులు పాతబస్తీలోని కిషన్‌బాగ్‌కు చెందిన మహమ్మద్ ఇలియాస్ (38), ఆసిఫ్‌నగర్‌కు చెందిన మహమ్మద్ రిజ్వాన్ (32)లు కీలకంగా వ్యవహరించారు. ఈ ముగ్గురు మరికొందరితో కలిసి నగరంలోని ప లు బ్యాంకుల నుంచి బాధితుడి నుంచి కాజేసిన నగదు నుంచి 17 ఖాతాల ద్వారా కోటీ 34 లక్షల రూపాయలను స్వల్ప వ్యవధిలో డ్రా చేశారు. అనంతరం మిగతా న గదునూ కాజేశారు. ఈ క్రమంలో ఇందుకు సహకరించిన ఖాతాదారులకు కొంతమేర కమీషన్ ఇచ్చారు. కాగా ఇక్కడి నుంచి దుబాయ్‌కు వెళ్లిన నగదు అక్కడి నుంచి చై నాకు బదిలీ అయ్యిందని గుర్తించారు. కాగా బాధితుడి ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన సైబర్ సెక్యూ రిటీ బ్యూరో అధికారులు దీనిపై భిన్న కోణాల్లో విచారించగా బా ధితుడు పోగొట్టుకున్న నగదు దుబాయ్‌కు పంపడంలో కీలకంగా వ్యవహరించిన సయ్యద్ గులాం అసా ్కరితో పాటు మహమ్మద్ ఇలియాస్ మహమ్మద్ రిజ్వాన్‌లను మ ంగళవారం అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. వీరి వద్ద 17 బ్యాంకు ఖాతాలున్నట్లు గుర్తించారు.

కాగా ఈ తరహా నేరాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా వుండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అదనపు డిజి శిఖా గోయల్ కోరారు. ఎవరుపడితే వారు ఫోన్లు చేసి బెదిరిస్తే డబ్బులు ఇవ్వవద్దని, దీనిపై వెంటనే సైబర్ సెక్యూరిటీ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఆమె కోరారు.



అందెశ్రీని దాశరథి సాహితీ పురస్కారంతో సత్కరిస్తున్న రమణాచారి, చంద్రప్రకాశ్‌రావు, వాణీదేవి, ఉదయవర్లు తదితరులు

# నిజాంను నిలదీసిన ధైర్యశీలి దాశరథి కృష్ణమాచార్య

## ప్రభుత్వ మాజీ సలహాదారు డా. కె.వి.రమణాచారి

### అందెశ్రీకి మహాకవి దాశరథి సాహితీ పురస్కారం ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), జులై 23, ప్రభాతవార్త :** ఓ ప్రభుత్వ పిశాచమా అని ఆనాటి నిజాం ప్రభువును నిలదీసిన ఏకైక ధైర్యశీలి దాశరథి కృష్ణమాచార్య అన్న తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి ఓ నిజాం పిశాచమా కానరాడు నిన్నుబ్రోలినరాజు ఎన్న డేని.... తీగలుతెంపి అగ్నిలో దింపినావు.... నా తెలంగాణ కోటి రతనాలవీణ అని ఎలుగెత్తిచాటిన ఆమాట తెలంగాణ రాష్ట్రమేర్పడడానికి ప్రధాన కారణ మైందని స్పష్టం చేశారు. మహాకవి దాశరథి కృష్ణమాచార్య, శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం గొప్పదనం, జీవితచరిత్ర గురించి తెలుసుకోవాల్సి న, ఎంతో గొప్పచరిత్ర కలిగిన భాషానిలయాన్ని నడపడానికి ముందుకురావాల్సి న అవసరం యువతకు ఎంతో ఉందని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజాచైతన్య పాటలు పాడిన ప్రజావాగ్గేయకారుడు, తెలంగాణ రాష్ట్ర గీతం రచయిత అందెశ్రీని దాశరథి సాహితీ పురస్కారానికి ఎంపికచేసి అందజేయడమే భాషానిలయం చేస్తున్న పవిత్రమైన పని, మహత్ కార్యమన్నారు. ఉదయవర్లు స్వాగతోపన్యాసంలో భాషానిలయం చరిత్ర, నిర్వహిస్తున్న కార్యక్రమాలను సంక్షిప్తంగా తెలియజేశారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం ప్రతీయేటా ప్రదానంచేసే ప్రతిష్టాత్మక మహాకవి దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారాన్ని మంగళవారం రాత్రి శ్రీకృష్ణదేవరాయ భాషానిలయంలోని రావిచెట్టు రంగారావు సభామందిరంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు ఎమ్మెల్సీ వాణీదేవి, డా, కె.చంద్రప్రకాష్ రావు, సంస్థ గౌరవ కార్యదర్శి టి.ఉదయవర్లు తదితరులతో కలిసి తెలంగాణ రాష్ట్ర గీతం రచించిన ప్రసిద్ధ లోకకవి అందెశ్రీని ఘనంగా సత్కరించి మహాకవి దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారం ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు. ఈ ఏడాది దాశరథి శతజయంతి వేడుకల ప్రారంభ సూచకంగా రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు, కళాశాల విద్యార్థులకు దాశరథి కవిత్వం-వ్యక్తిత్వం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

# ఇచ్చిన హామీలే కాదు.. సభ కాలపరిమితిని ఎత్తేస్తున్నారు

## 15 రోజులు సభ జరపాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశాం

## ఆరు గ్యారంటీలు, నిరుద్యోగుల సమస్యలపై చర్చ జరగాలి

### మాజీమంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీశ్‌రావు



**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాదు.. శాసనసభ కాలపరిమితిని కూడా ఎత్తేస్తుందంటూ రేవంత్‌రెడ్డి సర్కార్‌పై మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం బిఎసి సమావేశం ముగిశాక మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను కేవలం నాలుగురోజుల్లో ముగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మొత్తం పద్దులపై రెండు రోజుల్లోనే చర్చ జరగాలని.. 15 డిమాండ్లపై ఒక్క రోజులోనే చర్చ పూర్తి చేయాలంటున్నారని అది సాధ్యం కాదన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇదే కాంగ్రెస్ పార్టీ నాయకులు 10 రోజులు, 12 రోజులేనా సభ జరిపేది అని మాట్లాడారని, ఇప్పుడేమో నాలుగు రోజులకే కుదించేస్తున్నాన్నారు. తాము 15 రోజుల జరపాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశామన్నారు. ముఖ్యంగా 9 ప్రధాన అంశాలను ప్రభుత్వం ముందు పెట్టామన్నారు. నిరుద్యోగుల సమస్యలపై చర్చ, జాబ్ క్యాలెండర్, గ్రూప్2, 3 పోస్టుల పెంపు వంటి అంశాలపై చర్చ పెట్టాలని స్పీకర్ ముందు ప్రతిపాదన పెట్టామన్నారు. శాంతి భద్రతల నిర్వాహణలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిదని మర్డర్లు, అత్యాచారాలు, చైన్‌స్నాచింగ్‌లు పెరిగాయన్నారు. ఆరు గ్యారంటీలను వందరోజుల్లో అమలు చేస్తామని, చట్టబద్ధత చేస్తామని చెప్పారన్నారు. రైతు రుణమాఫీ విషయంలో ఆంక్షలు పెట్టారని లక్షలోపు ఉన్నవారికి చాలామందికి రుణమాఫీ జరగలేదన్నారు. కేంద్రబడ్జెట్‌పై హరీశ్‌రావు స్పందిస్తూ కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పదమే ఉచ్చరించలేదని, కానీ ఆంధ్రప్రదేశ్ పేరును అనేకసార్లు ఉచ్చరించారని గుర్తు చేశారు. ఏపీలో పోలవరం పూర్తి చేస్తామని, రాజధానికి డబ్బులు ఇస్తామని చెప్పారని కానీ తెలంగాణ సంబంధించి ఎలాంటి ప్రస్తావన చేయలేదని హరీశ్‌రావు మండిపడ్డారు.

**అసెంబ్లీ నడపాలంటే వణికిపోతున్న సిఎం**

**బిజెపి ఎల్పీనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

సిఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ నడపాలంటే వణికిపోతున్నారని.. ప్రతిపక్షాల గొంతు వినేందుకు ఎందుకు భయపడుతన్నారని బిజెపి ఎల్పీనేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈమేరకు అసెంబ్లీ మీడియా పాయింటన వద్ద ఆయన మాటత్లాడుతూ ప్రతిపక్షాల దాడి నుంచి తప్పించుకునేందుకే నాలుగు రోజులు అసెంబ్లీ రన్ చేస్తున్నారని ఆరోపించారు. డిమాం డ్లపై మూడురోజులు మాత్రమే చర్చ పెట్టారన్నారు. మేం 18 అంశాలు వారి దృష్టికి తీసుకెళ్తే ఒకటి రెండు అంశాలే చర్చకు వచ్చే అవకాశం ఉందని మహేశ్వర్‌రెడ్డి తెలపారు.



**ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను రైతులు నమ్మొద్దు**

**కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డా.వంశీకృష్ణ, వీర్లపల్లి శంకర్**

రైతు రుణమాఫీ దేశంలోని ఏముఖ్యమంత్రి చేయని



విధంగా రేవంత్‌రెడ్డి చేశారని అచ్చంపేట్ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు. అసెంబ్లీ మీడియాపాయింట్ వద్ద షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌తో కలిసి మాట్లాడారు. బిజెపి ఎమ్మెల్యేలు రేషన్‌కార్డుకు రుణమాఫీ ముడపెట్టారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని పట్టాదారు పాసుపుస్తకం ఉంటే రైతు రుణమాఫీ వర్తిసుందన్నారు. రెండులక్షల రుణమాఫీ ఆగస్టు 15వరకు పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వాలకు సలహాలు సూచలు ఇవ్వాలి గానీ తప్పుడు ప్రచారాలు చేయొద్దని సూచించారు. ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఏపథకం తెచ్చినా ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తుందన్నారు.



**11లక్షల మందికే రుణమాఫీ**

**బిజెపి ఎమ్మెల్యేలు శంకర్, రామారావు పటేల్**

ఎస్ఎల్‌బిసి లెక్కల ప్రకారం రాష్ట్రంలో 30లక్షలమంది రైతులు ఉంటే కేవలం 11లక్షల మందికే రుణమాఫీ చేస్తున్నారని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మధ్య గందరగోళం సృష్టిస్తుందన్నారు. ఏ బ్యాంకర్ రైతు వద్ద ఉన్న రేషన్‌కార్డు చూసి రుణం ఇవ్వడం లేదని ..ప్రభుత్వం వడ్డీతో సంబంధం లేకుండా అసలు మాత్రమే మాఫీ చేయడం అనేది ఇచ్చిన హామీకి పొంతనలేదన్నారు. ఇచ్చిన హామీమేరకు పంటల భీమా పథకం ఇంతవరకు తీసుకురాలేదని ఫసల్ భీమా పథకం అమలు చేసి ఉంటే అనావృష్టి కారణంగా పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేదన్నారు. ఎలాంటి షరుతుల లేకుండా ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు.



# కేంద్ర బడ్జెట్ 2024-25

# 9 రంగాలు కీలకం

## ఉద్యోగ కల్పనే లక్ష్యంగా 'పిఎం ప్యాకేజి'

**తొలిసారి ఉద్యోగంలో చేరిన వారికి నెల వేతనం, రూ. 3వేల పిఎఫ్ రీయింబర్స్.**

**న్యూఢిల్లీ, జులై 23:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ఉపాధి కల్పనపై ప్రధానంగా దృష్టిసారించారు. ఆ దిశగా మూడు కొత్త పథ కాలను ప్రకటించారు. ఉద్యోగాల సృష్టిని ప్రోత్స హించేందుకుగానూ యాజమాన్యాలకూ ఉపశ మనాలు ప్రకటించింది. వేతనం సహా ఈపీఎఫ్ఓ చందా ద్వారా వీటిని అందించేందుకు సిద్ధమైంది. 'ప్రధానమంత్రి ప్యాకేజీ' కింద మూడు కొత్త పథకాలను ప్రవేశపెట్టారు. తొలిసారి ఉద్యోగంలో చేరేవారికి ఒక నెలవేతనం అందిస్తామని సీతా రామన్ తెలిపారు. సంఘటిత రంగంలోని అన్ని సెక్టార్లకు దీన్ని వర్తింప చేస్తామన్నారు. ప్రత్యక్ష నగదు బదిలీ పథకం కింద మూడు వాయిదాల్లో చెల్లిస్తామన్నారు. గరిష్ఠంగా రూ.15వేల వరకు అందజేయనున్నారు.దాదాపు 210లక్షల మందికి దీనిద్వారా ప్రయోజనం చేకూరే అవకాశం ఉన్నట్లు మంత్రి తెలిపారు. తయారీ రంగంలోనే అదనపు ఉపాధి కల్పనే లక్ష్యంగా రెండో పథకాన్ని తీసుకొచ్చారు. ఉద్యోగులతోపాటు యజమా న్యాలకు కూడా ప్రోత్సహకాలను ప్రకటించారు. ఉద్యోగుల భవిష్యత్ నిధి కంట్రిబ్యూషన్ ద్వారా దీన్ని అందజేయనున్నారు. ఉద్యోగం కల్పించిన నాటి నుంచి నాలుగేళ్లవరకు ఈ ప్రోత్సాహకాలు అందుతాయన్నారు. దాదాపు 30లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు.గరిష్ఠంగా రూ.లక్ష వేతనం ఉన్నవారికి దీన్ని వర్తింప జేస్తామన్నారు. అదనంగా ఉద్యోగాలు కల్పించిన యాజమాన్యాలకు రెండేళ్లపాటు రూ.3,000వరకు ఈపీఎఫ్ఓ కంట్రిబ్యూషన్ రీయంబర్స్ చేస్తామని మంత్రి తెలిపారు. దీనివల్ల 50లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనావేశారు. మహిళా ఉద్యోగులకు ప్రత్యేకహాస్టళ్లు, శిశు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని నిర్మలమ్మ ప్రకటించారు. తద్వారా ఉద్యోగాల్లో భాగస్వామ్యం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. మహిళల కోసం ప్రత్యేక నైపుణ్య కార్యక్రమాలు చేపడతామన్నారు. రాష్ట్ర ప్రభు త్వాలు, పరిశ్రమల సహకారంతో నైపుణ్య శిక్షణ కోసం ప్రధానమంత్రి ప్యాకేజీ కింద ఐదేళ్ల వ్యవధిలో 20లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ నిస్తా మన్నారు. 1,000 ఐటీఐలను హబ్ అండ్ స్పోక్ మోడల్ కింద ఉన్నతీకరిస్తామని వెల్లడించారు. విద్యావిధానంలో మార్పులు,కొత్త కోర్సులను ప్రవేశపెడతామన్నారు. మోడల్ స్కిల్ లోన్ కింద 7.5 లక్షల వరకు రుణాలను ప్రభుత్వ ప్రయోజిత ఫండ్ ద్వారా పూచీకత్తు ఇస్తామని కేంద్రం తెలిపింది. దీని వల్ల ఏటా 25,000 మంది విద్యార్థులకు లబ్ధిపొందుతారని ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రభుత్వ పథకాలు, విధానాల ద్వారా ఎలాంటిప్రయోజనం పొందని యువత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు ప్రకటించింది. విద్యాసంస్థల్లో విద్యకోసం తీసుకునే రూ.10 లక్షల వరకు రుణాలకు ఆర్థిక సాయం అందజేయనుంది. ఏటా లక్షమంది విద్యార్థులకు రుణ మొత్తం మూడుశాతం వడ్డీ రాయితీ ఇచ్చే ఇ-ఓచర్లు అందజేస్తామని ప్రకటించింది.



## కేంద్ర బడ్జెట్ సమతుల్య బడ్జెట్

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 23 ప్రభాతవార్త:** కేంద్రంలో ఎన్‌డిఏ నేతృత్వంలో మోడి ప్రభుత్వం ఆత్మ నిర్భర భారత్ నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశీయ ఉత్పత్తిని పెంపొందించడానికి, మధ్య తరగతి, ఎగువ మధ్యతరగతి వారికి పన్ను ఆదా ప్రకటించింది. వీధి వ్యాపారుల నుంచి మొదలు రైతులు, పారిశ్రామికవేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. సబ్ కే సాథ్ కా వికాస్‌లో భాగంగా పేదలకు శక్తివంతం చేయడం, అన్నదాత ఉత్పాదక సామర్థ్యాలను పెంచేలా కేంద్ర నిర్ణయం తీసుకుంది. కోటి పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాల గృహ అవసరాలకు తీర్చడానికి రూ.10లక్షల కోట్లు పెట్టుబడిని కేంద్రం బడ్జెట్‌లో ప్రతిపాదించింది. నాలుగు కోట్లమంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేసింది. వ్యవసాయ, అనుబంధరంగాలకు రూ.1.5లక్షల కోట్లు బడ్జెట్‌లో పెట్టాం. మహిళల,బాలికలకు లబ్ధి చేకూర్చే పథకాలకు రూ. 3లక్షల కోట్లు మేర ప్రతిపాదనలు చేసింది మోడి సర్కారు. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించేలా, పన్ను స్లాబ్‌లను మార్చింది. పెరిగిన స్టాండర్డ్ డిడక్షన్ ద్వారా నాలుగు కోట్ల మందికి మేలు జరుగనుందన్నారు.



## ఇది దేశహిత బడ్జెట్

### మోడీ విజనరీకి అద్దం పట్టేలా ఉంది

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జూలై 23 ప్రభాతవార్త:** నాగలికి రెండు ఎడ్ల మాదిరిగా అభివృద్ధి, సంక్షేమం సమ పాళ్లలో ఉండేలా నరేంద్రమోడి ఆధ్వ ర్యంలోని బిజెపి ప్రభుత్వం గొప్ప బడ్జెట్‌ను రూపొందించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారతదేశ ఉజ్వల భవిష్యత్తుకు ప్రతీకంగా ఉందన్నారు. 2047 నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్‌ను నెంబర్‌వన్‌గా చూడాలనే ప్రధానమంత్రి మోడి విజనరీని సాకారం చేసే దిశగా బడ్జెట్‌ను రూపకల్పన జరిగిందన్నారు. బడ్జెట్‌లో ఏకంగా రూ.11.50లక్షల కోట్లు మౌలిక రంగాల అభివృద్ధికి కేటాయించడం జరిగిందన్నారు. దేశం పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంట్‌కు ఇది నిదర్శనం అన్నారు. సామాన్యుడి మొదలు, రైతులు మహిళలు మధ్యతరగతి ప్రజలు పారిశ్రామివేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా ఉందన్నారు. కోటి కుటుంబాలకుపైగా ఇంటి అవసరాలకు తీర్చేలా నాలుగు కోట్ల మంది యువతకు ఉపాధి కల్పించేలా బడ్జెట్‌లో ప్రతిపాదించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణకు మొండి చేయి చూపారంటూ బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు అర్థరహితం అన్నారు. వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. దేశంలో తెలంగాణతో సహా వెనుకబడిన 150 జిల్లాల అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించబోతుందన్నారు. శాఖల వారీగా బడ్జెట్‌లో ఈ అంశంపై స్పష్టత వస్తుందన్నారు.

## ఉపాధి కల్పనకు నూతనాధ్యాయం..

### యువత, మహిళల సాధికారతకు పెద్దపీట : కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ, జులై 23:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉపాధి, అవకాశాల కల్పనకు కొత్త అధ్యాయం కల్పించిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. సంపన్నదేశంగా అవతరించేందుకు మార్గం సుగమం చేసిందని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పారిశ్రామిక కేంద్రంగా భారత్ ఆర్థిక వృద్ధిరేటును ప్రోత్సహించేందుకు ప్రధాని నరేంద్రమోడీ అచంచలమైన నిబద్ధతకు ప్రతిబింబంగా కేంద్ర బడ్జెట్ ఉందని మంగళవారం ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఆదాయం పన్ను అంచనా నిబంధనలను సరళతరం చేయడం ద్వారా వేతన జీవులకు ఉపశమనం కల్పించిందని తెలిపారు. బడ్జెట్ ఫర్ వికసిత్ భారత్ అనే హ్యాచ్ ట్యాగ్‌పై ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టిన అమిత్ షా భారతీయుల విశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు కేంద్ర బడ్జెట్ ప్రతిబింబంలా నిలిచిందని వ్యాఖ్యానించారు. రైతులకు పలు అవకాశాలు కల్పించడంతో పాటు మహిళలు, యువతకు సాధికారత కల్పించే దిశగా అడుగులేసిందన్నారు. తద్వారా సంపన్న దేశంగా, స్వయం సమృద్ధి భారత్ నిర్మాణానికి బడ్జెట్ కీలక ముందడుగు వేసిందని పేర్కొన్నారు. ప్రజానుకూల, అభివృద్ధి, అనుకూల మార్గదర్శన బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నా అని పేర్కొన్నారు.

## పేదల సొంతింటి కలకు చేయూత

### మహిళల పేరిట ఆస్తులు కొంటే సుంకం తగ్గింపు

### కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరాలు

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త :** పట్టణాల్లో నివసించే ప్రజల సొంతింటి కలను నిజం చేసేలా బడ్జెట్‌లో కేంద్రం పెద్దపీట వేసింది. ఇందుకోసం ఉద్దేశించిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకానికి ఐదేళ్లకు గాను రూ.2.2 లక్షల కోట్లు మేర సాయాన్ని బడ్జెట్‌లో ప్రతిపాదించింది. మంగళవారం పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పథకం కింద మూడు కోట్ల అదనపు ఇళ్లను ప్రకటించామనీ, ఇందుకోసం అవసరమైన కేటాయింపులు చేస్తున్నట్లు తెలిపారు. పీఎం ఆవాస్ యోజన 2.0లో భాగంగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడితో కోటి మంది పట్టణ పేద, మధ్య తరగతి కుటుంబాల గృహ అవసరాలను తీర్చేందుకు ఆర్థిక సాయం, వడ్డీ రాయితీలు కల్పించనున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె కీలక అంశాలను వెల్లడించారు. ఈ పథకంలో భాగంగా పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్ల నిర్మాణం కోసం ప్రకటించిన నిధులతో పట్టణ ప్రాంతాలలో ఇళ్ల నిర్మాణం కోసం తీసుకునే రుణాలపై వడ్డీ రాయితీ పథకాన్ని అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, దేశంలో రెంటల్ హౌసింగ్ మార్కెట్లను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం విధి విధానాలు రూపొందిస్తున్నదనీ, అద్దె ఇళ్ల లభ్యతను పెంచడంతో పాటు పారదర్శకత, నాణ్యత పెంపుపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు.



పారిశ్రామిక కార్మికులుకు డార్మిటరీ తరహా వసతితో అద్దె గృహాలను నిర్మిస్తామన్నారు. దీన్ని ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టనున్నామనీ, దేశంలో 30 లక్షల జనాభా పైబడిన ఎంపిక చేసిన నగరాల్లో వీక్లీ హాట్ (వారాంతపు అంగళ్లు) లేదా స్ట్రీట్ ఫుడ్ హబ్‌లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇదిలా ఉండగా, మహిళల పేరిట కొనుగోలు చేసే ఆస్తులపై సుంకాన్ని మరింతగా తగ్గించడంపై కేంద్రం దృష్టి సారిస్తోందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ విధానాన్ని పట్టణాభివృద్ధి పథకంలో భాగంగా అమలు చేయనున్నామనీ, పన్ను ప్రయోజనాలకు సంబంధించి ఆధార్ నంబర్ స్థానంలో ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడీని వినియోగించే పద్ధతిని నిలిపివేయాలని ఆమె ప్రతిపాదించారు. భారీ స్టాంప్ డ్యూటీలు వసూలు చేసే రాష్ట్రాలను తగ్గించేలా సూచిస్తామనీ, మహిళలు కొనుగోలు చేసే ఆస్తులపై సుంకాలను మరింతగా తగ్గించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు లోక్‌సభలో కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్ వెల్లడించారు.

## వ్యవసాయ ఉత్పాదకత, నైపుణ్యాభివృద్ధి, పట్టణాభివృద్ధికి ప్రాధాన్యం

### వికసిత్ భారత్ ఎన్డీయె లక్ష్యం

**న్యూఢిల్లీ,జులై 23:** వికసిత్‌భారత్, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తొమ్మిది ప్రాధాన్య అంశాలతో బడ్జెట్ రూపొందించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగకల్పన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత మౌలిక రంగం, పరిశోధన ఆవిష్కరణలు, తయారీ సేవలు భావితరం సంస్కరణలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. ఇక బడ్జెట్‌లో వేతన జీవులకు కూడా ఉపశమనం కల్పించారు. సామాన్యుని చేతిలో నిత్యం కదలాడే మొబైల్‌ఫోన్లధరలు కూడా ఇక తగ్గుతాయనే భావించాలి, బేసిక్ కస్టమ్స్ సుంకం15శాతానికి తగ్గించారు. పట్టణప్రాం తంలో గృహనిర్మాణం, పారిశ్రామికవాడల్లోని కార్మికుల కోసం అద్దెగృహాలనిర్మాణం, ముద్రారుణాలు పెంపు, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలు ఈసారి ప్రత్యేకంగాకనిపిస్తున్నాయి. ఏవిభాగానికి ఎంతెంతకేటాయింపులుజరిగాయో వివరాలిలా ఉన్నాయి. వేతన జీవులకు భారీ ఊరట లభించింది. ప్రామాణిక తగ్గింపు అంటే స్టాండర్డ్ డిడక్షన్‌ను 50 వేలనుంచి 75వేలకు పెంచారు. కొత్త పన్ను విధానం శ్లాబుల్లో మార్పులుచేసారు. ఈసారి మూడు లక్షలవరకూ ఎలాంటి పన్నులు ఉండవని నిర్మలమ్మ తేల్చి చెప్పేసారు.

మొబైల్‌ఫోన్లు మొబైల్ పిసిడిఎ, మొబైల్ ఛార్జర్లపై విధించే ప్రాథమిక కస్టంమ్స్ సుంకం 15శాతానికి తగ్గించారు. బంగారం వెండి దిగుమతులపై కస్టమ్స్ సుంకం ఆరుశాతానికి తగ్గించారు. ప్లాటినమ్‌పై 6.4శాతానికి కుదిస్తున్నట్లు ఆర్థిక మంత్రి వివరించారు. ప్రధాని ఆవాస్‌యోజన కింద గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూడు కోట్ల అదనపు ఇళ్లనిర్మాణం, అర్బన్ హౌసింగ్‌కోసం ఐదేళ్లలో రూ.2.2లక్షల కోట్లు కేటాయించారు. పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికులకోసం అద్దెగృహాల నిర్మాణం. పిపిపివిధానంలో ఈ రంగ కార్మికులకు డార్మిటరీ తరహా ఆవాసాలు నిర్మిస్తారు.

అన్నింటికంటే ముఖ్యంగా ఈసారి ముద్రా రుణాల సీలింగ్‌ను పెంచారు. ఇప్పటివరకూ పదిలక్షలు మాత్రమే ఉండే ఈ రుణాలను 20 లక్షలకు పెంచారు. బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధికి 2.66 లక్షలు కోట్లుకేటాయించడం గమనార్హం.

వ్యవసాయ రంగానికి కొంత ప్రాధాన్యం పెంచారు. రైతులనుంచి వస్తున్న నిరసనల దృష్ట్యా రైతు ఆగ్రహాన్ని చల్లార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ఎక్కువ ప్రోత్సహిస్తున్న కేంద్రం ఈ రంగంలోకి కోటి మంది రైతులను తీసుకొచ్చే ప్రణాళిక చేపట్టింది. ఐదు రాష్ట్రాల్లో కిసాన్‌క్రెడిట్ కార్డులు, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి 1.5 లక్షలకోట్లు కేటాయించడం గమనార్హం.

వచ్చేఐదేళ్లలో యువతలో నైపుణ్యాభివృద్ధికి గాను 20లక్షలమంది యువతకు తర్ఫీదు.వీరికి 500 పెద్ద కంపెనీల్లో ఇంటర్న్‌షిప్‌లు కల్పించాలని నిర్ణయం.

ఇక మౌలిక సదుపాయాల కల్పనకు రూ.11.11 లక్షలకోట్లు కేటాయించారు.జిడిపిలో ఈమొత్తం 3.4% సమానమని నిపుణులుచెపుతున్నారు. ఇక మహిళలు బాలికలకోసం మూడులక్షలకోట్లతో పథకాలున్నాయి. విద్య ఉపాధి నైపుణ్యాలకోసం 1.48 లక్షలకోట్లు వెచ్చిస్తారు.

అలాగే దేశవ్యాప్తంగా ఎంపికచేసిన నగరాల్లో స్ట్రీట్ ఫుడ్ హబ్‌లు ఏర్పాటు చేయాలని రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు 1.5 లక్షల కోట్లతో దీర్ఘకాల వడ్డీ రహిత రుణాలు ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది.

కొత్త ఉద్యోగులకు మూడు ప్రోత్సాహకాలు ప్రకటించారు. సంఘటిత రంగంలోకి ప్రవేశించిన తొలిసారి ఉద్యోగులకు ఒకనేల వేతనం మూడు వాయిదాల్లో గరిష్టంగా రూ.15 వేలు చెల్లిస్తారు. నెలకు గరిష్టంగా లక్షరూపాయలలోపు వేతనం ఉన్నవారు మాత్రమే అర్హులు. దీనివల్ల 2.10 కోట్లమంది యువతకు లబ్ది చేకూరుతుంది. ఇక పిఎం స్వనిధి కింద వందనగరాల్లో ప్రత్యేక వారాంతపు సంతలు ఏర్పాటుకు కూడా నిర్ణయించింది. మూలధన లబ్ది విధానం సరళీకరించి దీర్ఘకాలిక లబ్ధిపై 12.5శాతం పన్ను, స్టార్టప్‌లకు ప్రోత్సాహకాలతోపాటు ఏంజెల్ ట్యాక్స్ రద్దు చేసింది.



మంగళవారం రాష్ట్రపతి ముర్ముకు బడ్జెట్ వివరాలను వెల్లడిస్తున్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

## కొత్త పన్ను విధానంలో మార్పులు

### స్టాండర్డ్ డిడక్షన్ రూ.75వేలకు పెంపు

**న్యూఢిల్లీ, జులై 23:** బడ్జెట్‌లో వేతన జీవికి స్వల్ప ఊరటనిస్తూ కొత్త పన్ను విధానంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొన్ని మార్పులు చేశారు. పన్ను శ్లాబులో మార్పుతో పాటు, స్టాండర్డ్ డిక్షన్ విషయంలో ఊరటనిచ్చారు. ప్రస్తుతం స్టాండర్డ్ డిడక్షన్ రూ.50 వేలు ఉండగా ఆ మొత్తాన్ని రూ.75 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. స్టాండర్డ్ డిడక్షన్ మొత్తాన్ని 50 శాతం పెంచినట్లయింది. దీనివల్ల రూ.17,500 వరకు పన్ను ఆదా చేసుకోవచ్చని నిర్మలమ్మ ప్రకటించారు. పాత పన్ను విధానంలో మాత్రం ఎలాంటి మార్పులూ చేయలేదు. మంగళవారం తన బడ్జెట్ ప్రసంగంలో ఈ మేరకు ప్రకటన చేశారు. కొత్త పన్ను శ్లాబులు 2024 ఏప్రిల్ 1నుంచి వర్తిస్తాయి. 2025, 26 మదింపు సంవత్సరంలో ఈ విధానంలో ఊరట పొందవచ్చు. బడ్జెట్‌లో ప్రతిపాదించిన మార్పుల ప్రకారం ఎప్పటిలానే కొత్త పన్ను విధానంలో రూ.3 లక్షల వరకు ఎలాంటి పన్నూ ఉండదు. గతంలో రూ.3,6 లక్షల శ్లాబులో 5శాతంగా పన్ను ఉండేది. ఇప్పుడు ఆ పరిమితిని రూ.7లక్షలకు పెంచారు. ఆ మేర శ్లాబుల్లో స్వల్ప మార్పు చేశారు. గతంలో



రూ.6,9లక్షల శ్లాబుకు 10 శాతం పన్ను ఉండేది. అది కూడా రూ.7,10 లక్షలకు మారింది. దీంతో రూ.10 లక్షల వార్షికాదాయం ఉన్నవారికి 10 శాతం పన్ను వర్తించనుంది. ఈ మార్పులు పాత పన్ను విధానం ఎంచుకునే వారికి వర్తించవు. పెన్షనర్లకు ఇదే తరహా ఊరట కల్పించారు. పెన్షనర్లకు రూ.15 వేలుగా ఉన్న స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.25 వేలకు పెంచారు. 2023,24 ఆర్థిక సంవత్సరంలో మూడింట రెండొంతుల మంది కొత్త పన్ను విధానాన్నిం ఎంచుకున్నారని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఆ ఏడాది 8.61 కోట్ల రిటర్నులు దాఖలయ్యాయని తెలిపారు. సున్నా నుంచి రూ.3లక్షల వరకు పన్ను సున్నా. రూ.3,7లక్షల వరకు 5 శాతం పన్ను. రూ.7,10 లక్షల వరకు 10 శాతం పన్ను. రూ.10,12 లక్షల వరకు 15శాతం పన్ను. రూ.12, 15 లక్షల 20 శాతం పన్ను. రూ.15 లక్షల పైన 30 శాతం పన్ను.

| కొత్త పన్ను విధానం | |
|---|---|
| ఆదాయం (రూ.) | పన్ను (శాతాల్లో) |
| 0 ,3 లక్షలు | 0 |
| 3,6 లక్షలు | 5 |
| 6,9 లక్షలు | 10 |
| 9,12 లక్షలు | 15 |
| 12,15 లక్షలు | 20 |
| 15 లక్షల పైన | 30 |
| **పాత పన్ను విధానం** | |
| ఆదాయం (రూ.) | పన్ను (శాతాల్లో) |
| 0,2.5 లక్షలు | 0 |
| 2.5 లక్షలు,5 లక్షలు | 5 |
| 5 లక్షలు,10 లక్షలు | 20 |
| 10 లక్షలు పైన | 30 |
| (పాత పన్ను రేట్లు యథాతథం) | |

## ఆలయాల కారిడార్ ఏర్పాటుకు మద్దతు

### కేంద్ర బడ్జెట్‌లో నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,జులై 23:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌లో ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధికి వీలు కల్పించే ఆలయ కారిడార్‌ల అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని ప్రతిపాదించారు. కరోనా మహమ్మారి తగ్గు ముఖం పట్టిన తర్వాత పర్యాటకరంగం బాగా పెరిగింది. రెండేళ్లక్రితం ఆధ్యాత్మిక పర్యాటకులు 677 మిలియన్లమందికాగా 2022 నాటికి 1439 మిలియన్లకు పెరిగింది. ఆదాయం కూడా 7.9 మిలియన్ డాలర్లనుంచి 16.2 మిలియన్ డాలర్లకు పెరిగినట్లు పర్యాటక శాఖ వెల్లడించింది. అంతేకాకుండా ఈ రంగంలో జీవనోపాధికూడా పెరుగు తున్నదని వెల్లడించారు. ఈ దశాబ్దం చివరినాటికి భారత దేశంలో ఆధ్యాత్మిక పర్యాటకరంగంలో వంద మిలియన్ల మందికిపైగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. హైస్పీడ్ రైళ్లద్వారా మౌలిక సదుపాయాలు కనెక్టివిటీని అభివృ ద్ధిచేయడం చిన్ననగరాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విదేశీ పర్యాటకులకోసం మాల్స్, షాప్స్ ఏర్పాటుచేసేందుకు రాష్ట్రాలకు వడ్డీరహిత రుణాలుమంజూరు చేసారు. ఈ రకమైన అభివృద్ధిని ఆర్థిక ప్రోత్సాహకంగా కాకుండా అభివృద్ధిపరంగా చూడటం ప్రోత్సా హకరంగా ఉందని మంత్రులు వెల్లడించారు.దేశంలో మాత్రమే కాకుండా విదేశాల నుంచి కూడా ఎక్కువ మంది ప్రజలు ఆధ్యాత్మిక శ్రేయస్సును కోరుతున్నారు.



## సబ్సిడీలకు రూ.3.81 లక్షల కోట్లు, 7.8శాతం కోత

**హైదరాబాద్, జూలై 23 ప్రభాతవార్త:** దేశంలో ఆర్థిక స్థిరతమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పలు రంగాల రాయితీల్లో కోత విధించింది. ఆహారం, ఎరువుల, ఇంధన రంగాల్లో ఇస్తున్న సబ్సీలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మొత్తం సబ్సీడీల కోసం కేంద్రం రూ.3,81,175 కోట్లను కేటాయించారు. క్రితం యేడాది కేటాయించిన రూ.4,13,466 కోట్లతో పోలిస్తే ఇది 7.8శాతం తక్కువ. ఈ తగ్గింపు మధ్యంతర బడ్జెట్ అంచానలకు అనుగుణంగానే ఉండటం గమనార్హం.

ఆహార సబ్సిడీ కోసం రూ.2,05,250 కోట్ల కేటాయించింది. 2024 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సంలో ఈ మొత్తం రూ. 2,12,332 కోట్లుగా ఉంది. ధాన్యం సేకరణ వ్యయం, అమ్మకాల ద్వారా వచ్చిన ఆదయం మధ్య అంతరంతో పాటు 80కోట్ల మందికి ఇస్తున్న ఉచిత రేషన్‌లాంటివి సబ్సీడీల కిందకు వస్తున్నాయి. క్రితం యేడాది ఎరువుల రాయితీకి కేంద్రం రూ.1,88,894 కోట్లు కేటాయించగా, ప్రస్తుతం రూ.1,64,000కోట్లకు తగ్గింది. యూరియా, యూరియేతర ఎరువలతో పాటు డిఏపి, ఎంఓపి వంటి వాటి కోసం ఈ సబ్సిడీని కేంద్రం ఉపయోగిస్తుంది.

రైతులకు కావాల్సిన వస్తువులను అందుబాటులో ఉంచేలా తయారీ సంస్థలకు సైతం ప్రోత్సహకాలు అందిస్తు న్నారు. వంటగ్యాస్ సహా పెట్రోలియం సబ్సి డీల కోసం కేంద్రం రూ.11,925 కోట్లు ప్రక టించింది. క్రితంయేడాదితోపోలిస్తే రూ.12,240 కోట్లతో పోలిస్తే స్వల్పంగా తగ్గించింది.

## ఏరంగానికి ఎంత?

| బడ్జెట్ రంగం | కేటాయింపులు |
|---|---|
| రక్షణరంగం | రూ.4.56లక్షలకోట్లు |
| గ్రామీణాభివృద్ధి | రూ.2,65,808 కోట్లు |
| వ్యవసాయం | |
| అనుబంధ రంగాలు | రూ.1,51,851 కోట్లు |
| హోం వ్యవహారాలు | రూ.1,50,983 కోట్లు |
| విద్య | రూ.1,25,638 కోట్లు |
| ఐటి టెలికాం | రూ.1,16,342కోట్లు |
| ఆరోగ్యం | రూ.89,287 కోట్లు |
| ఇంధనరంగం | రూ.68,769కోట్లు |
| వాణిజ్యంపరిశ్రమల రంగం | రూ.47,559 కోట్లు |
| సాంఘిక సంక్షేమరంగం | రూ.47,559 కోట్లు |
| జమ్ముకాశ్మీర్‌కు బడ్జెట్‌లో | రూ.42,277కోట్లు |
| అండమాన్ | |
| నికోబార్ దీవులు | రూ.5985 కోట్లు |
| చండీగఢ్‌కోసం | రూ.5862 కోట్లు |
| లడఖ్‌కోసం | రూ.5958 కోట్లు |
| మహాత్మాగాంధీ | |
| ఉపాధి పథకం | రూ.86వేల కోట్లు |
| పరిశోధన, | |
| అభివృద్ధిప్రాజెక్టులు | రూ.1200 కోట్లు |
| అణుప్రాజెక్టులు | రూ.2228 కోట్లు |
| ఫార్మారంగంలో | |
| పిఎల్ఐ పథకం | రూ.2143 కోట్లు |
| సోలార్ పవర్‌గ్రిడ్‌కోసం | రూ.10,000 కోట్లు |
| ఎల్పీజీ డిబిటి రాయితీలకు | రూ.1500 కోట్లు |

**న్యూఢిల్లీ,జులై 23:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ప్రవేశపెట్టిన 48.21 లక్షలకోట్ల బడ్జెట్‌లో ఈసారి రక్షణరంగానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. వీటితోపాటు విద్యారంగం, మౌలిక వనరుల రంగాలకు కేటాయింపులు భారీ గా పెరిగాయి. దేశంలో డిజిటల్‌వ్యవస్థను పెంచేందుకుగాను ఐటి, టెలికాం రంగానికి కూడా కేటాయింపులు ఘనంగా ఉన్నాయి. గత ఏడాది బడ్జెట్‌తోపోలిస్తే ఈసారి పరిస్థితులకు అనుకూలంగాను, అవసరాలను బట్టికేటాయింపులు చేసినట్లు తెలుస్తోంది. సంక్షేమరంగానికి మాత్రం తక్కువ కేటాయింపులున్నాయి. 34 లక్షలకంటే ఎక్కువ జనాభా ఉన్న 14 నగరాలకు రవాణా ఆధారిత అభ్రివృద్ధిప్రణాళికలను మరింతపెంచారు. అలాగే మెట్రోనగరాలస్థాయిలో ఉన్న ప్రాంతాల్లో స్ట్రీట్‌ఫుడ్ హబ్‌లను పెంచాలనినిర్ణయించారు. ఇపుడు అమెరికా డాలర్‌తోపోలిస్తే రూపాయి మారకం విలువలు 83.69కి క్షీణించినందున మూలధన లబ్దిపై ప్రభుత్వం పన్ను పెంచిన తర్వాత రూపాయి రికార్డుస్థాయికి క్షీణించింది. వివిధ కేటాయింపులపరంగా వివరాలిలా ఉన్నాయి.

## తరిగేవి.. పెరిగేవి ఇవే

**న్యూఢిల్లీ,జులై 23:** పార్లమెంటుకు ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అనేక అంశాల్లో ఊరటనిచ్చారు. మొబైల్‌ఫోన్‌ధరలు, బంగారం, వెండి, రాగిధరలు తగ్గింపునకు దారితీసే చర్యలు ఊరట నిస్తున్నాయి. మొబైల్‌ఫోన్లు మొబైల్ ఛార్జర్లపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 15శాతానికి తగ్గించారు. బంగారం వెండిపై కస్టమ్స్ సుంకం ఆరుశాతం, ప్లాటినమ్‌పై 6.4శాతం తగ్గించారు. మూడు కేన్సర్ చికితనస మందులు ప్రాథమిక కస్టమ్స్ సుంకంనుంచి మినహాయింపు నిచ్చారు. దీనితో కేన్సర్ బాధితులకు ఊరట లభించన్నుది. మహిళలుధరించే వెండి బంగారు ఆభరణాలకు ఇపుడురిటైల్ మార్కెట్‌లో భారీ డిమాండ్ ఉంటుందనిఅ ంచనా.

| ధరలు తగ్గేవి | ధరలు పెరిగేవి |
|---|---|
| మూడు రకాల కేన్సర్ మందులు | ప్లాటినం వస్తువులు |
| | బంగారు కడ్డీలు |
| మెడికల్ ఎక్స్‌రే యంత్రాలు | కృత్రిమ ఆభరణాలు |
| మొబైల్‌ఫోన్లు,ఛార్జర్లు | సిగరెట్లు |
| చేపలు, రొయ్యలమేత | వంటగది చిమ్నీలు |
| తోలు వస్తువులు, | కాంపౌండ్ రబ్బరు |
| పాదరక్షలు, వస్త్రాలు | కాపర్ స్క్రాప్ |
| బంగారం, వెండి, ప్లాటినం | దిగుమతిచేసుకునే |
| తయారీ ఛార్జీలు | టెలికం పరికరాలు |

## మధ్యతరగతి ప్రజలకు భరోసా ఇచ్చే బడ్జెట్ ఇది: ప్రధాని మోడీ!

**న్యూఢిల్లీ, జులై 23 :** మధ్యతరగతి ప్రజలకు భరోసా ఇచ్చే బడ్జెట్ ఇదని మోడీ కొనియాడారు. లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై ప్రధాని మోడీ స్పందించారు.మధ్యతరగతి ప్రజలకు భరోసా ఇచ్చే బడ్జెట్ ఇదిని కొనియాడారు. దళితులు, అణగారిన వర్గాలకు శక్తినిచ్చే బడ్జెట్ అని పేర్కొన్నారు.'మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశాం. చిరు వ్యాపారులు, ఎంఎస్ఎంఈల అభివృద్ధికి కొత్త బాటలు వేశాం. మౌలిక, తయారీ రంగాలను బలోపేతం చేసేలా ఈ బడ్జెట్ ఉంది. దేశ ఆర్థికాభివృద్ధికిఈ బడ్జెట్ దోహదం చేస్తుంది. ఉద్యోగ కల్పన, స్వయం ఉపాధికి ప్రాధాన్యత ఇచ్చిం. ఎంప్లాయిమెంట్ లింక్‌డ్ స్కీమ్ ద్వారా కొత్త కల్పన జరుగుతుంది. కొత్త ఉద్యోగులకు తొలి జీతం మా ప్రభుత్వమే ఇస్తుంది. కోటి మందికి ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పిస్తున్నాం. ఇంటర్న్‌షిప్ ద్వారా గ్రామీణులకూ పెద్ద కంపెనీల్లో పనిచేసే అవకాశం ఉంటుంది' బడ్జెట్‌లో నైపుణ్యాభివృద్ధికిపెద్ద పీట వేశాం. యువతరం కలలు నెరవేర్చే బడ్జెట్ ఇది. గ్రామం నుంచి మహానగరం వరకూ అందర్నీ వ్యాపారవేత్తలను చేయడమే మా లక్ష్యం. ముద్రా రుణాల పరిధిని రూ.10లక్షల నుంచి రూ.20 లక్షల వరకు పెంచాం. భారత్‌ను గ్లోబల్ మ్యానుఫ్యాక్టరింగ్ హబ్‌గా మార్చుతున్నాం.

# ప్రతిష్టాత్మక చిత్రం బిఎస్ఎస్12



యాక్షన్ - హాల్క్ బెల్లం కొండసాయి శ్రీనివాస్ 12వ సినిమాని లెజండరీ కోడి రామకృష్ణ 75వ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకుంటూ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. పరిశ్రమలోకి అడుగుపెట్టి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న బెల్లం కొండ సాయి శ్రీనివాస్‌కి బిఎస్ఎస్12 ప్రతిష్టాత్మక చిత్రం బిఎస్ఎస్ 12 హైబడ్జెట్, అత్యుత్తమ సాంకేతిక విలువలతో మ్యాసీవ్ స్కేల్ రూపొందుతోంది. ఈ చిత్రానికి డెబ్యూటెంట్ లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తుండగా, మూన్‌షైన్ పిక్చర్స్ మహేష్ చందు నిర్మిస్తున్నారు. శివన్ రామకృష్ణ సమర్పిస్తున్న ఈ చిత్రం బెల్లం కొండ సాయి శ్రీనివాస్‌కి మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ. 400 ఏళ్లనాటి గుడి నేపథ్యంలో ఒకల్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం బెల్లం కొండ సాయి శ్రీనివాస్‌ను మునుపెన్నడూ చూడని అవతార్‌లో ప్రెజెంట్ చేస్తోంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో హీరో పురాతన ఆలయం ముందు నిలబడి ఉన్నాడు. గుడిపై సూర్యకిరణాలు పడడంతో పోస్టర్‌మొత్తం డివైన్ వైబ్ కనిపించింది. బెల్లం కొండ సాయి శ్రీనివాస్ తుపాకీ పట్టుకుని గుడిని చూస్తున్నారు. పోస్టర్ అదిరిపోయింది, గొప్ప ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. లుధీర్ బైరెడ్డి అన్ని కమర్షియల్ అంశాలతో కూడిన ఇంట్రస్టింగ్, పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. ఇప్పటికే షూటింగ్ ప్రారంభమైన ఈ సినిమా రేపటి నుంచి రెండో షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి అత్యుత్తమ టెక్నీషియన్లుగా పని చేస్తున్నారు. శివేంద్ర కెమెరామ్యాన్, లియోన్ జెమ్స్ సంగీతం అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్, శ్రీ నాగేంద్ర తంగాల ఆర్ట్‌డైరెక్టర్. తారాగణం: బెల్లం కొండ సాయి శ్రీనివాస్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: లుధీర్ బైరెడ్డి, నిర్మాత: మహేష్ చందు, సహ నిర్మాత: సాయి శశాంక్, బ్యానర్: మూన్‌షైన్ పిక్చర్స్, సమర్పణ: శివన్ రామకృష్ణ, డీవీపీ: శివేంద్ర, సంగీతం: లియోన్ జేమ్స్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ఆర్ట్: శ్రీనాగేంద్ర తంగాల, పబ్లిసిటీ డిజైనర్: అనంత్ కంచెర్ల, పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: వాల్స్ అండ్ ట్రెండ్ తదితరులు.

# 'శివం భజే' ట్రైలర్ విడుదల

ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 1న విడుదలకి సిద్ధంగా ఉన్న గంగా ఎంటర్టైన్‌మెంట్స్ 'శివం భజే' చిత్రం ట్రైలర్ నేడు విడుదల చేశారు. ఇటీవల విడుదలైన 'రం రంగ ఈశ్వరం' పాట లిరికల్ వీడియోకి ఇప్పటికే సామాజిక మాధ్యమాల్లో అనూహ్య స్పందన లభించడంతో చిత్ర నిర్మాత మహేశ్వరరెడ్డి రెట్టింపు ఉత్సాహంతో ఈ రోజు ట్రైలర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హీరో విశ్వక్‌సేన్, దర్శకుడు అనిల్ రవిపుడి, సంగీత దర్శకుడు తమన్ హాజరవ్వగా ట్రైలర్ అద్భుతంగా ఉందంటూ వాళ్లు ప్రశంసలు కురిపించారు. ట్రైలర్ చూస్తే ఇంటర్నేషనల్ క్రైమ్, మర్డర్ మిస్టరీ, సీక్రెట్ ఎజెంట్, శివుడి ఆటలాంటి అనేక అంశాలతో ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. వికాస్ బడిస నేపథ్య సంగీతం కొన్ని సన్నివేశాలని ఎలివేట్ చేయగా శివేంద్ర విజువల్స్ మరికొన్ని చోట్ల హైలైట్ అయ్యాయి. హీరో అశ్విన్ నటనలో విశ్వరూపం చూపించేలా ఉన్నారు. అప్సర్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ న్యూఏజ్ డివైన్ సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రంలో అశ్విన్ సరసన, దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటించారు. అర్బాజ్ ఖాన్, దిగంగనా సూర్యవంశీ, హైపర్ ఆది, మురళీశర్మ, సాయిధీన, బ్రహ్మాజీ, తులసి, దేవి ప్రసాద్, అయ్యాప్ప శర్మ, శకలక శంకర్, కాశీ విశ్వనాథ్, ఇనాయ సుల్తాన తదితరులు ఇందులో ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 'మా శివం భజే' ట్రైలర్ ఈవెంట్‌కి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన హీరో విశ్వక్‌సేన్‌కి దర్శకుడు అనిల్ రవిపుడికి, సంగీత దర్శకుడు తమన్‌కి ధన్యవాదాలు. విడుదలైన కాసేపటికే విజువల్స్, సంగీతం, నిర్మాణ విలువల గురించి ప్రశంసలు రావడం చాలా సంతోషంగా ఉంది. ఇటీవల విడుదల చేసిన మా మొదటి పాట 'రం రం ఈశ్వరం' కి వైపులా నుండి అద్భుతమైన స్పందన లభించింది. మా మ్యూజిక్ డైరెక్టర్ వికాస్ బడిస నేపథ్య గీతం, పాటలు ఈ చిత్రానికి చాలా బలమయ్యాయి. హీరో అశ్విన్‌బాబు నటనలో విశ్వరూపం చూపించారు. సినిమాటోగ్రాఫర్ శివేంద్ర దాశరథి విజువల్స్ ఇండస్ట్రీ అగ్ర నిపుణులు, ఉన్నతమైన సాంకేతిక విలువలతో మా సంస్థ గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ మొదటి చిత్రం ప్రతిష్టాత్మకంగా చిత్రీకరించాం. దర్శకుడు అప్సర్ వినూత్న కథ, కథనాలు అద్భుతంగావచ్చాయి. ఈ చిత్ర విజయంపై మేము పూర్తిగా నమ్మకంతో ఉన్నాం. ఆ మహేశ్వరుడి దీవెనలు, అన్ని వర్గాల ప్రేక్షకుల ఆశీస్సులతో ఆగస్టు 1న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. సాంకేతిక సిబ్బంది: ఎడిటర్: ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: సాహిసురేష్, మ్యూజిక్ డైరెక్టర్: వికాస్ బడిస, ఫైట్ మాస్టర్: పృథ్వీ, రామకృష్ణ, డీఓపి: దాశరథి శివేంద్ర, పిఆర్ఒ: నాయుడు సురేంద్ర కుమార్ - ఫని కందుకూరి (బియాండ్ మీడియా) మార్కెటింగ్: టాక్ స్కూప్, నిర్మాత, మహేశ్వర రెడ్డి మూలి, దర్శకత్వం: అప్సర్ తదితరులు.



## ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటున్న నభానటేష్

హీరోయిన్ నభానటేష్ మంచి పర్ ఫార్మర్ అనే పేరు అటు ప్రేక్షకుల్లో ఇటు చిత్ర పరిశ్రమలో ఉంది. తన రీసెంట్ మూవీ 'డార్లింగ్'తో ఈ గుర్తింపును మరింత పెంచుకుంది నభానటేష్. ఈ సినిమాలో స్ప్లిట్ పర్సనాలిటీ క్యారెక్టర్‌లో నభానటేష్ నటన అందరినీ ఆకట్టుకుంటోంది. ఐదారు వేరియేషన్స్‌లో నటించిన ప్రేక్షకుల్ని ఇంప్రెస్ చేస్తోంది నభా. ఆమె పాత్రకు ప్రేక్షకులు థియేటర్స్‌లో బాగా కనెక్ట్ అవుతున్నారు. కెరీర్ స్టారింగ్ లోనే నభాకు ఇలాంటి మంచి క్యారెక్టర్ దొరకడం ఆ క్యారెక్టర్‌లో ఆమె మెప్పించేలా పర్‌ఫార్మ్ చేయడం విశేషమనే చెప్పుకోవాలి. 'డార్లింగ్' సినిమా ట్రైలర్ రిలీజ్ నుంచే నభానటేష్ యాక్టింగ్‌కు అప్రిషియేషన్స్.. వచ్చాయి. ఇలాంటి పాత్రలో నటించాలనేది తన డ్రీమ్‌గా చెప్పుకుంది హీరోయిన్. 'డార్లింగ్' సినిమాలో ప్రియదర్శితో కలిసి నభానటేష్ నటించింది. ఈ చిత్రానికి అశ్విన్‌రామ్ దర్శకత్వం వహించారు. రొమాంటిక్ కామెడీగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించారు. గత వారం 'డార్లింగ్' సినిమా థియేటర్స్‌లోకి వచ్చింది.

# ఐదు భాషల్లో 'డబుల్ ఇస్మార్ట్'



ఉస్తాద్ రామ్ పోతినేనిన్, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ డెడ్లీ కాంబినేషన్‌లో మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్ చుట్టూ బజ్ చాలా స్ట్రాంగ్‌గా ఉంది. పోస్టర్‌లు, టీజర్, పాలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇది మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్, ప్రోమోలు ప్రామిస్ చేసినట్లు ఈమూవీలో మాస్, యాక్షన్, డ్రామా, ఎంటర్‌టైన్‌మెంట్ డబుల్ డోస్ ఉంటుంది. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ మూవీ గురువారం స్వాతంత్ర్య దినోత్సవం, సోమవారం రక్షా బంధన్ హాలీడేస్‌తో 5 రోజుల వీకెండ్ అడ్వాంటేజ్ ఉంటుంది. మేకర్స్ ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్‌తో కొలాబరేట్ అయ్యారు. డబుల్ ఇస్మార్ట్ తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ ఐదు భాషలు వరల్డ్ వైడ్ థియేట్రికల్ రైట్స్‌ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ నిరంబన్ రెడ్డి అండ్ చైతన్య రెడ్డి సొంతం చేసుకున్నారు. పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ హనుమాన్‌ని అందించిన డిస్ట్రిబ్యూషన్ హౌస్ చాలా గ్రాండ్‌గా ఐదు భాషల్లో డబుల్ ఇస్మార్ట్‌ని విడుదల చేయడానికి ప్లాన్ చేస్తోంది. పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్ నిర్మించిన ఈ సినిమాలో సంజయ్ దత్ పవర్‌ఫుల్ పాత్రలో నటించగా, రామ్ సరసన కావ్య థాపర్ హీరోయిన్‌గా నటించింది. మణిశర్మ సంగీతం అందించారు. సామ్ కె నాయుడు, జియాని జియానెలీ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ హ్యాండిల్ చేస్తున్నారు. నటీనటులు: రామ్ పోతినేని, సంజయ్ దత్, కావ్య థాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్, బ్యానర్: పూరి కనెక్ట్స్, వరల్డ్ వైడ్ రిలీజ్: ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్, సిఇఒ: విషు రెడ్డి, సంగీతం: మణిశర్మ, సినిమాటోగ్రఫీ: సామ్ కె నాయుడు, జియాని జియాన్నెలి, స్టంట్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్, పిఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: హ్యాష్ ట్యాగ్ మీడియా తదితరులు.






# 'డెడ్ పుల్ అండ్ వాల్వరిన్' తెలుగు ట్రైలర్

మార్వెల్ మూవీ యూనివర్స్‌లో మరో కొత్త సినిమా ఫ్యాన్స్‌ను ఉర్రూతలురించేందుకు రెడీ అయింది. డెడ్ పుల్ మూవీ ఫ్రాంచైజ్ నుంచి మూడో సినిమాగా డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ సినిమా ఈ జులై 26న విడుదలవ్వనుంది. ఈ సినిమాలో సూపర్ హీరో డెడ్ పుల్‌తో పాటు



మిలీనియమ్ సూపర్ హీరో ఎక్స్ మెన్‌లో మోస్ట్ ఫేవరేట్ వాల్వరిన్ కూడా సిల్వర్ స్క్రీన్‌పై ఫైట్లు చేయబోతున్నాడు. దీంతో ఒకేసారి ఇద్దరు హీరోలు చేయ బోయే అద్భుతమైన విన్యాసాలను మూవీ లవర్స్ డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ ద్వారా వీక్షించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ అండ్ ట్రైలర్స్‌కు వరల్డ్ వైడ్ విపరీతంగా క్రేజ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో మార్వెల్ టీమ్ ఈ సినిమాను అన్ని భాషల్లో ఉన్న సినీ అభిమానులను మరింత అలరించే విధంగా తీర్చిదిద్దేందుకు డబ్బింగ్ వెర్షన్స్‌ను సిద్ధం చేస్తున్నారు. తెలుగులో ఈ సినిమా డబ్బింగ్ ఫ్యాన్స్‌ను అత్యంత ఆకట్టుకుందనే విషయం తెలుగు ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది. తెలుగులో ఉన్న ట్రెండింగ్ పదాలను, యూత్ మధ్య విపరీతంగా వినిపించే పదాలతో ఉన్న డైలాగ్స్ ఈ సినిమాకు హైలెట్ అవ్వనున్నాను. తెలుగు సినీ అభిమానులు ఇటీవల ఇష్టపడిన కుర్చీమడతపెట్టి, కెవ్వుకేక, రింగ రింగ ఇలా అనేక అన్ లైన్ ట్రెండింగ్ కీ వర్డ్స్‌తో డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ తెలుగు వెర్షన్ సిద్ధం అయింది. ఈ చిత్రంలో వాల్వరిన్‌గా హుయ్ జాక్ మెన్, డెడ్ పుల్‌గా రయన్ రెనాల్డ్స్ కనిపించబోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా జులై 26న ఈ సినిమా భారీస్థాయిలో విడుదల అవుతుంది.

## 'తెలుసు కదా' రెగ్యులర్ షెడ్యూల్


స్టార్ బాయ్ సిద్దు జొన్నల గడ్డ టిల్లు స్క్వేర్ సెన్సేసనల్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ తర్వాత తన నెక్ట్స్ ప్రాజెక్ట్ 'తెలుసు కదా'తో అలరించబోతున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ మూవీలో డైరెక్టర్‌గా డెబ్యూ చేస్తున్నారు. నీరజ కోన, సిద్ధు స్టార్‌డమ్‌ను దృష్టిలో ఉంచుకుని పర్ఫెక్ట్ స్క్రిప్ట్‌ను రెడీ చేశారు. టాప్‌ప్రొడక్షన్ వాల్యూస్‌తో సినిమాలని నిర్మించే పీపుల్ మీడియా



ఫ్యాక్టరీ ఈ ప్రాజెక్ట్‌ను చాలా గ్రాండ్‌గా నిర్మిస్తోంది. ఈచిత్రం ఇప్పుడు రోలింగ్‌కి రెడీ అయ్యింది. 'తెలుసు కదా' రెగ్యులర్ షూటింగ్ ఆగస్ట్ 5 నుంచి ప్రారంభం కానుంది. ఈ కీలకమైన, లెన్తీ షెడ్యూల్‌లో టాకీ పార్ట్స్‌తో పాటు సాంగ్స్‌ని షూట్ చేస్తారు. హైదరాబాద్‌లో 30 రోజుల పాటు సాగే షెడ్యూల్ ఇది. మూవీ లీడ్ కాస్ట్ షూటింగ్‌లో పాల్గొంటారు. నిర్మాతలు ప్రీ- ప్రొడక్షన్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. టైటిల్ గ్లింప్స్ గ్రాండ్ ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌ని సూచిస్తుంది. రాశిఖన్నా, శ్రీనిధిశెట్టి హీరోయిన్స్‌గా కనిపించనున్న ఈ సినిమా కోసం సిద్ధూ జొన్నలగడ్డ స్టైలిష్‌గా మేకోవర్ కానున్నారు. వైవాహర్ష కీలక పాత్రలో నటిస్తున్నారు. హై బడ్జెట్‌తో టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్‌కూచిభొట్ల సహ నిర్మాత. ఈ సినిమాలో టాప్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.

# 'కంగువ' ఫస్ట్ సింగిల్ 'ఫైర్‌సాంగ్'

స్టార్ హీరో సూర్యనటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ' అక్టోబర్ 10న దసరా పండగ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈసినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ ప్రారంభించారు. సూర్య పుట్టిన రోజు సందర్భంగా 'కంగువ' సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'ఫైర్ సాంగ్' రిలీజ్ చేశారు.. ఈ పాటలో యుద్ధ వీరుడుగా సూర్యమేకోవర్, ఫెరోషియస్ లుక్స్ ఆకట్టుకుంటున్నాయి. దేవీశ్రీ ప్రసాద్ 'ఫైర్ సాంగ్'కు ఫైర్ ఉన్న పవర్‌ఫుల్ ట్యూన్ కంపోజ్ చేశారు. శ్రీమణి ఆకట్టుకునే లిరిక్స్ అందించగా అనురాగ్ కులకర్ణి ఎనర్జిటిక్‌గా పాడారు. 'ఆది జ్వాల.. అనంత జ్వాల.. వైర జ్వాల.. వీర జ్వాల.. దైవ జ్వాలా.. దావాగ్ని జ్వాల..' అంటూ ఈ పాట సాగుతుంది. 'ఫైర్‌సాంగ్' 'కంగువ' స్పెషల్ అట్రాక్షన్ కానుంది. 'కంగువ' చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. 'కంగువ' సినిమాను మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషర్స్ తెలుగులో గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్ జానర్‌లో ఇప్పటిదాకా తెరపైకి రాని ఒక ఒక కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకోబోతోంది సినిమా. పది భాషల్లో తెరకెక్కుతున్న 'కంగువ' త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. పలు అంతర్జాతీయ భాషల్లోనూ ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



నటీనటులు: సూర్య, దిశా పటాని, యోగి బాబు, బాబీ డియోల్ తదితరులు. టెక్నికల్ టీమ్: ఎడిటర్: నిశాద్‌యూసుఫ్, సినిమాటోగ్రఫీ: వెట్రిపళనిస్వామి, యాక్షన్: సుప్రీమ్‌సుందర్, డైలాగ్స్: మదన్‌కార్కే, కథ: శివ, ఆదినారాయణ, పాటలు: వివేక్, మదన్‌కార్కే, కాస్ట్యూమ్ డిజైనర్: అనువర్ధన్, దష్టపిల్లై, కాస్ట్యూమ్స్: రాజన్, కొరియోగ్రఫీ: శోభి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఏ జే రాజా, కో ప్రొడ్యూసర్: నేహా జ్ఞానవేల్ రాజా, పీఆరోవో: జీ ఎస్‌కే మీడియా ( సురేష్ - శ్రీనివాస్), ప్రొడ్యూసర్స్: కే ఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ దర్శకత్వం: శివ తదితరులు.

# 'ఆహో! విక్రమార్క' గ్రాండ్ రిలీజ్

బ్లాక్ బస్టర్ 'మగధీర'తో సహా పలు దక్షిణ భారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్షణీయమైన నటనతో దేవ్ కథానాయకుడిగా దేవ్ గిల్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న చిత్రం 'ఆహో! విక్రమార్క'. పేట త్రికోటి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను ఆగస్టు 30న భారీ ఎత్తున తెలుగు, తమిళ, హిందీ, కన్నడ భాషల్లో విడుదల చేస్తున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఇస్తూ మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. రిలీజ్ డేట్ పోస్టర్‌ను గమనిస్తే హీరో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తోన్న దేవ్ విలన్‌కు గట్టి పంచ్ ఇస్తున్నారు. ఈ సందర్భంగా హీరో దేవ్ మాట్లాడుతూ, అహో!విక్రమార్కతో, పోలీసుల ధైర్యం, అంకిత భావాన్ని గొప్పగా చూపించబోతున్నాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఆగస్టు 30 పాన్ ఇండియా లెవల్లో విడుదల చేస్తున్నాం. ఇప్పటి వరకు నాలోని నటుడిని ఓ కోణంలో చూసిన ప్రేక్షకులు మరో కోణాన్ని వెండితెరపై చూస్తారు అని అన్నారు. దర్శకుడు పేట త్రికోటి మాట్లాడుతూ,అహో!విక్రమార్క సినిమా పోలీసుల పవర్‌ను తెలియ చేసింది. సినిమాను అనుకున్న ప్లానింగ్ ప్రకారం రూపొందించాం. ఫస్ట్ లుక్, టీజర్‌లకు చాలా మంది స్పందన వచ్చింది. దేవ్‌ను సరి కొత్తగా చూస్తారు. ఆగస్టు 30న ఈచిత్రం పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది అన్నారు. నటీ నటులు: దేవ్, సాయాజీ షిండే, ప్రవీణ్ తార్డే, తేజస్విని పండిట్, చిత్ర శుక్లా, ప్రభాకర్, విక్రమ్ శర్మ, బిత్తిరి సత్తి తదితరులు. సాంకేతిక వర్గం: నిర్మాతలు: ఆర్తి దేవిందర్ గిల్, మీహిర్ కుల్జర్ని, అశ్విని కుమార్ మిస్రా, దర్శకత్వం: పేట త్రికోటి, కథ: పెన్మెత్స ప్రసాద్ వర్మ, సంగీతం: రవి బస్రూర్, ఆర్కో ప్రవో ముఖర్జీ, కెమెరా మెన్: కరమ్ చావ్లా, గురుప్రసాద్.ఎన్, ఎడిటర్: తమ్మిరాజు, ప్రొడక్షన్ డిజైనర్: కార్తీక్ విధతే, స్టంట్స్: రియల్ సతీష్, పిఆర్ఒ: వంశీ కాకా.



# ఆర్టీసీ ఉద్యోగుల జీవితభాగస్వాములకు వైద్యపరీక్షలు



మంగళవారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో రాష్ట్రస్థాయి హెల్త్ వలంటీర్ల సమావేశంలో మాట్లాడుతున్న సంస్థ ఎండి విసి సజ్జనార్

## ప్రతీ యేడాది గ్రాండ్ హెల్త్ చాలెంజ్ నిర్వహణ

### టిజిఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** గ్రాండ్ హెల్త్ చాలెంజ్‌లో భాగంగా ఆర్టీసీ ఉద్యోగుల జీవిత భాగస్వాములకు కూడా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని యాజమాన్యం నిర్ణయించిందని టీజీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ తెలిపారు. ఆగస్టులో వైద్య పరీక్షలను ప్రారంభించి వారి హెల్త్ ప్రొఫైల్ రూపొందించేలా సంస్థ ప్లాన్ చేస్తోందని పేర్కొన్నారు. మంగళవారం హైదరా బాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్‌లో రాష్ట్రస్థాయి హెల్త్ వాలంటీర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థ చేయని విధంగా ఆర్టీసీలోని ప్రతీ ఒక్క ఉద్యోగికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వారి హెల్త్ ప్రొఫైల్‌ను సిద్ధం చేసినట్లు తెలిపారు. మొదటి ఛాలెంజ్‌లో అద్దె బస్సుల డ్రైవర్లతో సహా 47 వేల మంది సంస్థ సిబ్బందికి రెండో ఛాలెంజ్‌లో 45 వేల ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ వైద్య పరీక్షల్లో తీవ్రమైన గుండె జబ్బులతో బాధపడుతున్న 450 మంది ఉద్యోగుల ప్రాణాలను కాపాడగలిగామని, గ్రాండ్ హెల్త్ చాలెంజ్‌లో మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. మంచి ఆహారం తీసుకుంటే ఆరోగ్యం అద్భుతంగా ఉంటుందని, ఈ విషయాన్ని సిబ్బందికి తెలియజేయాలని హెల్త్ వాలంటీర్లకు సూచించారు. ప్రతీ కుటుంబ సభ్యుడిని తమ కుటుంబ సభ్యుడిగా భావించి సేవ చేయాలన్నారు. మార్కెట్లో వస్తున్న పోకడలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంచుకోవాలని ఈ సందర్భంగా సజ్జనార్ సూచించారు. కాగా, గ్రాండ్ హెల్త్ చాలెంజ్‌లో భాగంగా అత్యుత్తమ పనితీరు కనబర్చిన హెల్త్ వాలంటీర్లను సజ్జనార్ ఘనంగా సన్మానించారు

# సీజనల్ వ్యాధుల నివారణకు ఇంటింటి జన సర్వే

### బాధితులకు వైద్యారోగ్య శాఖ సిబ్బంది అండగా ఉండాలి : మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల నివారణకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికి తిరిగి జన సర్వే చేయాలని వైద్యారోగ్య శాఖ సిబ్బందిని ఆ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశించారు. ఈమేరకు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళ వారం మంత్రి దామోదర సీజనల్ వ్యాధులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా మలేరియా, డెంగ్యూలను అరికట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి సర్వే చేపట్టాలన్నారు. వైరల్ ఫీవర్ నివారణకు అవసరమైన మందులను ఇంటింటికి తిరిగి జన సర్వే నిర్వహించిన బాధితులకు అవసరమైన మందులను అందజేయాలని మంత్రి అధికారులను, వైద్య సిబ్బందిని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల బారిన పడిన బాధితులకు వైద్య,ఆరోగ్య శాఖ సిబ్బంది అండగా నిలవాలని ఈ సందర్భంగా మంత్రి దామోదర అధికారులను ఆదేశించారు.

# సొంత బిడ్డ జైలులో ఉంటే కన్నతండ్రిగా బాధ ఉండదా?

### నేను అగ్నిపర్వతంలా ఉన్నా: బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 23:** తాను అగ్నిపర్వతంలా ఉన్నానని బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కెసిఆర్ అధ్యక్షతన బిఆర్ఎస్ఎల్పీ సమావేశమైంది. ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు,బడ్జెట్ నేపథ్యంలో అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. మండలిలో బిఆర్ఎస్ పక్షనేతగా మధుసూదనాచారిని నియమించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే నా కుమార్తెను జైలులో పెట్టారని ఆరోపించారు. సొంత బిడ్డ జైలులో ఉంటే కన్న తండ్రిగా బాధ ఉండదా? అంటూ ప్రశ్నించారు. క్లిష్ట పరిస్థితులు ఏమీ లేవని ఇంతకంటే ఇబ్బందికర పరిస్థితుల్లో తెలంగాణను సాధించామని స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఎమ్మెల్యే బాగా ఎదుగుతారని చెప్పారు. ఎక్కడో ఉన్న వారిని నేతలను చేస్తే పదవులు వచ్చాక పార్టీని వీడుతున్నారని పార్టీ వదిలి వెళ్లేవారిని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని కెసిఆర్ స్పష్టం చేశారు.

# ఎవరినీ కించపరిచే ఉద్దేశం లేదు

### సీనియర్ ఐఎఎస్ అధికారి స్మితాసబర్వాల్

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** ఎవరినీ కించపరిచే ఉద్దేశ్యం తనకు లేదని సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ స్పష్టం చేశారు. తన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలకు స్పందిస్తూ. ఇదే సమయంలో వివాదాస్పదం కోసమో తాను ఆ వ్యాఖ్యలు చేయలేదని వివరణ ఇచ్చారు. యూనియన్ పబ్లిక్ సర్వీస కమిషన్‌లో సంస్కరణలు తీసుకురావడానికి కేంద్రం నుండి సీనియర్, ఫీల్డ్ వర్క్ చేసిన అధికారుల అభిప్రయాం తీసుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగా రిజర్వే షన్ల అంశంలో నేను నా అభిప్రాయాన్ని మాత్రమే తెలియచేశానని పేర్కొన్నారు. తాను తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉంటానన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు నిధులు కేటాయించండి

### ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వల సుజాత

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు మూలధనం ఈక్విటీవాటా సమకూర్చాలని ఆర్యవైశ్య చైర్మన్ కల్వల సుజాత ఆర్థిక మంత్రికి వినతి పత్రం అందజేశారు. మంగళవారం ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్కను సుజాత కలిసి ఆర్యవైశ్యకార్పొరేషన్ సంస్థాగత అభివృద్ధికి వన రులు ఈ బడ్జెట్‌లో కేటాయించాలని కోరారు. ముఖ్యంగా స్టాఫ్ జీతాలు, ఆఫీస్ వ్యయాలు కేటాయించాలని కోరారు. సెక్రటేరియట్‌లో నోడల్ డిపార్టుమెంట్ జతపరిచి కార్పొరేషన్‌ను పర్యవేక్షణ చేయాలని సూచించారు. డ్రాయింగ్ డిస్బర్స్‌మెంటన ఆఫీసర్ డిసిగ్నేషన్ వంటివి కూడా ఏర్పాటుకు ఆర్థిక శాఖ అనుమతులు ఇవ్వాలని ఆమె వినతిపత్రంలో కోరారు.



# మెట్ సురక్ష బీమా రూ.95,01,186 చెక్కును అందజేసిన పిఎన్‌బి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 23:** హైదరాబాద్ జోన్‌లో సికింద్రాబాద్ సర్కిల్‌కు చెందిన కస్టమర్ రాజేశ్ పండారే ఆకాల మరణం కారణంగా ఆయన భార్య ప్రియాకం పండారేకు రూ.95లక్షల 01వేల 186 చెక్‌ను జోనల్ హెడ్ దీపక్‌కుమార్ శ్రీవాత్సవ,సర్కిల్ హెడ్ సుజీత్‌కుమార్ ఝూతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా దివంగత రాజేశ్ పండారే కుటుంబాన్ని ఓదార్చిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ హెడ్ దీపక్‌కుమార్ శ్రీవాత్సవ మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితుల్లో ఏ కుటుంబానికైనా భీమా రక్షణ భద్రత కలిసి వస్తుందన్నారు. అనుకోని పరిస్థితుల నుంచి మన కుటుంబాన్ని రక్షించుకోవడానికి మనమందరం తప్పనిసరిగా భీమా రక్షణ తీసుకోవలని పేర్కొన్నారు. ప్రియాంక మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితుల సమయంలో తనకు అండగా నిల్చిన పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# కుర్సీ బచావో బడ్జెట్..

### నిర్మలమ్మ బడ్జెట్‌పై రాహుల్ పెదవి విరుపు!

న్యూఢిల్లీ, జులై 23: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పెదవి విరిచారు. నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు బడ్జెట్ ప్రతిపాదనలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ పెదవి విరిచారు. నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించిన తర్వాత లోక్‌సభ వాయిదా పడింది. నిర్మలా సీతారామన్ బడ్జెట్ కేవలం అధికార పీఠాన్ని కాపాడుకునేందుకు ప్రవేశపెట్టిన బడ్జెట్ అని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. బిజెపి తన మిత్ర పక్షాలను బుజ్జగించేందుకు బూటకపు హామీలు గుప్పించి, ఇతర రాష్ట్రాలకు మొండిచేయి చూపిందని ఆరోపించారు. గత బడ్జెట్లు, కాంగ్రెస్ పార్టీ 2024 లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ముఖ్యాంశాలను అరువు తెచ్చుని కాపీ అండ్ పేస్ట్ బడ్జెట్ ను నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారని ఎద్దేవా చేశారు. 'క్రోనీ క్యాపిటలిస్టులను బుజ్జగించే బడ్జెట్ అంబానీ అదానీల పేర్లు వచ్చేలా ఎఎలకు రిలీఫ్ కల్పించే బడ్జెట్‌సామాన్యుడికి నో రిలీఫ్' అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. భారీ నిరుద్యోగ సమస్య జాతీయ సంక్షోభంగా మారిందని కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా అంగీకరించిందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. రాజకీయ అనివార్యతలు తప్పనిసరిగా మారిందని పేర్కొంది.

# 26న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సమావేశం

## పెద్దవాగు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు ఆధునీకరణపై రెండు రాష్ట్రాల సమావేశం

### కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఉభయ రాష్ట్రాల ఇఎన్‌సిలకు ఆదేశం

### జిఆర్ఎంబి చైర్మన్ అధ్యక్షత వహించాలి: కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ సూచన

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** గోదావరి నది యాజమాన్య బోర్డు ఈ నెల 26న తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇఎన్‌సిలతో సమావేశం ఏర్పాటు చేయ నున్నది. కేంద్రజలశక్తి మంత్రిత్వ శాఖ ఆదేశం మేరకు జిఆర్ఎంబి చైర్మన్ అధ్యక్షతన ఈ సమావేశంలో పెద్దవాగు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు ఆధునీకరణపై సమాలోచనలు చేయనున్నారు.

హైదరాబాద్ జిఆర్ఎంబి కార్యాలయంలో ఈ సమావేశం జరుగనున్నది. పెద్దవాగు ప్రాజెక్టు ఆధునీకరణ అంశం చాలా రోజులుగా పెండింగ్‌లో ఉంది.

మరోవైపు హైడ్రాలోజి కమిటీ వేసి గోదావరి నది నీటి పంపకాలు చేపట్టాలనే తలంపుతో గోదావరి నది యాజమాన్యం ఉంది. ఇప్పటికే సబ్‌బేసిన్‌ల వారీగా నీటిని పంపకాలు జరిగినా గోదావరి నదిపై సమగ్రంగా ఒక అవార్డు లేకపోవడంతో భవిష్యత్‌లో ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయిం పులకు ఇబ్బందులు వస్తాయనే భయంతో గోదావరి నది యాజమాన్యం ఉంది. ఇదే అభిప్రా యంతో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఉంది. జిఆర్ఎంబిలో జరిగే సమావేశానికి తరుచుగా హాజరుకావడానికి సిఇ ఎస్ఇలను కూడా నియమించాలని ఇరు రాష్ట్ర ఇఎన్‌సిలకు ఆదేశాలు జారీచేశారు. అదేవిధంగా గోదావరి నదిపై ఉన్న ప్రాజెక్టులను కూడా గోదావరి నది యాజమాన్య బోర్డుకు అప్పగించే అంశంపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది.

# నరసాపురం ఎంపిడిఒ వెంకటరమణ అదృశ్యం ఘటన విషాదాంతం

### విజయవాడ ఏలూరు కాలువలో లభ్యమైన వెంకటరమణ మృతదేహం

**విజయవాడ.జూలై23,ప్రభాతవార్త ప్రతినిధి:** నరసాపురం ఎంపీడీవో వెంకట రమణారావు అదృశ్యం ఘటన విషాదాంతమైంది. ఆయన మృతదేహాన్ని విజయవాడలోని ఏలూరు కాలువలో లభ్యమైంది. మంగళవారం పోలీసులు ఈ విషయాన్ని స్పష్టం చేసారు. మధురానగర్ రైలు పైవంతెన వద్ద ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది వెంకట రమణ శవాన్ని బయటకు తీశారు. ఎంపీడీవో అదృశ్యమై 8 రోజులు దాటినా ఆచూకీ తెలియలేదు. ఈ నెల 15న ఆయన మధురానగర్ రైలు వంతెన పైనుంచి ఏలూరు కాల్వలో దూకారు. దీనిపై గత వారం రోజులుగా ఎన్డీఆర్ఎఫ్ బలగాలు, పెనమలూరు పోలీసులు గాలింపు చేపట్టారు. ఏలూరు కాలువను పోలీసులు జల్లెడ పట్టారు. మధురానగర్ పైవంతెన పిల్లర్‌కు చిక్కుకున్న మృతదేహాన్ని గుర్తించారు. దూకిన ప్రదేశానికి కిలోమీటర్ దూరంలోనే శవం లభ్యమైంది. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని చూసి ఎంపీడీవో కుమారులు, ఇతర కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. నరసాపురం ఎంపీడీవోగా పనిచేస్తున్న వెంకటరమణ రావు(వెంకటరమణ) విజయవాడ నగర శివారుల్లోని కానూరు మహాదేవపురం కాలనీలో నివాసముంటున్నారు. ఆయన సెలవు రోజుల్లో ఇంటికి వస్తుంటారు. ఈ నెల 10వ తేదినుంచి 20వ తారీఖు వరకు ఆయన సెలవు పెట్టి కానూరు వచ్చారు. ఈ నెల 15న మచిలీపట్టణంలో పని ఉందంటూ ఇంట్లో చెప్పి వెళ్లారు. ఆ రోజు రాత్రి 10గంటలకు ఇంటికి ఫోన్ చేసి,తాను బందరులో ఉన్నానని తెలిపారు. రావడం ఆలస్యమవుతందని తెలి పారు. తరువాత ఆయన ఆచూకీ తెలియలేదు. ఆయన ఫోన్‌కుడా పనిచేయలేదు., అర్ధరాత్రి దాటాక " నా పుట్టిన రోజైన 16వ తేదీయే,నేను చనిపోయే రోజు కుడా,అందరు జాగ్రత్త" అని భార్యకు ఫోన్ మెసేజ్ పంపించారు. దాంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఈ నెల 16వ తేదిన పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేసారు. వెంటనే దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు రమణారావు వాహనం మచిలీపట్టణం రైల్వే స్టేషన్‌లో ఉన్నట్లు గుర్తించారు. దాంతో వారు విజయవాడ,మచిలీపట్టణం ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. ఎంపీడీవో అదృశ్యం వెనుక మాధవాయిపాలెం పెర్రీ రేవు పాటదారు రూ.లక్షలో బకాయిలు ఉండటమే కారణమంటు న్నారు. నరసాపురం పరిధిలోని ఈ రేవుపై పంటు నిర్వహణలో నరసాపురం,బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినీటి పల్లి మండల పరిషత్తులకు భాగస్వామ్యం ఉంది. నిర్వహణ బాధ్యత నరసాపుకం అధికారులది, ఎన్నికల కోడ్ తరువాత ఈ రేవు నిర్వహణకు రెండుసార్లు నోటిఫికేషన్ ఇచ్చినా పాటదారులు ముందుకు రాలేదు. దీంతో గతంలో ఏర్పాటైన జెపిసీ సమావేశమై ఏప్రిల్1 నుంచి రేవు నిర్వహణను గత పాటదారుకు రోజువారి చెల్లింపుల ప్రాతిపదికన అప్పగించింది. ఆయన రూ.54 లక్షలు బకాయిపడ్డారు. దీంతో అధి కారులు రేవును ఈ నెల 3న స్వాధీనం చేసుకుని నిర్వహణ చేపట్టారు. జేపీసీ సభ్యులుగా ఉన్న ప్రజాప్రతినిధులు వైకాంగ్రెస్ పార్టీ నాయకులు కావడంతో పాటదారుకు మద్దతుగా అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

# అణువిద్యుత్ ఉత్పత్తికి భారీ కేటాయింపులు



**న్యూఢిల్లీ, జులై 23:** భారత అణువిద్యుత్ రంగం పట్ల ఈ బడ్జెట్‌లో సానుకూల స్పందన లభించింది. వికసిత్‌భారత్‌లో అణువిద్యుత్‌రంగం కీలక పాత్ర పోషించనున్నదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. చిన్న రియాక్టర్ల అభివృద్ధికి భారత్ సిద్ధంగా ఉందని మరోవైపు అణువిద్యుత్‌రంగంలో తొలిసారిప్రైవేటు పెట్టు బడులను కూడా ఆహ్వానిస్తున్నట్లు ఆమె చెప్పారు. చిన్న రియాక్టర్ల అభివృద్ధిపై సీరియస్‌గా దృష్టిసారించాలని నీతి ఆయోగ్‌ప్రభుత్వాన్ని కోరుతోంది. ఈ రంగంలోని ప్రైవేటు సెక్టార్‌ను అనుమతించడం పెద్ద పరిణామమని నీతి ఆయోగ్‌లోని సైన్స్ అండ్ టెక్నాలజీ సభ్యుడు వికె సారస్వత్ తెలిపారు. ముంబయిలోని న్యూక్లియర్‌పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ భువన్‌చంద్ర పాఠక్‌కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు. సీతారామన్ తన బడ్జెట్‌ప్రసంగంలో భారత్ స్మాల్ రియాక్టర్ల ఏర్పాటులో భారత్ స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల పరిశోధన అభివృద్ధిలో మాప్రభుత్వంప్రైవేటు సెక్టార్‌తో డకలిసి పనిచేయనుంద్దని మధ్యంతర బడ్జెట్‌లో ప్రకటించిన ఆర్ అండ్ డి నిధులు ఈ రంగానికి అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఇంధనరంగానికి 68,769 కోట్లు కేటాయించడం సంతోషకరమని వారన్నారు.

# సబ్‌కలెక్టరేట్‌లో కాలిన ఫైల్స్‌పై సిఐడి దర్యాప్తు

### పోలీసుల అదుపులో రెవెన్యూ శాఖ కీలక అధికారులు, వేర్వేరుగా అనుమానితుల విచారణ, సెల్‌ఫోన్లు, కాలిన ఫైల్స్ సీజ్

**మదనపల్లె, జులై 23 ప్రభాతవార్త :** అన్నమయ్యజిల్లా మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో చోటు చేసుకొన్న అగ్ని ప్రమాదంలో కీలకమైన డాక్యుమెంట్లు, రికార్డులు, కంప్యూటర్లు దగ్ధమైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై రెండవ రోజు మంగళవారం సిఐడి ఛీఫ్ రవిశంకర్ అయాన్నర్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఈ దర్యాప్తులో సబ్‌కలెక్టరేట్‌లో గతంలో విధులు నిర్వహించిన ఆర్డీఓ ఎంఎస్.మురళి, ప్రస్తుత ఆర్డీఓగా ఉన్న హరిప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. దీంతో పాటు సబ్‌కలెక్టరేట్‌లో 22-ఏ విభాగానికి సంబంధించి విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ గౌతంతేజ్‌ను, కిందిస్థాయి సిబ్బందిని అదుపులోకి తీసుకొని వేర్వేరుగా విచారణ చేపడుతున్నారు. వీరు వినియోగిస్తున్న సెల్‌ఫోన్లు సీజ్ చేయడం జరిగింది. అదే విధంగా అగ్నిప్రమాదంలో అరకొరగా కాలిన డాక్యుమెంట్లును క్షుణ్ణంగా పరిశీలించి సీజ్ చేయడం జరిగింది. జిల్లా ఎస్పి విద్యాసాగర్‌నాయుడు, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఏఎస్‌పి రాజ్‌కమల్ ఆధ్వర్యంలో పోలీసులు వివిధ బృందాలుగా ఏర్పడి అగ్ని ప్రమాదానికి బాధ్యులుగా పేర్కొంటున్నవారిని వేర్వేరు చోట్ల ముమ్మరంగా విచారణ చేపడుతున్నారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాయచోటి ఆర్డీఓ రంగస్వామి, డిఆర్ఓ సత్యనారాయణ, రాజంపేట ఆర్డీఓ మోహన్‌రావులు వేర్వేరుగా మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్ కార్యాలయాల్లో రెవెన్యూ అధికారులను ముమ్మరంగా విచారణ చేపడుతున్నారు. మదనపల్లె డివిజన్ పరిధిలోని 22-ఏ విభాగానికి సంబంధించిన భూములు, డికేటి భూముల వివరాలు, ఇటీవల కబ్జాలకు గురైన భూముల వివరాలు, ఎన్ఓసి ఇచ్చిన



వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అగ్ని ప్రమాద ఘటనలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హస్తం ఉందంటూ పలు ఆరోపణలు రావడంపైన సిఐడి అధికారులు ఆ కోణంవైపు కూడా ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఆయన ప్రధాన అనుచరునిగా మదనపల్లెలో ఉంటున్న రైస్‌మిల్ మాధవరెడ్డిని కూడా అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. వారి స్వగృహంలో ఉన్న కీలక డాక్యుమెంట్లు కూడా స్వాధీనంచేసుకొంటున్నట్లు తెలిసింది. మాధవరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారన్న వార్త డివిజన్ పరిధిలో దావాలంగా వ్యాపించడంతో వైకాపా కీలక నేతల్లోనూ,రెవెన్యూ అధికారుల్లో భయాందోళనల నెలకొంది. మదనపల్లె సబ్‌కలెక్టరేట్ అగ్నిప్రమాదంపై స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జోక్యం చేసుకొని సీరియస్ కావడంపట్ల ఈ ఘటనపై నిగ్గు తేల్చేందుకు సిఐడి, పోలీసు, రెవెన్యూ ఉన్నతాధికారులు ముమ్మరంగా దర్యాప్తులు చేపడుతున్నారు. డిఎస్‌పి కార్యాలయంలో దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిసింది. కోట్లాది రుపాయల భూములకు సంబంధించి కీలకమైన డాక్యుమెంట్లు అగ్నికి ఆహుతి కావడం పట్ల ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రెండు రోజుల్లో ఈ ప్రమాద ఘటనపై సిఐడి నిగ్గు తేల్చనున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా అగ్నిమాపక, ట్రాన్స్‌కో శాఖలకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ అగ్నిప్రమాదంపై రెండు రోజులుగా సబ్‌కలెక్టరేట్‌లో దర్యాప్తు చేస్తు న్నారు. అన్నమయ్య, చిత్తూరు, అనంతపురం జిల్లాలకు చెందిన కీలకమైన అధికారులు అందరూ ఈ దర్యాప్తులో నిమగ్నమై ఉన్నారు. దర్యాప్తు సమయంలో సబ్‌కలెక్టరేట్ లోకి మీడియాను అనుమతించలేదు. చిత్తూరు జిల్లాలోని పుంగనూరు తహశీల్దార్ కార్యాల యంలో కూడా డిఎస్‌పి విష్ణురఘువీర్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు.



# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరం

### కేంద్ర బడ్జెట్ కేటాయింపుల తీరుపై కెటిఆర్ ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 23:** బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మరోసారి దక్కింది గుండు సున్నానేనని ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కెటిఆర్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో దాదాపు 35 హామీలపై నిర్ణయం తీసుకోవాలని గతంలో కెసిఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేయడంతో పాటు అనేకసార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశారని కెటిఆర్ గుర్తు చేశారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేదని మండిపడ్డారు. తెలుగింటి నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని ఆశించామని దక్కింది శూన్యమన్నారు. 48లక్షల 21వేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారని విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్,బిహార్‌కి మాత్రమే ఇచ్చి మిగిలిన 26 రాష్ట్రాలను చిన్నచూపు చూడడటం నిజంగా బాధాకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం పేరు చెప్పి తెలంగాణ రాష్ట్ర డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్,బిహార్‌కు దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలన్నారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అన్న విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రాంతీయపార్టీల శక్తులను బలోపేతం ఎందుకు చేసుకోవాలో మరోసారి ఈ ఘటన తెలుపుతుందన్నారు. పార్లమెంట్‌లో కూర్చున్న బిజెపి,కాంగ్రెస్ ఎంపీలు,కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్‌లో మాట్లాడలేదని కెటిఆర్ ఆక్షేపించారు. అదే గులాబీ కండువా కప్పుకున్న ఎంపీలు పార్లమెంట్ లో గనుక ఉంటే కేంద్ర ప్రభుత్వ వైఖరిని గట్టిగా వ్యతిరేకించే వాళ్లని స్పష్టం చేశారు. మరోసారి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి దగా జరిగిందని బిఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి అన్నారు. 2024- 25 ఆర్థిక సంవత్సరం కేంద్ర బడ్జెట్‌పై ఆయన స్పందించారు. బడ్జెట్ ప్రసం గంలో కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ తెలంగాణ పేరెత్తలేదని ఆక్షేపించారు.

# అర్బన్ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన

### 100 నగరాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు: కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్

**న్యూఢిల్లీ, జులై 23:** దేశంలో పెరుగుతున్న జనాభాకు తగినట్లుగా నగరాల్లో మరింత మెరుగైన సేవలు అందించడంపరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం కల్పించడం వీధి వ్యాపారాలకు అండగా నిలవడం వంటివి కేంద్ర బడ్జెట్‌లోప్రాధాన్యతాంశాలుగా మారాయి. టౌన్‌ప్లానింగ్ స్కీమ్స్‌ను ఉపయోగించి ప్రధాననగరాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాలను క్రేమపీ అభివృద్ధిచేయాలనినిర్ణయించింది. తొమ్మిది అంశాల్లో అర్బన్ డెవలప్‌మెంట్‌కూడా ఒకటిగా ఉంది. నగ రాలను అభివృద్ధి కేం ద్రాలుగా మా ర్చేందుకు రాష్ట్రా లతో కలిసి పని చేస్తామని ఆర్థిక ట్రాన్సిట్‌ప్రణాలిక ఆధారంగా ఈ లక్ష్యం సాధిస్తామని



వెల్లడించారు. టౌన్‌ప్లానింగ్ స్కీమ్స్‌ను ఉపయోగించి ప్రధాన నగరాలకు ఆనుకున్న ఉన్న ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. సుమారు 100 నగరాల్లో పెట్టుబడులకు సిద్ధంగా పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలుండే ప్లగ్ అండ్‌ప్లే ఇండస్ట్రియల్‌పార్కుల అభివృద్ధికి సహకారం ఇస్తామన్నారు. వీటికోసం రాష్ట్రాలు, పిపిపి పద్దతిలో అమలుచేస్తామన్నారు. జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి పథకం కింద 12 పారిశ్రామిక పార్కులు మంజూరుచేస్తున్నట్లు ప్రకటించారు. 30 లక్షలు జనాభా పైబడిన 14 నగరాల్లోట్రాన్సిట్ ఓరియెంటెడ్ డెవలప్‌మెంట్‌కు ప్రణాళికవేసారు. నివాసాలు, వ్యాపార కేంద్రాలు, ఆహ్లాద ప్రదేశాలకు రవాణా సదుపాయాలకు నడక దూరం మాత్రమే ఉండేలాచూడటం ఈ పథకం ప్రత్యేకత. రాష్ట్రప్రభుత్వాలు ఆర్థిక సంస్థల భాగస్వామ్యంతో 100 నగరాల్లో నీటి సరఫరా, మురుగునీటి శుద్ధి ఘన వ్యర్థాల నిర్వహణను ప్రోత్సహిస్తామనిమంత్రి తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గ్రామీణ పట్టణప్రాంతాల్లో మూడు కోట్ల అదనపు ఇళ్ల నిర్మాణం. అర్బన్ హౌసింగ్ ఐదేళ్లలో రూ.2.2 లక్షలకోట్లు కేటాయించినట్లు తెలిపారు.

# పిల్లల భవిష్యత్‌కు భరోసానిచ్చే ఎన్‌పిఎస్ వాత్సల్య స్కీమ్

### బడ్జెట్‌లో కొత్త స్కీమ్‌ను ప్రకటించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 23:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో మరో కొత్త పథకాన్ని ప్రకటించారు. అదే ఎన్‌పిఎస్ వాత్సల్య. ఇది పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ దీర్ఘ కాలిక పొదుపు పథకాన్ని తీసుకువచ్చారు. ఈ పథకంలో పిల్లల తల్లి దండ్రులు,సంరక్షకులు పిల్లల పేరుపై పాలసీలు తీసుకోవచ్చు. పిల్లలకు మెజ ారిటీ వయసు వచ్చాక ఈ పథకాన్ని నేషనల్ పెన్షన్ సిస్టమ్ స్కీమ్‌గా మార్చు కునే వీలు సైతం ఉంటుంది. పిల్లల భవిష్యత్‌కు భరోసా ఇచ్చేందుకు ఈ పథకం ఎందో ఉపయోగకరంగా ఉండనున్నది. నేషనల్ పెన్షన్ స్కీమ్‌లో పిల్లల పేరుతో కొంత డబ్బును ఆదా చేసుకునేందుకు అవకాశం ఉన్నది.



# ఆస్ట్రియా ఓపెన్‌లో ప్రికార్వర్టర్స్‌కు సుమిత్

**న్యూఢిల్లీ :** భారత్ టాప్ ర్యాంక్ టెన్నిస్ ఆటగాడు సుమిత్ నాగల్ ఏటీపీ 250 కిట్జ్‌బుహెల్ (ఆస్ట్రియా) ఓపెన్‌లో ప్రిక్వార్టర్స్‌కు చేరాడు. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్ నాగల్ 6-4, 1-6, 7-6 (7/3)తో స్లొవేకియాకు చెందిన లుకాస్ క్లెయిన్‌ను ఓడించాడు. తొలి సెట్‌లో నెగ్గినా తర్వాత వెనుకబడ్డ నాగల్ నిర్ణయాత్మక మూడో సెట్‌లో పుంజుకుని ప్రిక్వార్టర్స్‌లో ప్రపంచ 45వ ర్యాంక్ స్పెయిన్ ఆటగాడు పెడ్రో మార్టిన్‌తో తలపడనున్నాడు.

# మూడోసారైనా ట్రోఫీ గెలిచేనా?

## రెండు ఎడిషన్లలోను భారత్‌కు భంగపాటు

## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మూడో ఎడిషన్‌కు రెడీ




**న్యూఢిల్లీ :** ఈ సారి ఎలాగైనా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యుటిసి) ట్రోఫీని సాధించాలనే పట్టుదలతో టీమిండియా అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్‌ల్లో పాయిట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నా, ట్రోఫీని ఎంత వరకూ సాధించగలదనేది ఉత్కంఠభరితంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మూడో ఎడిషన్ ఫైనల్ మరి కొద్ది నెలలో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు ఇంగ్లండ్‌లోని లార్డ్స్ మైదానం ఆతిథ్యం ఇచ్చే అవకాశం ఉంది. గత రెండు ఎడిషన్లలో భారత్ జట్టు ఫైనల్స్ లోకి ప్రవేశించినప్పటికీ గెలవలేకపోయింది. ఇప్పుడు మూడోసారి ఫైనల్స్‌కు చేరుకునేందుకు సిద్ధమవుతోంది. ఇక వెస్టిండీస్‌తో జరిగిన మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను ఇంగ్లండ్ 2-0 తేడాతో కైవసం చేసుకుంది. ఇంగ్లీష్ విజయం తర్వాత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అణనీయమైన మార్పు చోటు చేసుకుంది. అయితే డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో భారత్ జట్టు అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సిరీస్‌లో ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌లు ఆడిన భారత్ జట్టు 6 విజయాలు, 2 ఓటములు, 1 డ్రాతో ముగిశాయి. దీంతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో 74 పాయింట్లను సాధించింది. ఇది 68.52 గెలుపు శాతంతో ముందంజలో ఉంది. అయితే వర్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో టీమిండియా ఫైనల్ ఆడుతుందనేది మాత్రం ఖచ్చితంగా తెలియ లేదు. భారత్‌తో పాటు, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్థాన్ జట్లు కూడా ఫైనల్ రేసులో ఉన్నాయి. దీంతో టీమ్ ఇండియాకు రాబోయే సిరీస్ చాలా కీలకంగా ఉంటుంది. రెండు సిరీస్‌ల ద్వారా భారత్ జట్టు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరుకునేలా చూసుకునే అవకాశం కలుగనుంది. ఇక ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ జట్టు నేరుగా ఫైనల్‌కు చేరాలంటే తదుపరి మూడు సిరీస్‌లలో 2 గెలిస్తే సరిపోతుంది. ఇక్కడ భారత్‌కు బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా ప్రత్యర్థులుగా ఉన్నాయి. కాగా న్యూజిలాండ్‌తో టీమిండియా మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. అలాగే బంగ్లాదేశ్‌తో టీమిండియా 2 మ్యాచ్‌ల టెస్టు సిరీస్, ఓర్డర్ గవాస్కర్ టెస్టు సిరీస్‌లో భారత్, ఆస్ట్రేలియా జట్లు 5 మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఇక్కడ భారత్ క్రికెట్ జట్టుకు అతి పెద్ద సవాలు ఆస్ట్రేలియా కావడంతో ఈ సిరీస్‌కు ముందు న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌లతో జరిగే అన్ని మ్యాచ్‌లు గెలిస్తే సరిపోతుంది. దీని ద్వారా టీమిండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ కోసం బాటలు వేసుకుకునే వీలుంటుంది. అలాగే రాబోయే 10 టెస్టుల్లో టీమిండియా 6 నుండి 7 మ్యాచ్‌లు గెలిచినా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్ ఆడటం ఖాయమవుతుంది. బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లతో స్వదేశంలో జరిగే ఐదు టెస్టుల్లో టీమిండియా గెలిచినట్లయితే, ఆస్ట్రేలియాతో సిరీస్‌లో ఒత్తిడి ఉండదు. బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లు సిరీస్‌లో కొన్ని మ్యాచ్‌లు ఓడిపోయినా ఆస్ట్రేలియాతో జరిగే టెస్టు సిరీస్ ద్వారా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్ కోసం ఎదురు చూడాల్సి ఉంటుంది. అందువల్ల బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లతో భారత్‌లో జరగనున్న టెస్టు సిరీస్‌ల దనఖరవా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని నిర్ధారించుకోవడం టీమిండియాకు అత్యవసరం కానుంది.




# ఒలింపిక్స్‌లో భారత్ నుండి ఐదుగురే

**న్యూఢిల్లీ :** పారిస్ ఒలింపిక్స్-2024లో ఐదు క్రీడల్లో భారత్ నుండి ఐదుగురు అథ్లెటిక్స్‌కు పక్కాగా పతకాలు ఖాయమంటూ ధీమాతో ఉన్నారు. వాస్తవానికి పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ నుండి 100 మందికి పైగా అథ్లెట్లు పాల్గొంటున్నారు. ఒక్క షూటింగ్‌లోనే అథ్లెట్ల సంఖ్య 21కు చేరుకుంది. కానీ కొన్ని క్రీడల్లో కేవలం భారత్ నుండి ఒక్కరే ప్రవేశిండమే కాకుండా పతకంపై ఆశతో ఉన్నారు. ఈ పారిస్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుక ఈనెల 26వ తేదీన జరగనుంది. అయితే దాని ఈవెంట్‌లు మాత్రం ముందుగా ప్రారంభమవుతాయి. ఇందులో భారత్‌నుండి ఒక్కో క్రీడకు ఒక్కో అథ్లెట్ మాత్రమే పాల్గొంటున్నారు. ఇందులో వెయిట్ లిఫ్టింగ్ ఒకటి. మీరాబాయి దాను భారత్ నుండి పాల్గొనే ఏకైక వెయిట్ లిఫ్టర్ కావడం విశేషం. మహిళల 49 కేజీల విభాగంలో ఆమె పాల్గొననుంది. ఈమె తప్ప భారతదేశం నుండి మరే ఇతర వెయిట్ లిఫ్టర్ పురుషులు లేదా, మహిళల విభాగంలో పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించ లేకపోయారు. టోక్యో ఒలింపిక్స్‌లో మీరాబాయి రజత పతకం సాధించింది. ఈ ఒలింపిక్స్‌లో కూడా మీరాబాయి నుండి బంగారు పతకాన్ని భారత్ ఆశిస్తోంది. ఇక తులిక మాన్ తన క్రీడలో భారతేశానికి ప్రాతినిధ్యం వహించిన రెండవ భారతీయ అథ్లెట్.
జూడోలో మహిళల 78 కిలోల బరువు విభాగంలో ఆమె ప్రవేశించనుంది. పతకం సాధించడం ద్వారా భారత్‌కు కీర్తి ప్రతిష్టలు తెచ్చే అవకాశం తూలికా ముందుంది. ఇక రోయింగ్ క్రీడలో కూడా సింగిల్స్ ఈవెంట్‌లో బాల్‌రాజ్ పన్వర్ మాత్రమే కనిపించనున్నాడు. పురుషుల సింగిల్స్ స్కల్స్ ఈవెంటల్‌లో భారత్‌కు ఇవే పతకాల ఆశలు కల్పిస్తున్నాయి. అలాగే పారిస్ ఒలింపిక్స్‌లో పోటీ పడుతున్న ఏకైక గుర్రపు స్వారీ అనస్ అగర్వాలా. దేశంలో గుర్రపు స్వారీ అంత ప్రసిద్ధ క్రీడ కాకపోయినా, అగర్వాలా 140 కోట్ల భారతీయుల ఆశా కిరణంగా మారింది. కాగా రెజ్లింగ్ గేమ్‌లో చాలా మంది రెజ్లర్లు తమ లక్‌ను టెస్ట్ చేసుకునేందుకు సిద్ధమయ్యారు. అయితే వారిలో ఎక్కువ మంది మహిళలే. పురుషుల విభాగంలో అమన్ సెహ్రావత్ మాత్రమే పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు పతకాన్ని తీసుకురానున్నాడనే అంచనాలు భారీగానే ఉనానయి. ప్రపంచ నెంబర్ 6, హర్యానాకు చెందిన ఈ అమన్ 20 ఏళ్ల రెజ్లర్ బంగారు పతకాన్ని గెలుచుకునేందుకు పెద్ద పోటీదారుగా నిలిచాడు.

# శ్రీలంక కొత్త కెప్టెన్‌గా అసలంక

### భారత్ టి20 కోసం జట్టు ఏర్పాటు

### లంకలో అడుగుపెట్టిన టీమిండియా

**న్యూఢిల్లీ :** భారత్‌తో ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభం కాబోయే టీ 20 సిరీస్ కోసం శ్రీలంక జట్టు సిద్ధమైంది. టీమిండియాతో తలపడే జట్టుకు కెప్టెన్‌గా చరిత్ అసలంకను నియమిస్తూ శ్రీలంక క్రికెట్ బోర్డు నిర్ణయం తీసుకుంది. జట్టు వివరాలను మంగళవారం ప్రకటించింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టి20 ప్రపంచ కప్-2024లో తొలి రౌండ్ లోనే నిష్క్రమించి ఘోర ప్రదర్శన చేసిన అనంతరం వనిందు హసరంగ కెప్టెన్సీ బాధ్యతల నుండి తప్పుకున్నాడు. దీంతో భారత్‌తో జరిగే టి20 సిరీస్ నిమిత్తం కొత్త జట్టుతో పాటు, కొత్త కెప్టెన్సీ నియామకం అనివార్యమైంది. ఇక సీనియర్లు ధనుంజయ డిసిల్వ, ఏంజెలో మాథ్యూస్ ఈ సిరీస్‌కు ఎంపిక కాలేదు. మరో ఇద్దరు సీనియర్లు దినేశ్ చండీమల్, కుశాల్ జనిత్ పెరేరా జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చారు. తాజాగా ముగిసిన లంక ప్రీమియర్ లీగ్‌లో సత్తా చాటిన అవిష్క, ఫెర్నాండో, చమిందు విక్రమ సింఘే, బిసుర ఫెర్నాండో కూడా జట్టులో చోటు దక్కించుకున్నారు. సదీర సమరవిక్రమ, దిల్షన్ మధుషంకలను సెలక్టర్లు పక్కనపెట్టడం విశేషం. భారత్‌తో జరిగే టి20 సిరీస్‌కు ప్రకటించిన జట్టులో చరిత్ అసలంక (కెప్టెన్), పథుమ్ నిస్సంక, కుశాల్ జనిత్ పెరేరా, అవిష్క ఫెర్నాండో, కుశాల్ మెండిస్, దినేశ్ చండిమల్, కమిందు మెండిస్, దసున్ షనక, వనిందు హసరంగ, దునిత్ వెల్లలగే, మహేశ్ తీక్షణ, చమిందు విక్రమ సింఘే, మతీశ పతిరణ, నువానన తుషార, దుష్మంత చమీరా, బిసుర ఫెర్నాండో ఉన్నారు. కాగా శ్రీలంకతో టీ 20 సిరీస్ ఈ నెల 27వ తేదీ నుండి మొదలు కానుంది. ఈ నెల 27, 28, 30 తేదీల్లో మూడు టీ 20 సిరీస్‌లు జరుగనున్నాయి.

# మేజర్ లీగ్‌లో శాన్‌ఫ్రాన్సిస్కో ఘన విజయం



**న్యూఢిల్లీ :** మేజర్ లీగ్ క్రికెట్-2024 ఎడిషన్‌లో స్టీవ్ స్మిత్ నేతృత్వంలోని వాషింగ్టన్ ఫ్రీడం తొలి ఓటమిని చవి చూసింది. శాన్‌ఫ్రాన్సిస్కోతో మంగళవారం జరిగిన నామమాత్రపు మ్యాచ్‌లో ఆ జట్టు డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన వాషింగ్టన్ 15.3 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం అంతరాయం కలిగించడంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన యూనికార్న్స్‌కు టార్గెట్ నిర్దేశించారు. యూనికార్న్స్ లక్ష్యం 14 ఓవర్లలో 177 పరుగులుగా నిర్ధారించబడింది. భారీ లక్ష్య ఛేదనలో ఆది నుండే దూకుడుగా ఆడిన యూనికార్న్స్ మరో రెండు బంతులు మిగిలి ఉండగానే విజయతీరాలకు చేరింది. జోస్ ఇంగ్లిస్ 17 బంతుల్లో 45 పరుగులు, ఒక ఫోరు, 6 సిక్సర్లు, సంజయ్ కృష్ణ మూర్తి 42 బంతుల్లో 79 పరుగులు, 5 ఫోర్లు, 6 సిక్సర్లతో నాటౌట్‌గాను, హసన్ ఖాన్ 11 బంతుల్లో 32 పరులు, 4 ఫోర్లు, 3 సిక్సర్లతో నాటౌట్‌గా సిక్సర్ల వర్షం కురిపించి తమ జట్టును గెలిపించారు. అంతకు ముందుకు ట్రివిస్ హెడ్ 36 బంతుల్లో 56 పరుగులు, 5 ఫోర్లు, 3 సిక్సర్లు, స్టీవ్ స్మిత్ 31 బంతుల్లో 56 పరుగులు, 5 ఫోర్లు, 4 సిక్సర్లు చేసి చెలరేగడంతో వాషింగ్టన్ భారీ స్కోరు చేసింది. ఆండ్రియస్ గౌస్ 29 పరుగులతో నాటౌట్‌గాను, రచన్ రవీంద్ర 16 పరుగులతో ఒక మోస్తరు స్కోర్లు చేశారు. పాయింట్ల పట్టికలో వాషింగ్టన్ , యూనికార్న్స్ తొలి రెండు ప్లే ఆఫ్స్ బెర్తులను ఖరారు చేసుకోగా, టెక్సాస్ సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ న్యూయార్క్ మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నాయి.

# వాణిజ్యం

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, జూలై 23:** బడ్జెట్ వేళ దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదుడుకుల అనంతరం ఫ్లాట్‌గా ముగిసాయి. బడ్జెట్ ప్రవేశానికి ముందు లాభాల్లో ట్రేడయిన సూచీలు, మార్కెట్ సంబంధిత ప్రకటనలు చేయడంతో భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా లాంగ్‌టర్మ్ కేపిటల్ గెయిన్స్ పన్నును 10శాతం నుంచి 12.5 శాతానికి, షార్ట్‌టర్మ్ కేపిటల్ గెయిన్స్ టాక్స్‌ను 15శాతం నుంచి 20శాతానికి, సెక్యూరిటీ ట్రాన్జాక్షన్ టాక్స్‌ను స్వల్పంగా పెంచుతున్నట్లు నిర్మలమ్మ ప్రతిపాదించడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బ తీసింది. దీంతో ఇంట్రాడేలో గరిష్టాల నుంచి సెన్సెక్స్ 1500 పాయింట్ల మేర కుంగింది. సెన్సెక్స్ ఉదయం 80,724.30 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. బడ్జెట్ ప్రసంగం ప్రారంభమయ్యాక కూడా స్థిరంగానే కొనసాగింది. ఆయా పన్నుల ప్రస్తావన రావడంతో నష్టాల్లోకి జారుకున్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఇంట్రాడేలో 79,224.32 వద్ద కనిష్టానికి చేరింది. చివరికి 73.04 పాయింట్లు నష్టపోయి 80,429.04 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 30.20 పాయింట్ల నష్టంతో 24,479.05 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.73 రూపాయలుగా ఉంది. టైటాన్, ఐటిసి, అదానీ పోర్ట్స్, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్ వంటి షేర్లు పుంజుకోగా, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 82.40 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2409 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.

# సుజ్లాన్ టార్గెట్ ధర రూ.58!




**ముంబై, జూలై 23:** దేశీయంగా అనేక కార్పొరేట్ కంపెనీలు ప్రస్తుతం తమ మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలో రెన్యూవబుల్ రంగానికి చెందిన సుజ్లాన్ ఎనర్జీ కంపెనీ అదరగొట్టే లాభాలను నమోదు చేసింది. కంపెనీ ప్రకటించిన కన్సాలిడేటెడ్ ఫలితాలు ఇన్వెస్టర్లను అబ్బురపరుస్తున్నాయి. 2024 ఏప్రిల్-జూన్ మధ్య కాలానికి కంపెనీ లాభాలు ఆకాశమే హద్దుగా చెలరేగాయి. దీంతో లాభాలు గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 200 శాతం పెరిగి రూ.302 కోట్లుగా నమోదైంది. ఇదే క్రమంలో కంపెనీ వ్యాపార ఆదాయం త్రైమాసికంలో 50శాతం పెరిగి రూ.2,016 కోట్లుగా నమోదైంది. గత యేడాది ఇదే సమయంలో కంపెనీ ఆదాయం కేవలం రూ.1,348 కోట్లుగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు గ్రీన్ అండ్ క్లీన్ ఎనర్జీ దిశగా అడుగులు వేస్తున్నవేళ భవిష్యత్తులో మరిన్ని వ్యాపార లాభాలను తెచ్చిపెడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ ఆనంద్ రాఠి సుజ్లాన్ ఎనర్జీ కంపెనీ షేర్లకు టార్గెట్ ధరను రూ.58గా నిర్ణయించింది. రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం 2025 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను ఆమోదించడానికి సుజ్లాన్ బోర్డు సమావేశం అయింది. సుజ్లాన్ ఇటీవలే యేడాది గరిష్టస్థాయి రూ.56.49 కి చేరింది. ఇది జూన్ 2010 తర్వాత స్టాక్ చూసిన అత్యధిక ధర. అలాగే ఐసిఐసిఐ సెక్యూరిటీస్ స్టాక్ టార్గెట్ ధరను రూ.60గా, మోర్గాన్ స్టాన్లీ రూ.58.5గా నిర్ణయించాయి. ఆనంద్ రాఠి సుజ్లాన్ డామన్ ప్లాంట్‌ను సందర్శించింది. ఇది విండ్‌టర్బైన్‌ల కోసం నాసెల్‌లను తయారు చేస్తుంది. 2004లో ప్రారంభించబడిన ఈ ప్లాంట్ ప్రపంచవ్యాప్తంగా సరఫరా చేయబడిన 20 గిగావాట్ల టర్బైన్‌లోల 60శాతానికిపైగా దోహదపడింది. పెరుగుతున్న డిమాండ్ అందిపుచ్చుకోవడానికి కంపెనీ సిద్ధంగాఉన్నట్లు బ్రోకరేజ్ చెబుతోంది. 2026లో టర్న్అరౌండ్ సమయాన్ని తగ్గించడానికి, భద్రతా ప్రమాణాలను పెంచడానికి కంపెనీ తన ప్లాంట్‌ను ఆటోమేట్ చేయాలని యోచిస్తోంది.

# బడ్జెట్ వేళ సూచీలు పడిపోవడానికి కారణాలు..




**ముంబై, జూలై 23:** కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెడుతుండడంతో స్టాక్ మార్కెట్లో ఉత్కంఠ నెలకొన్న విషయం విదితమే. మార్కెట్‌లో వచ్చే లాభాలపై పన్నులను పెంచాలని కేంద్ర మంత్రి ప్రతిపాదించే వెంటనే ఇంట్రాడే సెషన్‌లో సెన్సెక్స్ 1.2శాతానికిపైగా పడిపోయింది. అలాగే నిఫ్టీ 1.3శాతం తగ్గింది. భారతీయ స్టాక్ మార్కెట్లో నష్టాలు రావడానికి మార్కెట్ నిపుణులు రెండు కారణాలు చెబుతున్నారు. ప్రబలంగా ఉన్న ఎఫ్ అండ్ఒ ట్రేడింగ్‌ను నియంత్రించే లక్ష్యంతో సీతారామన్ ఎస్‌టిటి రేటును 0.01శాతం నుంచి 0.02 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. దీంతో బడ్జెట్ అనంతరం ఈక్విటీ, ఇండెక్స్ వ్యాపారులు తమ ట్రేడ్‌లకు రెట్టింపు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఇక అన్ని ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్ ఆస్తులపై దీర్ఘకాలిక మూలధన లాభాలపై 10 శాతం నుంచి 12.5 శాతం పన్నురేటును పెంచనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. కొన్ని ఆర్థిక ఆస్తులపై స్వల్పకాలిక లాభాలు ఇకపై 15 శాతం నుంచి 20శాతం పన్ను రేటుకు పెంచనున్నట్లు ప్రకటించారు. దీంతో స్టాక్ మార్కెట్లో నష్టాలు రావడానికి ఇది కూడా ఒక కారణంగా చెబుతున్నారు.

# బడ్జెట్‌కు ముందు రూ.19వేల కోట్లు కోల్పోయిన 'ముఖేష్'




**ముంబై, జూలై 23:** బడ్జెట్ ప్రకటించడానికి ముందు స్టాక్ మార్కెట్ దేశంలోని అతిపెద్ద కంపెనీల షేర్లు పతనం ప్రారంభమయ్యాయి. బడ్జెట్ ప్రకటనకు ముందే ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.19వేల కోట్లకుపైగా నష్టాన్ని చవిచూసింది. సెన్సెక్స్ వరుసగా రెండో రోజు పతనమవుతోంది. కంపెనీ షేర్లు రూ.3వేల దిగువన ట్రేడయ్యింది. ఒకరోజు క్రితం రిలయన్స్ షేర్లు మూడున్నర శాతం పతనంతో ముగియగా, కంపెనీ వాల్యుయేషన్ రూ.73వేల కోట్లకుపైగా క్షీణించింది. బడ్జెట్‌కు కొద్ది నిమిషాల ముందు స్టాక్ మార్కెట్‌లలో దేశంలోని అతిపెద్ద కంపెనీ షేర్లలో క్షీణత నమోదైంది. కంపెనీ షేర్లు 0.90 శాతం అంటే రూ.26.85 పతనంతో రూ.2,975.20 వద్ద ట్రేడయ్యాయి. ట్రేడింగ్ సెషన్‌లో కంపెనీషేర్లు కూడా రోజు దిగువ స్థాయి రూ.2,973కి చేరాయి. అయితే కంపెనీ షేర్లు ఉదయం రూ.3004.95తో సానుకూల ఫ్లాట్ నోట్‌తో ప్రారంభమయ్యాయి. ఒక రోజు క్రితం రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో 3.50శాతం క్షీణత కనిపించింది. ఆ తర్వాత కంపెనీ షేర్లు రూ.3001.10 వద్ద ముగిసాయి. ఇక కంపెనీ వాల్యుయేషన్ గురించి మాట్లాడితే బడ్జెట్ ప్రారంభానికి 35 నిమిషాల ముందు రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.19వేల కోట్లకుపైగా నష్టాన్ని చవిచూసింది. ఒక రోజు క్రితం స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ విలువ రూ.20,30,488.32 కోట్లు. జూలై 23న కంపెనీ షేర్లు రోజు కనిష్ట స్థాయి రూ.2,973కి చేరుకోగా, కంపెనీ మార్కెట్ విలువ రూ.20,11,476.38 కోట్లకు చేరుకుంది. అంటే బడ్జెట్‌కు 35 నిమిషాల ముందు కంపెనీ వాల్యుయేషన్ రూ.19,011.94 కోట్ల నష్టాన్ని చవిచూసింది.

# కళతప్పిన బులియన్ మార్కెట్



**ముంబై, జూలై 23:** బడ్జెట్ వేళ బులియన్ మార్కెట్ కళతప్పింది. మంగళవారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. గత కొన్నేళ్లుగా నగలు, వజ్రాల ఎగుమతి వ్యాపారులు ప్రభుత్వానికి చేస్తున్న డిమాండ్ ఇప్పుడు నెరవేరింది. బంగారంపై ఉన్న బేసిక్ కస్టమ్స్ డ్యూటీని ఈ సారి బడ్జెట్లఓ తగ్గించారు. బంగారం, వెండి వస్తువులు, కడ్డీలపై కస్టమ్స్ డ్యూటీని 15శాతం నుంచి 6శాతానికి కుదించారు. ఇక ప్లాటినమ్, పల్లాడియం, ఓస్మియుమ్, రుథేనియం, ఇరీడియంపై 15.4శాతం నుంచి 6.4శాతానికి తగ్గించారు. ఈ నిర్ణయంతో భారత్ నుంచి పుత్తడి ఆభరణాల ఎగుమతులు పెరుగుతాయని ఆశిస్తున్నారు. తక్కువకు ముడిబంగారం కొనుగోలు చేసి, దేశీయంగా దానికి అదనపు విలువను జోడించి విక్రయించే అవకాశాలు మెరుగయ్యాయి. బడ్జెట్ ఎఫెక్ట్ అప్పుడే పుత్తడిపై పడింది. బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ప్రకటనతో బంగారం మార్కెట్లో ధరలు భారీగా పతనం అయ్యాయి. మధ్యాహ్నానికి ఎంసిఎక్స్‌లో 10 గ్రాముల బంగారం ధర ఒక దశలో రూ.4వేలు తగ్గి రూ.68,500కు చేరుకుంది. వెండి కూడా కిలో 2,500 రూపాయలు తగ్గి 84,275 రూపాయల వద్ద ట్రేడయింది.

# ఇకపై మొబైల్ ఫోన్స్, ఛార్జర్లు చీప్..



**న్యూఢిల్లీ, జులై 23:** మొబైల్ ఫోన్లు, మొబైల్ పిసిబిఎలు, మొబైల్ ఛార్జర్లపై దిగుమతి సుంకాన్ని 20 శాతం నుంచి 15శాతానికి తగ్గించారు. నిర్మలా సీతారామన్. గత 6 సంవత్సరాలలో దేశీయ ఉత్పత్తి మూడు రెట్లు పెరిగింది. దీంతో పాటు మొబైల్ ఫోన్ల ఎగుమతి 100 రెట్లు పెరిగింది. ఈ క్రమంలో మొబైల్ ఫోన్లు, మొబైల్ పిసిబిఎలు, మొబైల్ చార్జర్లపై దిగుమతి సుంకాన్ని 15శాతానికి తగ్గిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. బడ్జెట్ ప్రసంగంలో దీనిపై మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, గత ఆరేళ్లలో దేశీయంగా ఉత్పత్తి మూడు రెట్లు పెరిగిందని, మొబైల్ ఫోన్ల ఎగుమతి 100 రెట్లు పెరిగిందని అన్నారు. భారతీయ మొబైల్ పరిశ్రమ బాగా పెరిగిందన్నారు. వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా మొబైల్ ఫోన్లు, మొబైల్ పిసిబిఎ, మొబైల్ ఛార్జర్లపై బిసిడిని 15శాతానికి తగ్గించాలని ప్రతిపాదించామని తెలిపారు. దిగుమతి సుంకాన్ని తగ్గించడానికి, విదేశీ మార్కెట్లలో భారతీయ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను ఆకర్షించడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు హ్యాండ్‌సెట్, ఎలక్ట్రానిక్స్ తయారీదారులు పేర్కొంటున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.